भारत सरकार
GOVERNMENT OF INDIA
राष्ट्रीय पुस्तकालय, कलकत्ता।
NATIONAL LIBRARY, CALCUTTA.

वर्ग संख्या
Class No. Te 894.8132

पुस्तक संख्या
Book No. K 726 13 t

रा० पु०/ N. L. 38.

MGIPC—S4—9 LNL/66—13-12-66—1,50,000.

DBA000004815TEL

శ్రీరస్తు.

తిలకమహారాజనాటకము.

పదియంకములు.

లోకమాన్యుని చరిత్రమంతయు నిందు
వర్ణింపఁబడినది.

కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
ప్రణీతము.

మొదటికూర్పు.

రాజమహేంద్రవరము
శ్రీవిద్యానిలయముద్రాక్షరశాలయందు
ముద్రితము.

1921.

సర్వస్వామ్యసంకలితము.] [వెల రు 1-0-0.

894.8132
Ka 6136

ఈనాటకమందువచ్చుపాత్రలు.

పురుషులు.

తిలకమహారాజు—కథానాయకుడు.

ఆగరుకారు—
చందావార్కర్—
విష్ణుశాస్త్రి—
ఆప్తి—
నామజోషి—
కపర్ది—
కరంధికరు—
అరవిందఘోషు—
త్రిభువనదాస్—
లాలాభాగత్—
అంబాలాల్ దేశాయి—
దేశపాండ్యా—
పటవర్ధన్—
బెల్వీ—
సురేంద్రనాథబెనర్జీ—
గోక్లే—
రసవిహారఘోషు—
} కథానాయకునిమిత్రులు.

కేల్కార్—
లజపతిరాయ్—
గాంధి—
} కథానాయకుని ప్రియమిత్రులు.

సౌకతాలి—మహమ్మదీయుడు.

రామచంద్రతిలక్—తిలకునిపుత్రుడు.

మేక్సముల్లరు—
విలియంహాంటరు—
మంత్రి—
సెక్రటరీ—
పార్లమెంటుసభ్యులు—
} ఇంగ్లండువారు.

రామావధాని—
వేంకటశాస్త్రి—
} తెలుగు బ్రాహ్మణులు.

పౌరుడు—నాగపూరువాడు.
ఇద్దఱుపౌరులు—పూనావారు.
దేవారు—హైకోర్టుజడ్జి.
బ్రాన్సన్—గవర్నమెంటు ప్లీడరు.
పంచాయతీదార్లు.

రాముడు—
కృష్ణుడు—
} పూనా పౌరులు.

ఇద్దఱువైతాళికులు.
గాయకుడు.
వైద్యుడు.
జ్యోతిష్కుడు.
జమునాదాస్—కో[illegible]
శ్రద్ధానంద—గురుకులవాసి.

NATIONAL LIBRARY
NO. 4815
DATE 27.11.61
CALCUTTA

స్త్రీలు.

1 విక్టోరియా—చక్రవర్తిని. 2 సత్యభామాబాయి—కథానాయకునిభార్య.

వీరుగాక కొందఱు పౌరులు, సిపాయీలు, భటులు, ప్రజలు బాలభటులు, స్త్రీలు మొదలగువారు సందర్భానుసారముగానుందురు.

విజ్ఞాపనము.

లోకమాన్యబాలగంగాధరతిలకమహారాజు వేదశాస్త్రశ్రౌతాది
హావిద్యావిశారదుఁడు. లోకజ్ఞుఁడు. వైదికాచారనిష్ఠాగరిష్ఠుఁడు. దేశ
గ్రేసరుఁడు. స్వార్థపరిత్యాగి. పరధనపరదారదూరుఁడు. పరమో
ముఁ డాతనికీర్తి సర్వలోకములందును బొందుపడి యున్నదని చెప్ప
శయోక్తి కానేరదు. నేను వారి దర్శనము చేసి భజించు భాగధే
ము గలుగనివాఁడనైనను వానిమహామహత్వ మెఱింగినవాఁడ
టంజేసి భగవంతునియందు వలెనే వానియందు భక్తి చేసి యనేక
దర్భములందు సంస్కృతాంధ్రపద్యరత్నంబు లర్పించి పూజించి
న్నవాఁడ. ఈనడుమఁ బూనానగరంబునకుం బోయి దర్శింప నెంచి
గాని యంతలో నతండు పరమపదంబు నొందెనసువార్త నాపీనుల
నిప్రాయ మయ్యె. అయ్యెడఁ గొన్నిపద్యములు రచించి రాజమహేం
వరసభలో నావిషాదమును వెలిఁ బుచ్చితిని. దేశీయసోదరు లెల్ల
రు దిలకస్మారకచిహ్నము లనేకరూపంబులం జేయుట లెఱింగి నేను
మతభక్తిగా నొకచిహ్నము నెలకొల్పఁ గలనో యని విచారించి వాని
త్ర మాచంద్రతారార్కస్థాయిగా జగం బెఱుంగుచుండున ట్లొక
థము వ్రాయఁదలంచి శ్రవ్యకావ్యముకన్న దృశ్యకావ్యము సర్వో
త్కృష్టమని నిశ్చయించి యీరూపకము చేయుటకుం దొడంగి యిట్లు
సమాప్తి నొందించితిని. ఇందు భగవానునిజన్మము మొదలుకొని,
ర్యాణాంతరమువఱకుం గలచిత్రచరిత్ర మంతయు నింతింతగా నభి
ంచితిని.

కథానాయకుఁడు ధీరోదాత్తుఁ డుత్తమచరిత్రుఁడు. అయినన
గొన్నికొన్నిస్థలములందు నాటకలక్షణంబులకు భంగపాటువాటిల్లె
సందర్భములు పట్టినవి. మరణముతో నాటకము సమాప్తి నొందించు
ప్రాచీనసాంప్రదాయము కాదు. కాకున్న నుద్బోధనార్థ మట్లు చేయ
వలసివచ్చినది. దానం జేసియే భరతవాక్యమునకుఁ జోటు లేకపోయినది
పట్టాభిషేకప్రాయ మైనషష్టిపూర్త్యుత్సవముతోఁ గథ ముగించినయెడ
బైదానికిఁ జోటుండును. మూఁడవయంకములో నన్యదేశస్థుల కప భ్రం
ముపయోగింపమి గౌరవార్థ మని యెఱుంగునది. భగవానుఁ డింగ్లాండ
నకుఁ బోయి చేసినమహాకార్య మొకయంకముగాఁ జేయఁ దగినది వే
కాని నాటకము పదియంకములకన్న మించి యుండ రా దని సూ
ప్రాయము చేసితిని. దీనికిఁ బాఠకమహాశయులు మన్నింతురుగాక. న
కీనాటకరచనాకాలమున ననేకపురాణగ్రంథములలోని విషయములెల్ల
గ్రోడీకరించి బోధించుచు శ్రీయుత గజవల్లి రామచంద్రరావు, యం.
గారు మిక్కిలిసాయ మొనరించిరి. వారియెడ నే నెప్పుడుం గృతజ్ఞ
అచిరకాలములో నీనాటకము రచించి ముద్రింపించుటకు నన్నుఁ బ్రో
హించిన శ్రీకుర్తివెంటి నాగేశ్వరరావుగారికిని ముద్రణాకార్యము
కొకవిధముగా ధనసాహాయ్యము జేసిన శ్రీనాళము కామరాజుగా
వేంకటరత్నముగారికిని నామనఃపూర్వకాశీర్వచనము లర్పించుచు ని
టితో విరమించుచున్నాను.

గ్రంథకర్త.

శ్రీరస్తు.

తిలకమహారాజనాటకము.

నాంది.

ా. నానాద్వీపవతీవతంసముల నా నా నారత్నజాలంబులన్
నానాసస్యములన్ మహామహుల నా నా నావీరులన్ ధీరులన్
నానావిద్యల గర్భమందుఁ గని నా నా నాదేశశస్త్రోన్నతా
నూనాత్మప్రతిభం దలిర్చుమనహిందూమాతకున్ మ్రొక్కెదన్.

నాంద్యంతమున

సూత్రధారుఁడు—ఓహో! యేమి నాయదృష్టము! జాతీయ ాదులలో నగ్రగణ్యులును, దేశభక్తాగ్రేసరులును,లోకమాన్యులును, ాహామహులు నగుమహారాష్ట్రతిలకుల దివ్యచారిత్రం బంతయు ాపకరూపంబునం బ్రదర్శింప నాజ్ఞాపింపఁబడితిని. దీనంజేసి నేనునుం ాంతదేశసేవ చేసినపుణ్యంబునం బోవువాఁడ నగుదును గదా! ర? డుగులు నైచి తెరవంకఁ జూచి) ప్రేయసీ! యేమిచేయుచుంటి ాకమా యిటు రా!

టి—శ్లో. "సుజలాం, సుఫలాం, మలయజ శీతలాం
సస్యశ్యామలాం, మాతరం॥
శుభ్రజ్యోత్స్నా పులకితయామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళశోభినీం।
సుహాసినీం సుమధుర భాషిణీం।
సుఖదాం వరదాం మాతరం॥
త్రింశత్కోటికంఠకలకల నినాదకరాళే

ద్వాత్రింశత్కోటి భుజై ర్ధృతఖరకరవాలే
కథయంతి జనాస్త్వాం కథం మాతరబలాం।
బాహుబలధారిణీం నమామితారిణీం॥
రిపుదళవారిణీం మాతరం॥ ”

(అని పాడుచుఁ బ్రవేశించుచున్నది.)

సూత్ర—(తనలో) ఆహా ! నే నొక్క దేశభక్తాగ్రేసరుని పవిత్ర చరిత్రం బంతయు నేఁడు నాటక మాడఁ దలంచి యుండ నాభో యిట్లు దేశభక్తిం బ్రేరేచుచుం బాట పాడుచు వచ్చుచున్నది. ఏమి నాభాగధేయము !!

నటి—(సమీపించి) ఆర్యా ! నమస్కారము. దాసురాలి కేమి యాజ్ఞ ?

సూత్ర—దేవీ ! నేఁ డొక్క దేశభక్తుని దివ్యచారిత్రం బెల్ల బ్రదర్శించి యీసభాస్తారుల నానందవార్ధి నోలలాడింపఁ దలంచి నిన్నుం బిలిచితిని.

నటి—అసంఖ్యాకము లైనపురాతనరాజర్షి పుణ్యచరిత్రంబులుండ సామాన్యుం డగునొక్క దేశభక్తునిచారిత్ర మీసదస్యులమది కెక్కఁ గలదా ?

సూత్ర—ఓసి వెఱ్ఱిదానా! పురాతనరాజర్షిచరిత్ర మన నూడిపడ్డ దనుకొంటివా యేమి? విను:—

మ. సుపరిష్కారముగా సమస్తకళలుం కె శోధించి బోధించి స్వా
ర్థపరిత్యాగము చేసి దేశమున క కె ర్థప్రాప్తికై ప్రాణ మె
ల్లపుడుం బీడఁగ నుండి సర్వసముఁడై కె హార్వాందునాలోకమా
న్యపదప్రస్తుతుఁ డెల్లలోకములలో కె నగ్గింపఁగా నెవ్వఁడే.

అట్టివానికన్న పురాతనరాజర్షి పూజ్యుం డని నాయభిప్రాయము కాదు. ఈసభ్యులయభిప్రాయమును గాదు.

నటి—సరే! అట్టిదేశభక్తుఁ డెవ్వఁడు? ఎవనిచరిత్రము నేఁడు ప్రదర్శింపఁబడును?

సూత్ర—లోకైకమాన్యుం డగునాథస్వాత్ముఁ డెవ్వఁడో యెఱుంగవా? చెప్పెద వినుము—

సీ. ఎవ్వఁ డర్వాదియాఱు । నేఁడు లీధరణికిఁ,
దిలకంబుగా నుండి । తేజఁ గనియె
నెవ్వఁ డీపుడమిలో । నెందఱే విద్యార్థు,
లను గృతార్థులఁ జేసి । ఘనత మీఱె
నెవ్వఁడు విద్యార్థి । కేడ్యుఁ డయ్యును రాజ,
కీయపదం బిచ్చుఁ । జేయఁ డయ్యె
నెవ్వఁడు సతతంబు । హిందుదేశాభివృ,
ద్ధికిఁ బాటుపడుచును । దేహ మిచ్చె.
తే. నెవఁడు లోకమాన్యుం డయి । యెసక మెసఁగె
నెవఁడు మకుటంబు లేనిమ । హీశుఁ డయ్యె
నమ్మహాత్ముఁడు రామచం । ద్రాత్మజుండు
బాలగంగాధరుఁడు లోక । పావనుండు. ౩

నటి—ఓహో! తిలకమహారాజచరిత్రమా! అది రామకృష్ణాదులచరిత్రమునకన్న మిన్న యనవచ్చును. కాని యది రూపకరూపంబునం గన్పట్టుచున్నదియా?

సూత్ర—లేక యేమి? విను—

తే. సృష్టికిం బ్రతిసృష్టినిఁ । జేసి వాసిఁ
గొన్న కౌశికమునిరాజు । గోత్రమందు
వేంకటాధ్వరిపుత్త్రుఁడై । వెలసినట్టి
కృష్ణకవిరాజు తలఁపఁ దత్కృతికిఁ గర్త. ౪

నటి—ఆహా! అట్లయినచో మనము కృతార్థులమే.

మత్తకోకిలము.

పిండియాఱఁగ విప్పినట్టులు । పెద్ద వెల్గున వెల్గుచున్
బండు వెన్నెల భూతలంబునఁ । బర్వి కాయుచునుండ నీ
నిండుపున్నమ రేయి యంతయు । నిల్వ కేగెడుదాక మా
ర్తాండు రాకకు వేఁచి నాటక । మాడి పోఁడిమిఁగాంచుమా

సూత్ర—కాంతా! నేను వసంతమును గీర్తింతు ననుకొన
చుండ వీరరసోద్బోధకం బగుశరత్తును గీర్తించితి నేమి? మనము
పరిదర్శించునాటకము వీరరసప్రధానమా? ప్రధాన మైనను దా
నెట్లు ప్రదర్శింపఁ గలము?

నటి—వీరరసమే ప్రదర్శింప లేనియెడల నీ లోకంబు
గౌరవం బెక్కడ? ప్రకాశం బెక్కడ?

సూత్ర—

సీ. శూరాగ్రగణ్యుఁ డై । వైరులఁ దెగటార్చి,
ప్రతిభఁ గన్నశివాజి । పార్థివుండు
కటకాదులను గెల్చి । కవులసన్నిధిఁ జేర్చి,
వందినకృష్ణరా । యప్రభుండు
బంగారువర్షంబు । రంగారఁ గురిసి పే,
రన్నికఁ గొనుకాక । తీశ్వరుండు
ఢిల్లిసుల్తాను నో । డించి పే రందిన,
ఘనుఁ డల్లమంత్రియు । గంధరుండు.

తే. గీ. భోజుఁడును విక్రమార్కుఁడు । రాజరాజ
శాలివాహనుఁడుం దొట్టి । శౌర్యనిధులు
లేనియిక్కాలమందు నో । లేమ! మనకు
వీర మెక్కడ వచ్చు నీ । భారతమున.

మనమే కాదిప్పుడీభరతవర్షంబునం గలవారెల్లఁ బిఱికిపందలే. దేశా
వృద్ధిం గోరినస్వార్థపరిత్యాగి యొక్కఁడును గాన రాఁడు. ఇట్టిచో
ద్ధువోయి నట్లున్నయీదేశంబునకు గౌరవం బెక్కడ? ప్రకాశం
బెక్కడ?

(తెరలో) ఓరోరి దేశద్రోహి! యెవఁడురా నీవు? భరత
మాతకు గౌరవంబును బ్రకాశంబును లే దని ప్రేలుచుంటివి! ఎల్ల
నను నీకంటెకి స్వార్థపరాయణులును, పిఱికిపందలునే కనుపించు
చుండిరిరా?

సూత్ర—దేవీ! వింటివా? నేను సామాన్యముగా నన్ను
మాటకుం గోపించి బాలగంగాధరతిలకుండ యిట వచ్చుచున్నవాఁడు.
టుపోయి యేటువచ్చునో పోవుదము రమ్ము.

ఇద్దఱు—(నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రస్తావన.

తిలకమహారాజనాటకము.

ప్రథమాంకము.

[అంతఁ బైవాక్య ముచ్చరించుచు బాలగంగాధరతిలకుండును, అనుసరించి యాగరుకారు చంద్రవార్కరులును ప్రవేశము.]

తిల — హా! హా! దేశద్రోహి యయి శైలూషాధముం డెట్ల ప్రేలుచున్నాఁడో చూచితిరా?

ఆగ — పామరు లెట్లాడుకొన్న నేమి? ఎవ్వఁడో శైలూషాధముం డాడినంతమాత్రన మనభారతమాత వీరమాత గాకపోవునా? విను—

సీ. రామకృష్ణాదీశ్వ। రవరాంశసంభవుల్,
ప్రహ్లాదశుకముఖ। భక్తవరులు
కాళిదాసాదిస। త్కవిరాజచంద్రులు,
శంకరాదిమతసం। స్కారగురులు
పాణినిప్రముఖశ। బ్దప్రపంచజ్ఞులు,
జనకరాజాదివి। జ్ఞానఘనులు
శిబికర్ణముఖదాతృ। శేఖరులును వివే,
కానందముఖ్యమ। హామహులును
తే. గీ. త్యాగరాజాదిగానవి। ద్యావిశార
దులు మహాత్ములు పెక్కండ్రు। తొల్లి హిందు
మాత గన్నట్టిబిడ్డలు। భూతలమున
నెందఱో కల రిప్పుడు। నెంచి చూడ.

తిల—భరతమాత గొడ్డువోయి యున్న దన్నందులకు మాత్రము నాడెందము కొందలం బందుచున్నది సుమీ!

అగ—అనామకులమాట కింతయేమిటికిఁ బోనిమ్ము. కార్యమ్ము చేసవాఁడవు కమ్ము.

తిల—(శాంతించి) మిత్రమా! నన్నుఁ గార్యంబుచేసవాఁడవు కమ్మంటివి. నే నెట్టికార్యంబు చేసి భారతంబు సేవింతునా యని యెప్పుడును జింతించుచుండెదనుగాని, యిప్పు డీనాటకునిమాట విన్నదిమొదలుకొని మముబోంట్లఁ గన్నభరతమాత వీరమాతయయి యెట్లు సుఖించునో యని పరిపరివిధంబులఁ బరితపించుచున్నవాఁడ. నా పరితాపంబునకుఁ బారంబు గలుగునో లేదో?

అగ—"కృషితో నాస్తి దుర్భిక్షం" అనున్యాయంబునఁ బ్రయత్న మెప్పటికిని విఫలంబు గాదు.

తిల—(ఆలోచించి) అగరుకారూ! నీవు న్యాయశాస్త్ర పరీక్షం గృతార్థుఁడ వైనవెనుక నేమిచేయుదువు? దొరతనమువారి ఊడిగము సేయ నెంతువా?

అగ—సేవకుఁడనై పరిచర్యమాత్రము చేయ నొల్లను. నీ వేవృత్తి యందుఁ బ్రవేశించెదవు?

తిల—పరాధీనవృత్తి నే నెన్నఁటికి నవలంబించువాఁడ గాను.

ఆ. వె. పొట్టకూటికొఱకుఁ జెట్టల కొడలమ్మి
సేవ చేసి బ్రదుకు జీవికంటె
సేవ మైనవిట్ట జీవించుపురు వయి
పుట్టు టయినఁ గొంత పోలు గాదె. ౧

అగ—అవు నది యట్టిదే.

ఆ. వె. ఒరుల కూడిగంబు నొనరింపఁ గుదిరిన
సిగ్గుమాలినట్టి క్షితిజనుండు

మాతృదేశమునకు మఱియును ద్రోహంబు
చేసినట్టివాఁడ చెప్పు నేల.

తిల — మేలు మేలు! మిత్రమా! మేలు దలంచితివి. మనము న్యాయశాస్త్రంబునం దేరి, దేశసేవ చేయుచుఁ గాలక్షేపము సేయుదము.

సీ. గంగాదితీర్థావగాహనంబునకంటెఁ
దెలియ నత్యధికంబు దేశసేవ,
హరిహరాదిసురాళియభ్యర్చనముకంటె,
దెలియ నత్యధికంబు దేశసేవ
పౌండరీకాదిసవనకాండకృతికంటెఁ,
దెలియ నత్యధికంబు దేశసేవ,
సప్తసంతానాదిసత్క్రియలకంటెఁ,
దెలియ నత్యధికంబు దేశసేవ,
ఆ. అట్టిదేశసేవ యాచరించినవాని
కిహపరంబులందు నెంతయేని
సౌఖ్య మబ్బు వానిసరసఁ బాపము తల
సూప వెఱచుఁ జూవె సూరివర్య. ౧

ఆగ — మన మిట్టిసేవ చేసి చరితార్థులము కాఁగలము! విద్యా దానముకన్న నిపుడు సేయఁగలసేవ యొకటి యుండునా?

తిల — ఆహా! యెంతచక్కఁగా జ్ఞప్తికిం దెచ్చితివి! —

శా. విద్యాదానముకన్న మిన్న యగుచున్ వేఱొండుదానం బిలన్
హృద్యంబైనది లేదు లే దనుచు వాగీశుల్ వచింత్రీ ప్రజల్
విద్యాగంధ మెఱుంగకుండుటఁ గదా వీర్యంబు వో దాసులై
మాద్యద్రాజపదప్రలీను లగుచున్ మా నేది యున్నా రయో

కావున నిట నొకపాఠశాలం బెట్టి విద్యాదానము చేయుదము. అదియే మనచేయఁ దలంచినదేశసేవకుఁ బ్రథమసోపానము.

ఆగ—మేలు మేలు. (తిలకుం గౌఁగిలించుకొనుచున్నాఁడు.)

చంద—హాహాహాహాహా! (అట్టహాసము చేసి) ఓహో! దేశ ాంధవులారా! మీరా స్వార్థత్యాగము చేసి పరార్థప్రాపకు లగుపర ాత్ములు! మీకోరికలు గొంతెమ్మకోరికలు! మీరఁట! దేశక్షేమ నకై పాటుపడఁ బోయెద రఁట! మీకు ద్రవ్య మెక్కడ? స్వతం జీవనం బెక్కడ? మీరెక్కడ? దేశోపకార మెక్కడ? నక్క క్కడ? దేవలోక మెక్కడ?

ఆగ—పెద్దపెద్దపరుగు లెత్తలేకున్న మానె చేత నైనట్లు శభక్తిం జూపలే కుందుమా?

తిల—ఏమియుం జేయలేనివాఁ డైనను దేశభక్తుం డైనఁజాలు. దియే దేశోపకారము.

తే. గీ. ఎట్టియిక్కట్టు వచ్చిన । నేమియయిన
ధనము నిప్పచ్చరం బైన । దారి చెడిన
బాదిఁ బడినను దేశసే । వాపరుండు
జంక డొంక నెఱుఁగఁడు । స్వాంతమందు. ౧౧

చంద—(అట్టహాసము చేసి) కానీ! మి మ్మానిరంకుశాధికార ట్లు చేయ వలయునో యట్లు చేయక మానరు. కాచుకొండు.

తిల—

న్యాయము ధర్మముల్ విశ కనారతముల్ నిజదేశసేవకై
పాయనిదీక్షఁ బాటుపడు । వానికి వచ్చిన నమ్ము నిక్కముల్
పోయినఁ బోవు సంపదలు । పుణ్యచరిత్రుఁడు వాఁడు లక్ష్యముం
జేయఁడు దేని కేనియును । జీవనముం దృణ మట్లు లెంచెడున్. ౧౨

చంద—పులి యున్నదని చెప్పినను వినక పోయి దానికి చవి యగువారి నెవ రేమి చేయుదురు! మీయిష్టము. మీయిష్టము.

వచ్చిన ట్లుండుఁడు. అదిగో విష్ణుశాస్త్రి వచ్చుచున్నాఁడు. నేన
బోయెదను. (నిష్క్రమించుచున్నాఁడు.)

[అంత విష్ణుశాస్త్రి చిపళూణ్కరు ప్రవేశించుచున్నాఁడు.]

ఇద్దఱు—(లేచి నమస్కరించుచున్నారు.)

విష్ణు—(ఆశీర్వదించుచున్నాఁడు.)

అందఱు—(విశ్రమించుచున్నారు.)

తిల.—ఆర్యా! మీరు దొరతనమువారిబారినుండి బైటఁబడి
రని విని సంతోషించితిమి.

విష్ణు—దైవానుగ్రహమున బైటఁ బడితి నని చెప్పుటకు సం
సించుచున్నాను.

క. దైవానుగ్రహ ముండిన
నేవానియనుగ్రహం బపేక్షింపఁగ నే
లావలయు దైవరక్షితుఁ
డేవేళం జెడక యుండు నే మే మైనన్. ౧

అగ—అయ్యా! మీ రీపునహాపురంబున నొకపాఠశాల
స్థాపింపఁ దలంచుచుంటి రఁట నిజమా ?

విష్ణు—అవును. నా కాసంకల్ప మున్నది.

తిల—మే మిరువురము నట్టికార్యమే తలపెట్టియున్నారము
ఇపుడు మనము ముగ్గురమును దానికై ప్రయత్నించి మనమనోర
ముల నెఱవేర్చుకొందము.

విష్ణు—(సంతసించి) సమర్థు లైనమీరు నాకుఁ దోడుపడుదు
మనుచుండఁగా దండునా? సిరి రా మోకా లొడ్డువాఁ డుండునా
మనకు నామజోషియును సహకారియయి యుండఁగలఁడు, మ

పుడు కొన్నిపత్రికలు నెలకొల్పి తన్మూలంబున దేశక్షేమాభివృద్ధిఁ వింప వలయు నని యున్నది.

తిల—మాకును బత్రికాకార్యమందుఁ బరమప్రీతి.

విష్ణు—ఆగరూ! ఆప్తిం జెప్పుచుందువు. ఆతఁడు మనకు సహా రి కాఁ గలఁడా?

ఆగ—అతఁడు మనకన్న స్వార్థత్యాగము చేసినవాఁడుగాని మాన్యుఁడు గాఁడు. నామజోషియందు మీా కెంతనమ్మకమో ఆప్తి ందు నా కంతనమ్మకము.

తిల—మన కెన్నియిక్కట్టులు వచ్చినను మన మైదుగురము చపాండవులవలె నేకగ్రీవముగా నుండి సర్వమునకు సమానఫలభా లమై పని చేయుచుందము.

విష్ణు—దేశాభివృద్ధికై పాటుపడం దలంచినవారి కనేకవిఘ్న లు వెన్నుదన్ని వచ్చుచుందును. వాని కింతయును జింతింప కుండు ది యని బోధించుచుఁ బోయి వచ్చుచున్నాను.

(అని లేచును.)

అందఱు—(లేచి నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రథమాంకము.

తిలకమహారాజనాటకము.

ద్వితీయాంకము.

స్థలము :—పూనాలో నొకగృహము.

[ఆప్తియు నామజోసియుఁ బ్రవేశించుచున్నారు.]

ఆప్తి—కొల్హాపురముమహారాజును బరిభవించినవారిం గే
యందు నిష్కారణముగ విమర్శించి వ్రాసినందులకై గదా మనతిల
నకును, ఆగరుకారునకును కారాగారవాసము వచ్చినది. అయ్యో
విష్ణుశాస్త్రిచిపళూణకరు కాలధర్మము నొందె. మన మె ట్లీపత్రి
కార్యములు సాగింపఁ గలమో తెలియకున్నది.

చ. మదికి విచారముం గలిగి మానరి యున్ననరుండు విజ్ఞుఁడై
గదిరిన వాఁడ యయ్యును బ్రకామధనాఢ్యుఁడ యయ్యు భూరి
పద గలవాఁడ యయ్యు నిలఁ బామరుఁ డట్లయి యెట్టికార్యమ
బొదలుప లేడు నిక్క మిది భూసురవర్య ! యెఱుంగఁ జెప్పితిన్

నామ—మిత్రమా ! కష్టములు వచ్చినప్పుడు ధీరు లగువా
ధైర్యస్థైర్యములను వీడుదురా ? ధైర్యబలంబున సాధింపరానికా
ముండునా ?

ఆ. కొండ లెల్లఁ బిండి పిండిగా నొనరింప
వచ్చు వార్థు లెల్లఁ ద్రచ్చ వచ్చు,
నింగి కెగురవచ్చు నేలలోఁ జొఱవచ్చు
ధైర్యబల మొకండు దనరె నేని.

ఆప్టి — సరికాని మనమిత్రుల కీచెఱసాల నాలుగుమాసములు.
ారు వచ్చులో మనము పట్టుదలతోఁ బత్రికాకార్యము నడపించివారి
ుప్పు వడయువలయును జుమీ !

నామ — పత్రికలో న్యాయముగ వ్రాసినందుల కన్యాయముగ
నమిత్రులు దొరతనమువారిచే శిక్షింపఁ బడి రని తెలిసి ప్రజ లెల్లరు
నకుఁ బెక్కురీతుల సాయము చేయుచు సానుభూతిం దెలుపుచున్న
ారు. మన ప్రయత్నము లన్నియుఁ గొనసాగునట్లు పరమేశ్వరుఁ డను
హింపనున్నాఁడు.

ఆప్టి — తే. పత్రికాకార్యమును నాంగ్లపాఠశాల
పనులు నేను నాగరుఁ జూచుకొనుచు నుందు
మీరుఁ దిలకుండుఁ దక్కిన వెల్లఁ జూచు
కొనుచు నుండఁగ వలయుఁ జుమ్మ నుదినంబు. 3

నామ — తిలకువిద్యావిశేష మెట్టిది ?

ఆప్టి — అతఁడు సర్వసమర్థుఁడు. వానిచదివినవిద్యలం జెప్పెద
నుము.

సీ. తనతండ్రి రామచంద్రతిలకుఁ డేర్పె మ,
హారాష్ట్రి మాంగ్లేయమతని కాదిఁ
బినతండ్రిపోషణంబున నుండి యాతండు,
పట్టపరీక్షలోఁ బ్రతిభఁ గాంచెఁ
జదివి ముమ్మాపురీసర్వకలాశాల,
న్యాయశాస్త్రపరీక్ష నాటితేఱె
హూణభాషం గల యుద్గ్రంథముల నెల్ల,
వాచోవిధేయమై వఱలఁ జదివెఁ
తే. గీ. గావ్యములు నాటకము లలంకారములును
సంస్కృతమ్మునఁ గూలంకషముగ నెఱిఁగెఁ

గఱచె రసవాదశాస్త్రము గణితమందు
నద్భుతప్రజ్ఞ గలవాఁడ యయ్యె నతఁడు.

మఱియును—

తే. గీ. ఋగ్యజుర్వేదములసార మెల్లఁ దెలిసె
వ్యాకరణతర్కశాస్త్రము లభ్యసించె
జ్యోతిషంబున నాతని సాటివాఁడు
లేఁడు సర్వజ్ఞుఁ డాతఁడు గాఁడె తెలియ.

నామ—అవును. అతఁడు సర్వజ్ఞుఁడు కావుననే లోకమా
బిరుదంబు రా నున్నది.

ఆప్టె—లోకమాన్యబిరుదమే కాదు. మహారాజబిరుద
గూడ రా నున్నది.

నామ—అతఁడు కిరీటధారణము లేనిమహారా జనుటకు సం
హము లేదు. మిత్రమా! మనమిత్రులు వచ్చినపిమ్మట దక్కను హి
దూస్థానసంఘ మని యొకసంఘమును స్థాపించి యందు మనవలు
మును సర్వకాలసభ్యుల మై యుండుటయ కాక, కేల్కారును, ధా
పయును, గోలును, గోకులకృష్ణుండును, భానుండును, పతంకరుండు
సభ్యులై యుండునట్లు చేసి యిట నొకసర్వకలాశాలం బెట్టి యీసభ
లందఱు నం దుపాధ్యాయులుగా నుండి పాటుపడునట్లు చేయఁ బ్ర
త్నింపవలయును. (పరికించి) అదిగో మనతిలకుండు నాగరుకారు
వచ్చుచునే యున్నారు.

ఇద్దఱు—(లేచి యొకరొకని కౌఁగిలించుకొనుచున్నారు)

ఆప్టె—మీ రిట్లు వచ్చినందులకు మే మెంతయుఁ జింతించితి

నామ—దేశక్షేమాభివృద్ధిం గోరినవారి కిట్లు వచ్చు టాశ్చ
ము కాదు. దేనికిని దైవమే ప్రమాణము.

అందఱు—(ఆసీను లగుచున్నారు)

తిల—కారాగారవాసంబున కింతయును జింత లేదు. మన ర్యముల కంతరాయ మగునో యని చింతించితిమిగాని సమర్థులైనమీ యింతలోపము లేకార్యమునందు లేకుండఁ జేయుటయే గాక సర్వ ాశాలల స్థాపింప నెంచి చేసినపని విని పరమానందభరితుల మైతిమి డీ! మఱియు మే మాకలాశాలకు స్థలము సేకరించి భవననిర్మాణ యత్నముం జేసి వచ్చితిమి. పెర్గూసన్ మనకుఁ గొంతసాయము చేసి న్నాఁడుగావునఁ గలాశాలకు వానిపేరు పెట్టవలయు నని యున్నది.

క. సాయము చేసినవారిం
బాయక తత్కీర్తి జగతిఁ బర్వఁగఁ జేయన్
శ్రేయ మగుఁ బెర్గుసన్ పే
రేమెడ స్మరియింప మనకు నెంతయు నొప్పున్. ౭

నాము—అట్లే చేయుదము.

అగ—నాకుఁ గొంతకాలమునుండి హిందూసంఘమునం గల ాచారములఁ దొలఁగించి మతము సంస్కరింప వలె నని యున్నది. నికి మీ రేమి చెప్పుదురు?

తిల—కొన్నికొన్ని సంస్కరించుకొన వచ్చును గాని యిపు డీ ద్యమంబు చెల్లదు. మనమతమందు దురాచారము లున్న వనిన నన్య తస్థులు మనలఁ బరిహాసింతురు. అది తగదు. మనమతము మహర్షి నిర్మి ము కాని సామాన్యము కాదు. ఏవో కొన్ని నెఱసు లున్న వని మత తయు సంస్కరింప నెంచుట కించిత్ జ్ఞలక్షణము.

అమలినవస్తుసంతతు లన్నియునుం గఱఁగించి పోయఁగా
నమరినయద్దమందు నొకయించుక నించుక బూది తాకినన్
సమయము చూచి చక్కపఱచుకొనం దగుఁగాని దానిఁ జూ
ర్ణముగ నొనర్చి మార్విధముగాసం బొనరింపఁగఁ జూచు టొప్పునే. ౭

నామ—అపు నిప్పు డామతసంస్కారమునకై తలపెట్టితి మే
మనలో మనకుఁ బోరలు పుట్టుటయు మనయుద్యమములకు భంగపా
వాటిల్లుటయుం దటస్థించును.

ఆప్టే—ఆగరుకారు చెప్పినది నామది కొప్పియున్నది. అన్యమ
స్థులు నవ్వుదురని మనదురాచారముం జక్కఁ బెట్టుకొనక కప్పిపుచ్చు
న్యాయమా? ఇంత గెలిచినప్పుడు గదా అచ్చు గెలుచుటకుం బ్ర
త్నించుట! మనమతమునే మనము బాగుచేసికో లేనియెడల నన్యమ
తముల నెట్లు బాగుచేయుదుము? దేశము నె ట్లుద్ధరింతుము?

ఆగ—ఇపుడు మతసంస్కారమునకై మీరు పూననియెడ
మీతో సంబంధము వదలుకొని మీపత్రికలజోక్యమునకుం బోక వే
రొకపత్రికఁ బ్రకటించుకొందుము. (ఆప్టేతో లేచిపోవుచున్నాఁడు)

తిల—(నామజోషిం జూచి) నాయభిప్రాయమును గ్రహిం
లేక ఆగరుకా రింతవ్యగ్రుఁడై వెడలిపోయెం జూచితివా?

నామ—అతఁడు మొదటినుండియుఁ బూర్వాచారములం
స్కరించువాఁడే.

క. చిందులు ద్రొక్కుచు నెప్పుడు,
తొందరపడువాని చెలిమి కే తొలఁగిన యేని
మందులకు వందురం దగు,
వందురుగాఁ దగునె జ్ఞానవంతుల కెందున్.

తిల—అతఁడు మనతో విడిపోయి సుధాకరపత్రికను స్థాపిం
కొను నని నాకుఁ దెలిసినది. ఇపుడు మనయాంగ్లపత్రికకుఁ గేల
రునిసంపాదకునిగాఁ జేసి మనము ముద్రాయంత్రాదికార్యములు చక
బెట్టుకొనుచుందము. మఱియు నేను ధర్మశాస్త్రమును బోధించు
శాలం బెట్టి తత్పరీక్షకుం బోవువారి కుచితముగ విద్య గఱపుచుందు

ఆ. మనువు చెప్పినట్టిమార్గంబులును యాజ్ఞ
వల్క్యుఁ డాడినట్టివాక్యములును
దేటతెల్లముగను దెలియఁ జెప్పినధర్మ
శాస్త్రవేత్త లగుచుఁ జనుదు రెల్ల.

నామ—నీవు సిద్ధసంకల్పుఁడవు. నీతలంచినది కాకున్నది లేదు. మహావిష్ణువు ధర్మసంస్థాపనార్థ మపుడపు డిట్లు పుట్టుచుండును. నీపు వంశంబును బరమపవిత్ర మైనపీష్వాలవంశము గదా! హా! హా!

ధనవంతుల్ గుణవంతుల్ విమలవిద్యావంతుల్ దాంతుల్
ఘనబాహాబలవంతుల్ సకలలోకఖ్యాతశౌర్యోజ్జ్వల
త్వనితస్వాంతులు ధైర్యవంతులును మేధావంతుల్ శాంతుల్
వినుతానంతయశోర్థవంతు లగునాపీష్వాలు సామాన్యులే. ౧౦

(తెరలో)

త. మంచివాఁడును మంచియుంగొలె మాలె మాలఁడుపూజ్యుఁడై
సంచరించుచు నుండె సత్య మసత్యమయ్యెనుపోయె నె
క్కించుకంతన చచ్చు నుత్తముఁ డేండ్లు పూండ్లుగ దుష్టుఁ జీ
వించుఁ గాలము కానిదై కనిపించుచుండె నిఁ కే మనక్.౧౧

నామ—(ఆకర్ణించి) కేల్కారుమాట వినవచ్చుచున్నది. అతఁడు వచ్చుచుండఁబోలు చూడుము.

ఇద్దఱు—(అటుచూచుచున్నారు.)

కేల్కారు—(పైపద్యమును జదువుచుఁ బ్రవేశించుచున్నాఁడు)

తిల—కేల్కార్! ఏమి యిట్లు వ్యగ్రుఁడ వై యుంటివి విశ్రమించి ప్పుము.

కేల్కార్—(విశ్రమించి) ఈనడుమ దుష్టుఁ డెవ్వఁడో చేసినహత్య యుంటిమి కదా! ప్లేగువిషయమై మనపత్రికలో వ్రాసినవ్రాతలం

బట్టి వాఁడాహత్య చేసెనఁటయు! దాని కంతకుం దిలకుండు ప్రోత్సా
కరుం డఁటయు నీపై నభియోగము మోపఁబడి యున్నది.

తిల—సరే! దీనికంత యేమిటికి? రా నున్నది రాకమా

ఆ. మనుజమాత్రుఁ డెంత ? పని చేసి తప్పించు
కొందు నన్నఁ గాని ? కుతలమందుఁ
దప్పు దెట్టులేని ? తా వచ్చి పడు గీడు
గాని మేలు గాని ? కర్మవశత.

నాము—అంతకును దైవమే కలదు. మన మేమి చేయఁగల

[అంత నిద్దఱు రక్షకభటులు విచ్చుకత్తులతోఁ బ్రవేశించుచున్నా

ర-భ—(తిలకుందరియవచ్చి పత్రికం జూపి)మహారాజ! వి
నభియోగము వచ్చినది. మీరు మాతో బొంబాయికి రావలయు

తిల—సరే! వచ్చెదను. (మిత్రులం జూచి) మీరు ధైర్య
పీడకపత్రికాకార్యము నిర్విఘ్నముగఁ గొనసాగించుచుండుఁడు. నే
బొంబాయికిం బోయి నాపక్షమున వాదింప దేవారు న్యాయవాది
పుకొనియెద. దైవము మీఁద భారము వైచి పోయివచ్చెద.
వీయుఁడు. (రక్షకభటులతో నిష్క్రమించుచున్నాఁడు.)

ఇద్దఱు—(అనుసరించి నడచుచున్నారు)

ఇది ద్వితీయాంకము.

శ్రీరస్తు.

తిలకమహారాజనాటకము.

తృతీయాంకము.

స్థలము ఇంగ్లండులో నొకభవనము.

[మేక్సముల్లరు, విలియంహాంటరు ప్రవేశించుచున్నారు.]

మేక్స—నాప్రియమైనమిత్రుఁడా! ఇపుడు హిందూదేశవృత్తాం
ము లేమి వినవచ్చుచున్నవి?

విలి—నీ వెప్పుడు హిందూదేశమునే తలపెట్టుచుందువు. నీకింత
కిం గారణ మేమి?

మేక్స—ఈభూమండలంబునం గలసమస్తఖండములలో భరత
డము బోలినఖండము మఱియొక్కండు లేదు. అది స్వర్గమునకన్న
న్న. అందలిజనులు దయాసత్యశౌచనిరతులు. వారు దేవత లని చెప్పి
ను జెప్ప వచ్చును.

విలి—ఆదేశమందు దేవతలుకూడఁ బుట్టి రని యే చెప్పుదురు.

మేక్స—దేవతలే కాదు. వారికన్న మిన్న లగువారుం బుట్టిరి.
ప్పటికి నెందఱో మహాపండితు లాదేశభూషణములై విరాజిల్లుచున్న
రు. వా రందఱును స్వార్థత్యాగము చేసి దేశాభిమానవిరాజమాను
లోకమాన్యులు. ఆదేశమందుసత్యము, శౌచము, న్యాయము, ధర్మము
నము, మొదలగు నుత్తమగుణంబులు పుట్టె. వేదశాస్త్ర శ్రౌతాది
హావిద్యలకును, రసాయనాది శాస్త్రంబులకును, అణిమాద్యష్టసిద్ధు
ను నాదేశంబు నిలయంబు. ఏకఘ్నులు, శతఘ్నులు, మహామహా
తజ్యోతులు, ధూమశకటాదులు, విద్యుద్యంత్రములు, లోనగునవి
ల్లఁ దొల్లి హిందుదేశంబునం దైనవియే. సమస్తసస్యములకు నాల

వాల మై సమస్త దేశస్తోత్రపాత్రం బైనది హిందుదేశంబకావున నా
దానిపై నంత ప్రీతి.

విలి—హిందూదేశములో నిపుడుసర్వవిషయములందును
మణి యని యెన్నఁ దగినవా రెవ్వరో చెప్పుము.

మేక్స—చెప్పెద వినుము. ఇప్పు డట్టివారిలో బాలగంగా
తిలకుం డగ్రగణ్యుఁ డని చెప్పక తప్పదు.

విలి—అయ్యో! (తల పంకించి నిట్టూర్పు నిగిడ్చుచున్నా

మేక్స—ఏమియిట్లుంటివి ?

విలి—బాలగంగాధరతిలకుండు దొరతనమువారిం దూలన
నని నేరము మోపఁబడి పదునెనిమిదిమాసములు శిక్షింపఁ బడినా

మేక్స—(నివ్వెఱ పడి)నేర మెట్టిది ? యేకోర్టులోఁ దీర్మాని
బడెను ?

విలి—బొంబాయిరాష్ట్రమున మహామారిబాధానివారణా
దొరతనమువారు కొన్ని యేర్పాటులం జేసియున్నారు. కాని తదీయ
కొన్నియన్యాయకార్యములుచేసి రోగులను వారిసంబంధులను హిం
చుటకు మొదలుపెట్టినారు. అదిన్యాయము కాదనితిలకు తనపత్రిక
దీవ్రముగా వ్రాసి యున్నాఁడు. అవల నెవ్వఁడో ఘాతుకుఁడొకఁ
కారణముననో గాని ర్యాంఢైరెస్టులను జంపినాఁడు. తిలకునివ్రాత
యీహత్య కావింపఁబడె ననియు దీనికంతకుఁ దిలకుండే కారణంబని
శంకించి వానిపై నభియోగముం దెచ్చి బొంబాయిహైకోర్టులో
రించి శిక్షించినారు. ఇదిగో చూడుము. (అని పత్రిక నిచ్చును.)

మేక్స—(పుచ్చుకొని చదివి విచార మభినయించి) నేను
నిఁ జూడకున్నను వానిపాండిత్యమును వానిధైర్యస్థైర్యసాహస
ణంబులును వానివిశాలహృదయంబును, వానిదేశభక్తియు వానిస

త్యాగంబును, వానిసత్యసంధతయు, వానియద్వైతతత్త్వంబును, విను
లిం జేసి యెఱుంగుదును గావున నవి నన్నుఁ బ్రేరేచుచున్నవి. ఇందు
నశక్తి నంచన మించుకయు లేకుండఁ బాటుపడి విక్టోరియామహారా
కడ విన్నవించి వానివిముక్తికై ప్రయత్నింతము. ర మ్మిపుడు
మహారాజ్ఞియుం గొలువుదీరు వేళ యయిన దని తెలియుచున్నది.

(ఇద్దఱు నిష్క్రమించుచున్నారు.)

ఇది విష్కంభము.

—* స్థలము—కొలువుకూటము. *—

[విక్టోరియామహారాజ్ఞియు, మహామంత్రియు, కార్యదర్శియు, ఇద్దఱు పార్లమెంటుసభ్యులును, గొలువు దీరియుండ, మేక్సముల్లరును, విలియంహంటరును ప్రవేశము.]

ఇద్దఱు—జయము మహారాజ్ఞీ! (వంగినమస్కరించుచున్నారు)

మంత్రి—(కూరుచుండని యోగించి)మీరాయాగమన కారణం బేమి?

మేక్స—మహారాజ్ఞియు మహామంత్రులయు నాజ్ఞయయినచో
క్క విషయము విన్నవింప వచ్చినారము.

విక్టో—విన్నవింప వచ్చును.

మంత్రి—చక్రవర్తినిసెలవైనది కావున విన్నవింప వచ్చును.

మేక్స—భారతవర్షభూషణుండును లోకమాన్యుండు నైనబాల
ంగాధరతిలకున కిపుడు శిక్ష విధించిరంట! అది యన్యాయ మనియు
ాని విముక్తునిఁ జేయింప వలయు ననియు విన్నవింప వచ్చితిమి.

విలి—హిందూదేశమందకాదే దేశమందును వానిఁ బోలినమే
ాశాలి లేడనియు వానిప్రవర్తనము కీర్తనీయం బనియు వానిం బందె
ంచుట బ్రిటిషుప్రభుత్వమునకుఁ గీర్తిదాయకంబు గా దనియు, విన్న
ంచు చున్నవాఁడ.

కార్య—ఆతని కాహిందుదేశమందు మిక్కిలిపలుకుబడియు
డి. ప్రజలెల్ల వానిమాటచే నడతురు విశేషించి బొంబాయిరాష్ట్రవ
రెవ్వరును వానిమాట లేక యేయింతపనియయినం జేయ సాహ
పరు. ర్యాండైరస్టురలు జంపిన కేసులో నతనిప్రోత్సాహ మున్న
తీర్మానించియే శిక్ష విధించినారు.

1 పార్లమెంటుసభ్యుఁడు—పలుకుబడి కలవాఁ డెట్లు చేయ
చుట్టకైన సమర్థుఁడు. అతఁడు వాక్కులతోఁ బ్రోత్సహింపకున్న ప్ర
తలలోఁ బ్రోత్సహించుటం జేసియే హంతకుఁడా హత్య చేసి నాఁ
లేకున్నఁ జేయఁ జాలఁడు. బొంబాయిహైకోర్టువా రధికదోషియయి
దానింగరుణించి కొంచెముశిక్షతోఁ బోనిచ్చిరని విచారించుచున్నా

2 పార్లమెంటుసభ్యుఁడు—పత్రికలలో దొరతనమువారియుద
గస్థులు మహామారిలో నక్రమము చేయుచున్నారని వ్రాసినంతమా
నేయింతనిదర్శనము సాక్ష్యము లేక దేశమునఁ బలుకుబడి కలవాఁ
కారణంబున నిర్దోషి యగుతిలకుని దోషి యని నిర్ణయించి శిక్షించ
న్యాయంబు కాదు.

మంత్రి—అంత విద్వాంసుఁ డైనమహాపురుషుఁడు లోకజ్ఞు
గాని సామాన్యుఁడై యుండఁడు. అట్టిలోకమాన్యుఁ డట్లు నిష్కా
ణముగా నరహత్య చేయం బ్రోత్సహించి యుండఁ డని యూహిం
చ్చును. కాని సంగతిసందర్భములు వినకుండనిశ్చయించుటకు వీలుకా

మేక్స—మహామంత్రిశేఖరా! అదియంతయు సాంతముగ
భలో విన్నవింప నున్నవాఁడ.

మంత్రి—సమయం బిచ్చితిని.

మేక్స—ఆయభియోగమునకు మున్న తిలకునిపవిత్రచరిత్ర
కొంచెము చెప్పుట కనుజ్ఞ వేఁడుచున్నాను.

మంత్రి—సరే! చెప్ప వచ్చును.

మేక్స—శ్రీబాలగంగాధరతిలకు 1856 వ సంవత్సరమున
గిరియందు జన్మించి 1876 వ సంవత్సరమునఁ బట్టపరీక్షం గృతార్థు

879 వ సంవత్సరమున యల్. యల్. బి. పరీక్షలో నుత్తీర్ణుండై పర
తంత్రజీవనం బొల్లక స్వతంత్రజీవనంబు సేయుచు దేశసేవఁ జేయుం
చించి కొందఱు మిత్రులం గూడి పాఠశాలఁ బెట్టి పత్రికలు నెల
ల్పి సర్వకళాశాల స్థాపించి ప్రఖ్యాతిఁ గాంచె. అతఁడు మేధావం
తుఁడు, గుణవంతుఁడు, శాంతుఁడు, దాంతుఁడు బాల్యంబున వేదశా
స్త్రంబు లభ్యసించె. రసవాదశాస్త్రంబును, గణితశాస్త్రంబును, వాని
భిమానశాస్త్రంబులు, గీతాశాస్త్రం బతనిజిహ్వాగ్రరంగంబున నాట్య
మాడుచుండు. ప్రకృతిశాస్త్రంబెల్ల నాతఁడు పరిశోధించి చరితార్థుం
డయ్యె. వాని వ్రాతలమూలమున హిందువుల కనేకనవీనోద్యమము
లేర్పడి యనేకనవీనాచారములు వాడుకలోనికి వచ్చినవి. అతండు బొం
బాయిశాసననిర్మాణసభయందును, విశ్వవిద్యాలయమందునుసభ్యుఁడై
కొంతకాల ముండి పనిచేసియున్నవాఁడు. బొంబాయిలో మహోత్పా
తము వచ్చినప్పుడు దొరతనమువారితోఁ జెప్పియుఁ దాను స్వయ
ముగాఁ జేసియుఁ బ్రజలఁ బోషించె. మహామారి ప్రబలమై ప్రజల
నెల్లం దనవాతఁ బెట్టుకొనుచుండఁ దనప్రాణంబుల గణింపక స్వదేశౌ
షధశాలలఁ స్థాపించి రోగుల నటకుం గొనిపోయి మందులిచ్చి పథ్య
పానము లిచ్చి పాటుపడుచు దొరతనమువారికిం గూడఁ దోడుపడి
యున్నవాఁడు. అతం డక్రమకార్యంబులం దెప్పటికిని బ్రవర్తింపఁడు.
ఇతరులు తన్నుఁ దూరినను బెడచెవిం బెట్టి తనధర్మ మెద్దియో దాని
నాచరింపక మానఁడు. ప్రపంచసుఖం బెల్ల మిథ్యయని తలంచినయో
గిపుంగవుఁడును వాని కింత వెనుఁబడి యుండును. ఆతండు వేదకాల
మునుగూర్చి యొకమహాగ్రంథము రచించె నది సర్వజనసంస్తవనీయం
బై విరాజిల్లుచున్నది. ఆతనికి జాతీయవిద్యావాదము జీవనము. స్వరా
జ్యము స్వారాజ్యము. ఆలోకమాన్యుఁ డీనడుమ దొరతనమువారిని
దూషించె నని యొకనేరము మోపఁబడి బొంబాయిహైకోర్టులో
విచారింపఁబడినది. అం దార్వురు తెల్లదొరలు ముగ్గురు హైందవు

లును బాచాయితీదార్లుగా నుండిరి. వారిలో నాంగ్లేయు లాకు
ద్వేషభావంబునఁ దిలకు దోషి యనిరి. న్యాయాధికారి వెనుక
దు తెలియంగ నేరక వానికిఁ బదునెనిమిదిమాసంబులు కఠినశిక్ష విధిం
అతండు తనతీర్పులో "తిలకు దొరతనమువారి కనేకపర్యాయము
మహామారీవ్యాధినివారణము చేయుకార్యములకుఁ దోడుపడియున
డు." అని వ్రాసెను. ఇట్లు తమకార్యములకుఁ దోడుపడువాఁ
ద్రోహియగునో తెలిసికొనం జాలక ధర్మసూక్ష్మ మెఱుంగనిన్యా
ధికారి యన్యాయాధికారియయి శిక్షించె. ఈశిక్ష శాస్త్రీయ మ
నది కాదనియుఁ బండితోత్తముఁ డగుతిలకు నిర్దోషి యనియు ద
నార్హుఁడు గాఁడనియు వానిచెఱ విడిపింపుఁడనియు బోధించుచు
ను. ఇదె మనదేశమునం గలపండితు లెల్లరును తిలకు నిర్దోషి
నికి విడుగడం గలిగింపుఁడని విన్నవించుచున్నారు. (అనిపత్రికనిచ్చు

విక్టో—(దాని జదువుకొని మంత్రి కిచ్చుచున్నది.)

మంత్రి—(సెక్రటరీయొద్దనుండి రికార్డునుం దెప్పించిచూచి)
రము నమ్మనర్హమైనది కాదనియుఁ దిలకు నిర్దోషియని యునభిప్రాయ

విక్టో—ఆహా! యిట్టియుత్తమగుణసంపన్నుండు నాపరిపా
దేశంబున నుండెనని చెప్పుకొనుటకు నేనుమిక్కిలిసంతసించుచున్నా
తత్క్షణము వాని విముక్తునిగఁ జేయుఁడని శాసించుచున్నాను.

మంత్రి—చిత్తము. మహారాజ్ఞియాజ్ఞ(సెక్రటరీదిక్కుచూచి

సెక్ర—దేవరయాజ్ఞానుసారము రాజప్రతినిధికి తంతినిచ్చె

ఇద్దఱు—బ్రిటిషుసామ్రాజ్యము దింతయైనను న్యాయ వ
దని తెలియ వచ్చినందులకు మిక్కిలి సంతసించుచున్నారము. ఆజ్ఞ
సంగుఁడు పోయివచ్చెదము. (నమస్కరించి నిష్క్రమించుచున్నా

విక్టో—మోక్షమూలరబిరుదాంకితునిమహోపన్యాసము
లౌకత్రిమణ మైనది. నేఁటి కీకొలువు చాలింతము (అని లేచును)

అందఱు—(లేచి నిష్క్రమించుచున్నారు. ఇద్దితృతీయాం

శ్రీరస్తు.

తిలకమహారాజనాటకము.

చతుర్థాంకము.

స్థలము పూనాలో రాజవీథి.

[రామావధాని, వేంకటశాస్త్రి, యను బ్రాహ్మణులు
ప్రవేశించుచున్నారు.]

రామా—మీరీనడుమ కనుపించుటలేదు. ఎక్కడకు వెళ్లినారు?

వేంక—సతారాకు వెళ్లివచ్చినాను. మీరిక్కడనేయున్నారా? ...షము లేమి ?

రామా—ఇక్కడనే యున్నాను. ఇట గణపతినవరాత్రములు ...హోన్నతవైభవముతో జరిగినవి. అదియే విశేషము.

వేంక—ఆవైభవ మెట్లు జరిగినది ?

రామా—ఇట్లని చెప్ప శక్యముకాదు. ఆనవరాత్రములలో—

...ఓదనపర్వతాంతరసముద్భవమై ప్రవహించునాజ్య మర్
...మేదురవాహినీవర మమేయరసాయనభక్ష్యభోజ్యసం
...పాదకదారుసంచయసముచితమై చని బాడబాస్యముర్
...మోదముతోడఁ జేరుకొనెఁ గే బూటకుఁ బూటకు మేటియైయటన్.

వేంక—ఇట్టిమహోత్సవముఁ జేయించినవారెవరు ?

రామా—పుణ్యపురీవాసు లందఱును. అందు బాలగంగాధర ...డుండు ముఖ్యుండు. అతండు తనదేశంబునం గల ప్రముఖుల రావించి ...ట్టిమహోత్సవము గావించె. ఇట్లు ప్రతివత్సరమును జరుగు నఁట !

వేంక—ఏమిప్రయోజనము నుద్దేశించియో ?

రామా—"ఆదౌ పూజ్యో గణాధిపః" అని చెప్పుటం జేసి

ఆ. చదువునపుడు పెండ్లికై సలుపునప్డు ప్రయాణ
మమరినపుడు యుద్ధకై మయినయపుడు
మఱియుఁ గలుగుపనులకై వఱలునప్పుడు గణ
పతినిఁ గొలువ విఘ్నకైతతు లడంగు.

వేంక—సరే! మఱి యెట్టియుత్సవము జరిగినది?

రామా—లోకైకసుందరం బైనగణపతిమందిరంబు గల్పిం
తత్సన్నిధానంబున దూర్వత్రికం బెసంగ సమారాధనంబు చేయుట
కాక నానావిధోపన్యాసములును బ్రతిదినంబును జేయుచుందురు. అది
పరమోత్సవము.

వేంక—నా కాయుత్సవము చూచుభాగ్యము లేకపోయినది

రామా—ఇపుడు మఱియొకయుత్సవము జరుగును. దాని
జూచి యానందింప రాదా ?

వేంక—అది యేమియుత్సవము ?

రామా—శ్రీశివాజీమహారాజజన్మదినోత్సవము.

వేంక—అది యెట్లు జరుగును ?

రామా—చెప్పఁ జాలను గాని పునహాపురం బంతయు నెంత
వింతగ నలంకరింపఁ బడియె. మహాసనంబు లఖిలసంభారసంభరితం
లుగా నిలుపంబడియె. ఉత్సవదర్శనార్థ మెల్లకడలం గలవారి కాహ్వా
పత్రికలు పంపఁబడియె. మహం బెంత మోదావహం బగునో చూ
వలయు ? (తెరలోఁ గలకలము. ఆకర్ణించి) అదిగో శివాజీమహోత్స
మిటనే వచ్చుచున్నది. మనముకూడ నటఁ బోయి చూతము రమ్ము.

ఇద్దఱు—(నిష్క్రమించుచున్నారు.)

ఇది విష్కంభము.

(అంతనొకవిమానంబుమీఁద శివాజీవిగ్రహమునుబెట్టి మోయు చుఁ గొందఱును, వారికిఁ బూర్వాపరభాగంబుల మృదంగాదికలకలధ్వ నులును, సంగీతసాహిత్యాదినినాదంబులును, జయజయశబ్దంబులును, తోరుకలుగ నానాదేశాగతప్రజలుం బ్రవేశించినవెనుక విమానమొక్క చో నిలుపఁ బడుచున్నది. అంతలోఁ దిలకుండును,కపర్ది యు, కేల్కారును, నామజోషియును, కరంధికరుప్రభృతులును బ్రవేశించుచున్నారు.)

తిల.—దేశీయసోదరులారా ! నేఁడు గదా సుదినము. ఈశివాజీ జన్మదినము రామకృష్ణాదులజన్మదినము వంటిదై మన కానంద మాపా దింపఁ గలదు సుఁడీ !

కపర్ది.—రామకృష్ణాదులజన్మదినములనుస్మరించుచు వారినారా ధించుట వారు జేసినచేతలవలన లోకమునకుఁ గలిగినమే లెఱింగి మన ముగూడ నట్టి స్వార్థత్యాగము చేసి దేశసేవాపరులమైయుండుట కేకదా !

నామ.—దాని కేమిసందేహము ! రామకృష్ణాదులు లోకమున కెట్టియుపకారము గావించినవారో ఘనశివాజీమహారాజు నంతయుప కారము గావించినవాఁడే.

మత్త. దుష్టసంఘముఁ బాఱఁ దోలెను ♦ దూరదూరము పోవఁగా
శిష్టరక్షణ మాచరించెను ♦ జేరఁ బాఱఁగఁ గూరుముల్
కష్టకార్యము లంతరింపఁగ ♦ గట్టికట్టడిఁ జేసి లో
కేష్టవృత్తి మెలంగె రా జగు ♦ నీశివాజి మహాత్ముఁడై. 3

అట్టివానిజన్మదినోత్సవముచేసి కృతకృత్యుల మగుభాగ్యమీబాలగంగా ధరతిలకువలనఁ గదా మనకుఁ గలుగ న య్యెను.

కరం.—తే. తెగువ జాతీయవాదియై ♦ దేశమునకు
మేలు చేకురఁ జేయుచు ♦ మిసిమిఁ గాంచి
బాలగంగాధరుఁడు మనపాలఁ గలిగి
యిట్టిపరమోత్సవముఁ జేయ ♦ నెంచె నహహా.! ४

కేల్కా—ఔ నిది పరమోత్సవమే. మన శాశివాజీ రా
కృష్ణాదులవలెఁ బరమోపకారముం జేసినపరమపురుషుండు. వాని
త్రము పరమపవిత్రమైనది.

తిల—జనసామాన్యమున కిపు డాతనిచరిత్ర మెఱింగించ
కొంచె మావశ్యకమే సుఁడీ!

కరం—దేశసోదరులారా! శివాజీమహారాజు మొదటఁ జి
జాగీరుదారుఁడై యుండి క్రమముగాఁ దనబుద్ధిబలముచేతను, బాహ
బలముచేతను, మహారాష్ట్రరాజ్యమునకు రాజై డిల్లిచక్రవర్తి య
నౌరంగజీబునంతటివాని ముప్పుతిప్పలు పెట్టినవాఁడు. అతండు మ
దేశమును దుర్భరదాస్యమునుండి విముక్తి నొందింప సంకల్పించినదే
భక్తుఁడు. మతాభిమానము గలవాఁడై తనజీవితమును మతానుగు
ముగా మార్చి స్వార్థపరత్వము విడిచి కృతకృత్యుఁడైనవాఁడు. పవి
వర్తనంబును, దేవబ్రాహ్మణభక్తియుఁ,బరోపకారపరాయణత్వంబున
గలవాఁ డగుటం జేసి శివాజీ యెట్టిసంకటసమయములం దైనను జలి
పనిచిత్తము కలవాఁడై తనపూనినదానిని విడువక సిద్ధసంకల్పుఁ
యుండువాఁడు. అతనిగుణంబు లాతని నీశ్వరావతార మనుస
చేసి జనసామాన్యముం దనవంకకుం ద్రిప్పుకొనం జాలినట్టి వసు
మనశివాజీమహారాజు రామదాసగురుపాదంబు వట్టి మంత్రో
దేశంబు నొందె. ఆమంత్రప్రభావముచేతను, భవానీభక్తిచేతన
తల్లి యగుజిజాబాయిబోధనముచేతను, సహజసాహసధైర్యస్థైర్యా
గుణగణంబులచేతను, ఘనకార్యంబు లెల్ల సాధించినవాఁ డమ్మ
తా నెపు డేమిపనిమీఁదఁ బోవుచున్నను దల్లికి మ్రొక్కి రా
దాసగురునిం దలంచుకొని పోవు నదియే వానికార్యసిద్ధికి హే
తుభూతం బగుచుండె. శివాజీ పూనినపని మొదటఁ బ్రజల
ప్రారంభింపఁబడి వెనుక నాయకులచే నామోదింపఁబడి జ

దం బగుచుండె. మంత్రిలలో నగ్రగణ్యుఁ డగుమోరోపంతుపింగళే
యను బ్రాహ్మణుఁడు సైన్యములనెల్ల నడిపించి నానావిధయుద్ధములు
చేయుచుండి శివాజీకి నెల్లవిధములం బెట్టనికోటయయి యుండి నూత
నోద్యమంబునకు బల మొసంగి హిందూరాజ్యపునర్నిర్మాణమునకుఁ
దోడుపడియె. రాష్ట్రాధిపతి యయినశివాజీ తన కుపదేశగురుం డైన
రామదాసస్వామి కొకసమయంబునఁ దనరాజ్య మంతయు దానంబు
చేసియు వానియాజ్ఞానుసారము దానిని వెండియుఁ గొనిజాతీయపద్ధతు
లభివృద్ధిఁ జేయుచు లోకప్రస్తుతుండయ్యె.

క. అలరి తురీయవంశమునకే యందు శివాజిమహాప్రభుం డొగిన్
గులగురుపాదభక్తి తనకే కుం బలమై తగ రాజ్య మేలె మున్
దెలియఁ దురీయవంశమునఁ కే దేజి మెలంగెడునన్నలార ! మీ
రలచుచు విప్రవైరమున కే కందకుఁడీ శుభ మందఁ గోరినన్. గి

. కేల్కార్ — ఆతనియుద్ధంబులును బ్రశంసనీయములే.

కపర్ది — మిత్రులార ! కరంధికర్మహాశయునియుపన్యాసంబునం జేసి శివాజీమహారా జెట్టివాఁడో తెలియ వచ్చినది కదా ! ఆతఁడు తనకుఁ బదునెన్మిది యేండ్లయీడు వచ్చువఱకు విద్యాభ్యాసాదికార్యంబులఁ గాలంబు గడపి 1646 వ సంవత్సరమున మునుమున్న తోరణదుర్గ మాక్రమించుకొని రాయఘడికోటన్ బలపఱిచి యది తననివాసముగాఁ జేసికొని యది మొదలుకొని యాఱుసంవత్సరములవఱకుఁ బూనాకుఁ జుట్టుప్రక్కల నున్నకొండకోటలలోని ఖిలేదార్లను వశపఱచుకొని తనజాగీరులోనికోటలు చక్కఁ జేసికొని తనచుట్టు నైకమత్యము లేక చెదరి యున్న మహారాష్ట్రనాయకుల రక్తపాతము లేనివిధంబునఁ దనలోఁ గలుపుకొని పిదపఁ దనతండ్రిం బట్టిన బిజాపురపుసుల్తానుతోఁ బోరు పెట్టుకొనియె. ఆపోరు తీఱువఱకుఁ బదిసంవత్సరములు పట్టినది. అందుకుఁ దొంటికంటె నధికదేశమునందుఁ దనయధికారము సాగునట్లు

నిబంధనలు చేసికొని ప్రబలుఁడయ్యె. తరువాత మొగలాయీప్రభు త్వముతోఁ బోరి విజయముఁ గాంచె. కాలాంతరంబునఁ గర్ణాటద్రవిడ దేశంబులును జయించి విఖ్యాతిం గాంచె. మఱియు నెంతేని నావిక సైన్యముం గూర్చి కొంకణములోని సముద్రపు రేవు లన్నియు స్వాధీ నము చేసికొనియె. అపుడు పురందరు మొదలుకొని కళ్యాణదుర్గము వఱకును సహ్యాద్రిపాదుపున నుండుదుర్గములును, చాకాను మొదలు కొని నిరావతీనదివఱకుం గలమహాదేశమును సంపాదించి శివాజీ ప పాలించె. ఆతఁడు తనరాష్ట్రమును బదునాలుగుభాగములుగ విభాగించి వానికి సుబా లని పేరు పెట్టి ప్రవర్తింపఁ జేసె. మొత్తమాపీరాగే సరునిస్వాధీనమందు 780 దుర్గంబు లుండె. అమాత్యులును, సేనానా యకులును, సైనికులును నతనియం దెప్పుడును నత్యంతభక్తివిశ్వాస ములు గలిగి యుండువారు. శివాజీ విశేషవిద్యావంతుఁడును, విశేష ధనవంతుఁడును గాకపోయినను స్వార్థపరాయణుండు కాఁడు గావున స్వశక్తిం జేసి కృషి చేసి చక్రవర్తు లంతటివారి నోడించి యసహాయ శూరుఁడై యొకమహారాష్ట్రమును స్థాపించి పాలించుచు మహారాష్ట్ర పట్టముఁ గట్టుకొని దేశసేవాపరుండై పరులచే సైతము కొనియాడఁ బడి శాశ్వతకీర్తిఁ బడయం గలిగె.

నావు—మనశివాజీకిఁ బదియేండ్లప్రాయము వచ్చినప్పుడు వా నితండ్రి శహాజీ కొడుకుం బిలిచి "తండ్రీ! నీవు నాతో నవాబుదర్బా రునకు వచ్చి నే నడచుకొనునట్లు నడచుకొన నేర్చికొనుము" అనియె. అప్పుడు శివాజీ—

ఉ. గోవులఁ జీల్చి కోవెలలఁ గూల్చెకు కూరిరులకొల్వులోనికిం
బోవఁ దలంప నెప్పుడును గోయినవారికిఁ జేతు లెత్తి నే
నేవిధమైన మొక్కులును నేవముగాఁ బచరింపఁ జేసి త
త్సేవ యొనర్ప నాతనువు చెన్నరి పోయినఁ గాని సద్గురూ.

క. ఛానిసవృత్తిం జేయఁగ
మానసమున నేఁ దలంప మనుగడ దిరమే
నే నేఁడఁ బొట్టకూఁటికి
మానవపశువులను గొల్చు మది యేడ నదో. ౭

అని చెప్పి తండ్రికిం బ్రత్యాఖ్యానము చేసె నఁట! వింటిరా మనము
పు డాశివాజీచరిత్రమున నట్టిసద్గుణంబులలవరించుకొనవలయుంజుఁడీ.

కేల్కార్—ఆ. భరతమాత యిట్టిసువరసుతులం గన్న
తల్లి గానఁ దనకుఁ జెల్లమి యగు
నదను వచ్చినపుడు నట్టిట్టు పడక తాఁ
గాచి యుండె మంచికాలమునకు. ౮

నామ—లోకమాన్యుఁ డీసందర్భమునఁ గొంత లోకతంత్రం
బుపన్యసింప నెల్లవారుం బ్రార్థించుచున్నవారు.

. తిల—(లేచి చేతులు జోడించుకొని)

ఉ. శ్రీమహనీయమూర్తి యయి చెన్నలరారి ధరాతలంబునన్
నేమముతోడ శత్రుల నణిం బరిమార్చి స్వదేశబంధువై
ప్రేమకు నాలవాలమయి పేర్మి నెసంగినవీరుఁ డాశివా
జీమహితాత్ము నాత్మమునుఁ జేరి మెలంగుత మెల్లకాలమున్.

దేశీయసోదరులారా! మన శివాజీమహారాజజయంత్యుత్సవము
కొన్ని సంవత్సరములనుండి చేయుచుంటిమి గాని, ప్రభుత్వమువా రిందు
మనయభిప్రాయ మిట్టిదని తెలియఁ జాల కున్నారు. ఇపు డీసభలోఁ
గొందఱు గూఢచారులు మనచెయ్యు లారయ వచ్చి యున్నారు. వీరి
కిఁ గా రెండులక్షలరూప్యములు మనప్రభుత్వమువారు వెచ్చపెట్టుచు
న్నారు. అవి శిల్పాదివిద్యలు నేర్పుటకు వెచ్చించిన నెంతయో మే
లగును గదా! దొరతనమువారికిఁ బ్రజలయం దిట్టిసందేహ మేల కలు
గవలెను? నెమ్మనమ్మున నమ్మినదానిని జెప్పునప్పుడు భయ మేమి

టికి ? ఏహిందువుఁడును దనమనోభిప్రాయమును వెల్లడించుటకు
వెనుదీయఁడు. మనముప్రభుత్వమువారితోఁ గలహించుట కీశివాజీజ
దినోత్సవము చేయుట లేదు. దొరతనమువారిట్టియుత్సవములఁదప్పుగ
గ్రహించుట వెఱ్ఱితనము. హిందువులలోఁ జదువుకొన్నవారు శ్రుతు
లసి మొఱ్ఱోగా రనేకవాకములు చెప్పియున్నారు. అ ట్లేల చెప్పి
యున్నారో యెల్లవారికిం దెలిసినవిషయమే.అది యట్లుండఁ గాక.ఇ
డు చేయుచున్నయుత్సవసందర్భమున జనులకు మన మెట్టిజ్ఞానమ
బోధింపవలయును ? శివాజీమహాజ్ఞాని. అతఁడు తనజ్ఞాన మెట్లు కా
మునకుఁ దగిన ట్లుపయోగించుకొనియెనో మనము నట్టిజ్ఞానమ
సంపాదించుకొని జనులకు బోధింప వలయును. ఇట్టిమహోత్సవముల
లోకులకు ధైర్యస్థైర్యములం గలిగించి లో నున్నభయాదులం బో
గొట్టినవీనోత్సాహబీజమును హృదయక్షేత్రమున నాటఁగలవు. మనమ
న్యాయమార్గప్రకారము నడచుచున్నారము. మనది యక్రమ మ
సర్కారువారు తలంచుట విచిత్రము గదా ! చదువున మనవా
డ్రు తామెక్కువస్థితికి రావలయునని కోరనచ్చును. ఆకోరుటదోష
లోని దొంతమాత్రమును గాదు. మనదేశములో నున్నగర్భదరిద్రులు
దక్కువజాతివారును, చదువు రానిరైతులు మొదలగువారును ప్రభు
త్వమువారివా రఁట ! ఈభావమును లోకము వెల్లడించియున్నాఁ
చదువురానివా రెట్లున్నను జదువు వచ్చినవారు లోకవార్తల నా
పింపక మాన రని నాయభిప్రాయము. ఎల్లవారికిఁ జదువు వచ్చి
యెడల నాంగ్లేయోద్యోగులజిత్తులు తేటతెల్లం బగు ననియే. చదు
కొన్నవారికి జ్ఞానము, ధైర్యము నుండును గావునఁ వారు జదువు రా
వారినిఁ బురికొల్పి న్యాయ మగుతమహక్కుల నిమ్మని దొరతన
వారిని గోరుట విరుద్ధముగాదు. హిందూదేశప్రభుత్వకార్యదర్శి చదు

న్న హిందూదేశస్థులను విద్వేషులు గ భావించుచున్నాఁడు. అది
యుక్తముకాదు. స్వదేశీయులు తమవిజ్ఞానబలంబున సర్వసంపదలుం
బొందఁ గలరు. కాసునకు గతి లేనివాఁ డయినను దొల్లి యెన్నో
మహాకార్యములు చేయఁ గలిగి నట్లు చరిత్రలు చెప్పుచున్నవి. మన
దేశములోఁ జాణక్యునికన్న గర్భదరిద్రుఁడు లేడు గదా! అతఁడు త
న్నవమానించిన నందవంశజుల నెల్ల నిర్మూలింపఁ జాలి యుండ లేదా?
మానభంగమున కెవ్వఁ డోర్వఁ గలఁడు? ఎవరె ట్లసూయఁ జూపినను
మనవారు వారిజిత్తులలోఁ జిక్కుకొనక తమపట్టినపట్టును విడువకముందు
కడతు రేని హిందూదేశము తనతోడి దేశములవలెఁ దానునుం బోడిమి
గాంచఁ గల దని నానమ్మకము. విక్టోర్యామహారాజ్ఞిగారిచే నొసంగఁ
బడినవాగ్దానము దానపత్ర మని డామే లనునాతఁడు వ్యాఖ్యానము
చేసియున్నాఁడు. ఆవ్యాఖ్యానము కువ్యాఖ్యానము గాని సువ్యాఖ్య
నము కాదు. రాజ్ఞివచనము రాజనీతి ననుసరించినదే కాని మఱియొకటి
కాదు. కొందఱు మూఢులు రాజు దేవాంశసంభవుఁడు గాన వాని
యధికారమునకు లోఁబడినజనులు తమహక్కులను బొందుటకైనను
రాజు నధిక్షేపింపఁ గూడ దని చెప్పుదురు. శాసనమందుండుసూత్రము
లకు వ్యాఖ్యానముచేయుట తప్పుకాదు. రాజుమాత్రమే దేవాంశ
సంభవుఁడు తక్కినవారు కా రని తలంపరాదు. వేదాంతశాస్త్రప్ర
కారము ప్రతిజనునిలోని యాత్మయుఁ బరబ్రహ్మములోనిభాగమే రాజు
ప్రజలకు సౌఖ్యము గలుగునట్లు పాలించుట తనకు విధియై యున్నది.
రాజుతప్పు చేసినప్పుడు వాని నాక్షేపింపరా దని మనువు చెప్పియుండ
లేదు. రాజు తా నిట్లు చేయుదు నని ప్రజలతోఁ జెప్పుకున్నను ఋషి
వర్యు లిట్లు చేయ వలయునని మార్గము సూచించి విధించినారు. సర్వ
సంగపరిత్యాగు లగుమహర్షులు మనకుఁ జట్టములను బుట్టించినారు.
వారి కెక్కువతక్కువలు లేవు. అందఱును వారికి సమానులే. తన

ధర్మమును నెరవేర్పనిరాజున కేమిసంభవించునో మనకందఱుకును దె
యును. రాజే దేవత యన వచ్చునుగాని వానికిని బ్రజకును గలహా
పుట్టినపుడు వేఱొక దేవత పుట్టక మానదు. అతఁడు రాజుకన్న బ
వంతుఁ డగును. శ్రీరాముఁడును బరశురాముఁడును భగవదంశసంభ
తులే. కారణాంతరమునఁ బరశురాముని తేజ మొకప్పుడు శ్రీరా
నిలోఁ బ్రవేశించెను. ప్రవేశింపఁగానే పరశురాముఁడు మనవ
సామాన్యమనుష్యుఁ డయ్యెను. ప్రజలు కూర్రుఁ డగురాజునకు లో
బడి యుండ వలయు నని యెందును జెప్పఁబడియుండ లేదు. దేవాం
సంభూతుఁ డగురాజు న్యాయమును విడిచి యన్యాయప్రవర్తకుఁడయె
నేని వానియందలిదేవాంశమప్పుడే విడిచిపోవును. అపు డతనిస్థానము
నింకొక దేవత వచ్చును. శివాజీమహారాజునకు వేదాంతము చక్క
గాఁ దెలియును. దానియుపయోగము నతఁడెఱింగినదియే. ఇప్పు
నేను జెప్పెడుచొప్పునఁ జేసినయెడలఁ గొంత బాధపడవలసి వచ్చును
కాని "కష్టేఫలీ" యని మీ రెఱుంగనిది కాదు. మనము కోరినదా
వలన రాజ్యమందు మార్పు గలుగును. ఈమార్పు రక్తపాతము గ
కుండఁ నుండవలెను. స్వలాభపరిత్యాగ మామార్పునకుఁ బ్రథమ
సోపానము. మార్పుఁ గోరనివారు స్వార్థపరాయణులు. కోరినవారి
గారాగారము. మీకోరికలు మీరు పొందుట కనేకసాధనము లున్న
ఆసాధనములు మీ రుపయోగించితిరేని నెత్తుటిబొట్టు క్రిందఁబడనక్క
అలేదు. మీరు న్యాయమార్గ మతిక్రమింపక పాలకులతోఁ బోరా
మీకోరికలం బొందుఁడు. మీసాయము లేక దొరతనమువారిపనులు సా
గవని యెఱుంగుఁడు. మీరే వారిపనులకుఁ దోడుపడుచున్నవారు. మీ
కెన్నియిక్కట్టులు వచ్చినను మీరు వారికిఁ దోడుపడ మని నిర్ణయించు
కొనుఁడు. అప్పుడు సర్వమును సాధ్యమగునని మీరు తలంపుఁడు. మీరు
మీదేశమునకై పాటుపడుఁడు. మీగౌరవమును మీరు కాపాడుకొనుఁడు

మీరెల్ల బానిసవృత్తిలోనివా రని మి మ్మైరోపాఖండవాసులు చూచి నవ్వుచున్నారు. దీనివలన మీ రెంతతక్కువస్థితిలో నున్నారో తెలిసి కొన రాదా ? ఈచెప్పుటవలన మీరు న్యాయవిధుల నతిక్రమింప వలె నని తలంపకుఁడు. అతిక్రమించిన దేవునియాగ్రహమునకుఁ బాత్రు లగుదురుసుఁడీ. మనహక్కులను మనకీయఁగూడ దనువారుగూడ దేవుని యాగ్రహమునకుఁ బాత్రు లగుదురు. రాజభక్తి గలవా రెవ్వరో లేని వా రెవ్వరో తెలిసికొనుటకు దొరతనమువా రసమర్థులై యున్నారు. సత్యవాది రాజద్రోహియనియు డంబములు వల్కువాఁడు రాజభక్తుఁ డనియు వారు తలంచుచున్నారు. మీరు రాజద్రోహు లని యెంచి మిమ్ము దండించినను మాహక్కులను మా కీం డని యడుగుట మాన వలదు. మాది మాకిం డని యడుగుటలో రాజద్రోహము లేదు. మీ హక్కులను మీరుపొందుకాలము సమీపించి వచ్చినది.మా కిది కావ లయు.నని నిరూపించి మీ రడుగ వచ్చును. మన కనేకులు చేరియున్న దొరతనము కావలయును. అం దనేకజాతులు చేరియుండ వలయును.

ఉ. సేమము గానిశాత్రవులకే చెల్మినిఁ గోరనియట్టిదై ప్రజా
స్వామిక మైనరాజ్య మది కే సర్వసుఖంబుల కాలవాలమై
మామక మైనదేశమున కే మండనమై పొలుపొందుచుండున
ట్లామహనీయమూర్తి పరమాత్ముఁడు మాకు ననుగ్రహించుతన్.

అందఱు—(కరతాళధ్వనులు చేయుచు) (తిలకమహారాజ్ కీ జయ్) అని కోలాహలము చేయుచున్నారు.

కపర్ది—ఈమీగంభీరోపన్యాసమున నీసభాస్తారులమదు లెల్లఁ బల్లవించినవి సుఁడీ !

కేల్కార్—మీరు మాకుగురువులు మీయుపన్యాసము కొన సూచించిన సాహాయ్యనిరాకరణ మెన్నియోనాళ్లనుండి నాయుల్లం మునఁ బల్లవించుచున్నదియే.

ఉ. వేఁడిన లాభ మింతయు లభింపనియప్పుడులోకమందు నె
వ్వాఁడును జేయ శక్తి గలవాఁడయి యుండనియప్డు మార్గ
జాడను గాన రానపుడుఁ జావఁ దలంచినవాఁ డొకండు గా
కేఁ డిటువంటిమార్గమునఁ గన్నికఁ జేయక యుండుఁ జెప్పఁడీ

నామ—అది యట్టిదియే గాని సభాముఖంబునం దా ర్చించి తీర్మానించుకొందము.

కేల్కార్—సరే కానిమ్ము. రా నున్నదిగదా సూరతుమ సభ! దాని వైభవముం జూడక పోవుదుమా? (తెరలో ఘంటానాదము

నామ—కాలాతిక్రమణ మైనది. భోజనావసరమని ఘంటా దము వినవచ్చుచున్నది. నేఁటి కీయుత్సవము చాలింతము. (లేచు

అందఱు—(లేచి నడచుచున్నారు. తెరపడు చున్నది.)

ఇది చతుర్థాంకము.

శ్రీరస్తు.

తిలకమహారాజనాటకము.

పంచమాంకము.

స్థలము—పూనాలో నొకభవనము.

(తిలకు కేల్కారును ప్రవేశించుచున్నారు.)

తిల—కేల్కార్ !

ా. దాదాభాయిసమక్షమందు నిరు దేశోన్నత్యమై కానియ
ట్లాదేశీయమహాసభాభవనమం దా కాళిఘట్టంబునన్
స్వాదుప్రక్రియ నిర్ణయించినసమస్యల్ నాల్గు నీయేఁ డస
ద్వాదుల్ మాని మెలంగునట్లు తెలియన్ వచ్చెన్ జుమీ వార్తలన్.

కేల్కార్—హాహా ! మహారాజ !

కం. మితవాదు లనెడుపేరున,
క్షితి వెలసినరిపులువారు చెప్పఁగ నేలా
మతిలో నొప్పరికించిన,
గతియంతయు మాఱ నగుచుఁ గన్పట్టు నిఁకన్. ౨

తిల—కాలప్రభావముగాని యెవరేమిచేయఁగలరు చెప్పుము ?

. కాలము కూర్చు నంతయును గాలము మార్చును బేర్చి కాల మే
మూలము దేసి కేని యని బుద్ధి యొనర్పఁగ నౌను గాని యీ
కూళలు చేసినారనుచుఁ గొందఱఁ గైకొని చెంద నాడఁగాఁ
బోలునె బుద్ధిమంతుఁ డగు పూరుషుఁ డెప్పుడు దారి దప్పనే. 3

కేల్కార్—కాలప్రభావ మని యుపేక్షించుట నామతంబు
ాదు వినుము.

సీ. నాగపూర్వ్యాసులు నయ మొప్ప దేశీయ,
సభ తమపురమున జరుప నెంచి

బించిన వేడ్క సీకమీఁదిగౌరవమున,
ని న్నధిపతిఁ గాఁగ నెన్నుకొనిరి
దానికి సైపక మానసంబున సురేం,
ద్రప్రభృతులు మహాత్మ ప్రబోధ
మునఁ దాటుమాటుగాఁ బొనరించి దేశీయ,
సభ సూరతుకు మార్చి రభయు లగ
తే. నిన్నుఁ గాదని సీమీఁద నెగులు పెట్టి
త్రోసిరా జని రసవిహార్ఘోసు దాని
కధిపతిగఁ జేసి తమవాద మది దలిర్పఁ
జేసికొన నుండి రని వింటి క్షితిసురేంద్ర !

తిల—అవును. నాగపూరునఁ దమయాటలు సాగిరావని మె
తాజన్మస్థాన మైనసూరతుం జూచుకొన్నారు.

కేల్కార్—తొల్లి శివాజీచే నోటు వడినసూరతుపౌరులు
శివాజీయవతారంబ వని సీపై ద్వేషించి నిన్నుఁ ద్రోసిరా జని
షుం గోరుకొనిరి. లజపతిరాయనిం గోరుకొనినజాతీయవాదులవాద
వితథం బయ్యె.

తిల—ముంజీప్రభృతులు నాగపూరులో నన్నుఁ గోరుకొ
నాఁడే నన్నుఁ గాదని లజపతిరాయనిం జెప్పితిఁ గదా—

క. లాలాలజపతిరాయఁడు,
పోల్చ దేశీయసభకు ముఖ్యుఁ డగుటకున్
బోలనివారై తత్పరితి
కూలురు, గావించి రట్లు కువిధం బకటా.

(తల పంకించి) కాని మ్మెట్లు కా నున్నదో చూతము గాక.

కేల్కార్—అయ్యా! మనకృష్ణస్వామయ్య గోకిలేప్రభృత
వినుచుండఁగాఁ దిలకుఁ దేశీయమహాసభాంగనకు ప్రణావృతం బైన
వంటివాఁడు కావున—

క. మందులకుఁ గానిదానిం,
ఖాండుగ ఖండించిపుచ్చి శ్రీ పూర్ణారోగ్యం
బొందం జేయఁగ నెప్పెడు
నెందుం బరికించి చూడ శ్రీ నీసమయమునన్. ౬

ని బోధించినాఁ డఁట మహారాజ!

తిల—ఎవ రెట్లాడుకొన్న నేమి? మనము చేయనున్నదాని నె
యునఁ జేయక మానుదుమా?

కేల్కార్—ఏమిచేయఁ గలము. కలకత్తాలోఁ దీర్మానింపఁ
న స్వరాజ్యము,' స్వదేశవస్తుస్వీకారము, విదేశవస్తుబహిష్కారము,
తీయవిద్య, యనునాలుగుతీర్మానములం గూర్చి గోకిలే చెప్పిన
ప్పునఁ దాఱుమాఱు చేయం దలంచి యున్నా రఁట! మన మట్లు
కుండ, అరవిందఘోషు, లజపతిరాయి, కపర్ది, మోతీలాలుఘోషు
ుదలగువారిం గూడి కార్యతంత్రం బరయఁ బ్రయత్నింప వలయు
విన్నవించుచున్నవాఁడ.

తిల—నీవు చెప్పినట్లు తలంచువారిలో మెహతా, వాచా,
కిలే, బెనర్జీ, చింతామణి, కృష్ణస్వామి ప్రభృతులు ముఖ్యు లని
హించెదను.

కేల్కార్—చిత్తము.

తిల—సరే! మనము మునుమున్న పోయి సూరతుపురవాసు
మనకుం దోడుపడునట్లు చేయుదము. అట్లు కాకున్న నెట్లు చేయ
యునో యట్లు చేసివత్తము. రమ్ము.

ఇద్దఱు—[నడచుచున్నారు] అపటీక్షేపంబున సూరతులోనొక
స్థలము, సభ్యులు కనఁబడుచున్నారు.

అరవిందఘోషు—[అగ్రాసనాధిపతియై] దేశీయులారా! పరి
స్థితి ననుసరించి యిప్పుడు మనయీసభ ముఖ్య మైనది. దీనివలన

దేశీయమహాసభ యెట్టిస్థితిగతులం బొందనున్నదియోయెల్లవారికిఁ దే
తెల్లం బగున ట్లాయావిషయంబులెల్ల లోకమాన్యుఁ డుపన్యసించు
గావున నెల్లరును సావధానచిత్తులై యాకర్ణింతురుగాక.

తిల—(లేచి యుపన్యాసవేదికం జని) మిత్రులార! సూ
త్పురీవాసులార! నేను మీకు మిత్రుఁడను గాని శత్రుఁడను గాన
నాకు లోకమం దెవ్వరును శత్రువులు లేరు. కావున మిత్రవాక్యము
నాదరం బుంచి విన నవధరింపుఁడు. గుణదోషంబు లెఱింగి మీయిచ్
వచ్చినమచ్చునం బ్రవర్తింపుఁడు.

సీ. మనదేశమునఁ గల మనుజు లెల్లరు తమ,
పడుపాట్లు చర్చించి కడిమిమెఱసి
వడి దాస్యముననుండి విడుగడ గలిగి స్వే,
చ్ఛాజీవనముఁ జేయఁ జాలి మనుట
కొకసాధనంబుగా నుంటకు దేశీయ,
సభ యొప్పుఁ గొన్నివర్షములనుండి
మునుమున్న యది దారతనమువారిని వేఁడి
బ్రదుక బోధించెడు పద్ధతి నగు

తే. నట్టిపద్ధతి పనికిరా దనుచు నే భ
గీరథప్రయత్నము చేసి కీర్తనీయ
మైనజాతీయవాదంబు నందు నిలుప
నూతనోద్యమమున నది ఖ్యాత మయ్యె.

ఇది యిట్లుండ నిరుడు కలకత్తాలో జరిగిన దేశీయమహాసభల
దీర్మానింపఁ బడినస్వరాజ్యాదిసమస్యలు నాలుగుం గొందఱుమితవా
లు జాతీయవాదులపై ద్వేషించి భిన్నంబు లగునట్లు చేయుటకు స
ల్పించి యున్నారఁట. స్వరాజ్యాదిసమస్యలు దేశీయసభలోఁ బరిపూ
చర్యకుం దేనినాఁడు మనదేశమున కెన్నఁటికిని మేలు గలుగదు. మ

ార్థత లేదు. మనకుఁ గనడాదిరాజ్యముల కున్నట్టిస్వరాజ్యమక్కఱ
దనియుఁ బ్రభుత్వమువారిచేతిక్రిందఁ జేయి చాచి యుండు స్వరా
జ్యము కావలె ననియు మనమితవాదిసోదరులు పలుకుచున్నారు. ఇ
న్నట కేమియర్థమో తెలియదు. వారెల్లఁ బిఱికిపందలై తమకుఁ
భుత్వమువారివలన నేమివచ్చునో యని యిట్లు స్వార్థపరాయణులై
లవరించి పలుకుచున్నారు. వారికింకను గొన్నివందలసంవత్సరము
కుఁ గాని మనము బ్రిటిష్ప్రభుత్వమువారిచేయి విడిచి బ్రదుకఁ జాల
ని సంపూర్ణ మైనయభిప్రాయము. అట్టివారియభిప్రాయానుసార
ముగా మనము ప్రవర్తించినయెడల మన కెప్పటికిని ముక్తి గలుగ
దు. మనదేశ మితరదేశములవలెం గాక హీనస్థితిఁ బొంది యుండ
లసివచ్చును. మనప్రభుత్వమువారు మన కేయింతయు నిచ్చువారు కారు.
ము. ఒకదేశంబు మఱొక్కదేశమును దా నోముంగఁ బో దెన్న నిం

కొకకాలమునకైన నయ్యది స్వలాభోత్పత్తికై చాల చూ
చుకొనుం గాని యొకళ్ల లాభమునకుం జూడంగఁబో దెంతపే
ర్మికి నైనం బరపాలనంబు సుఖ సమర్పింపంగ లో నెంచునే.

న మట్టి స్వపరిపాలనమునకై మిక్కిలి పాటుపడ వలయును. స్వార్థ
త్యాగము చేయ వలయును. ఎఱుంగక మితవాదు లిట్లు చేయుచున్నా
ని వారిపైఁ గలకోపంబున దేశమునకు మహోపకారము చేయుచు
న్న దేశీయమహాసభను జెడఁ గొట్ట వలయు నని నాయభిప్రాయము
కాదు. కావున మన మెల్లరము నేకగ్రీవముగా నుండి యీదేశీయ
మహాసభలో స్వరాజ్యాదిసమస్యలు మార్పరా దని చెప్పుదము.
చెప్పినట్లు వారు చేసితిరేని సంతోషము; కాదేని యప్పటికెట్లు చేయ
వలయునో యట్లు చేయుటకు మీరు జాతీయవాదులతోఁ బాటు
ద్ధసంకల్పులై యుండుటకుఁ గోరుచున్నవాఁడ. కాని, మునుమున్న
నమే ఖడ్గంబునకు దిగుట న్యాయంబు గాదు. నేనుం, గపర్దియును,

మో తేలాలు, నరవిందుండునుం బోయి కార్యవాదంబున రాయ
రంబు నడప నెంచితిమి. దానికి వా రెవ్వరును జెవి యొగ్గరని
నెఱుంగుదును. అయినను మనము చేయఁ దగినది చేయకుండఁ దగ
తనమాటబడిని ధృతరాష్ట్రాత్మజుఁడు సంధి చేసికొనఁ డని యెఱింగిన
శ్రీకృష్ణభగవానుఁడు లోకాపవాదభయంబునం జేసి రాయబార
బోయి యున్నాఁడు కదా ! అట్లనే మేమును మా కార్యముం దీ
కొని రాఁ దలంచితిమి. మీయభిప్రాయము లెట్లుండునో
నభిలషించుచున్న వాఁడ——

మ. మనదేశం బిది దాస్యముల్ విడిచి సన్మానంబునుం బొందగా
మనముం జేయుదు రేని స్వార్థపరులై కామా నేదకుండంగ జీ
వనముం జేయఁ దలంతు రేని సదభిప్రాయంబు నా కిచ్చి నా
యనుజుల్ మీరని మెచ్చుమచ్చునఁబడక ప్రార్థింతుమిమ్మెల్లర

అందఱు——(కలకలము చేయుచున్నారు.)

పౌరుఁడు——లోకమాన్య ! మీయుపన్యాసంబునం జేసి మీ
త మెట్టిదియో మాకుఁ దెలియవచ్చినది. మే మందఱమును మీ
మంద యుండ నెంచితిమి. మీరు మాకుఁ బరమేష్టు లని నిశ్చ
చితిమి. మీయభిప్రాయమే మాయభిప్రాయము. కాని, మీ రా
బారము శ్రీకృష్ణునిరాయబారమువంటిదే యగు నని యెఱుంగుదు
అయినను మీవంటి రాజకీయవేత్తలకుఁ జతురుపాయంబులు న
థింప నొప్పును గావున మీచెప్పినట్లు రాయబారమునకుఁ బో
రా వలయు ననియే చెప్పుచున్నారము.

అరవిం——జాతీయవాదులకెల్ల గురుతిలకంబైనమనమహారా
తిలకుని మహోపన్యాసంబునం జేసి మీ కంతయుం దెలిసియున్న
దియు. కావున మీరును దేశక్షేమాభివృద్ధికై మాతోఁ బాటు పా
పడవలయును జుఁడీ ! (అని లేచును.)

అందఱు——(లేచి నడచుచున్నారు. తెర పడుచున్నది.)

ఇది పంచమాంకము.

శ్రీరస్తు.

తిలకమహారాజనాటకము.

షష్ఠాంకము.

స్థలము దేశీయమహాసభాభవనము.

(నానాదేశాగతప్రతినిధులు పదియాఱువందలు ప్రేక్షకులు పది
లు కొందఱు స్త్రీలును గూడియుండ సభ కనుపించును. అంతఁ
ంతనేపటికి దేశీయభటులు వచ్చి తొలఁగుఁడు తొలఁగుఁడని దారి
యుచుండ రసవిహారఘోషు, మెహతా, వాచా, సురేంద్రనాథబెనర్జీ,
ళ్కే, మొదలగువారు వచ్చి వేదికనలంకరించుచున్నారు.)

అందఱు—(లేచి కరతాళధ్వనులు చేయుచున్నారు)

స్త్రీలు—(జాతీయగీతముం బాడిరి)

త్రిభువనదాసమాలవీ—(ఆహ్వానసంఘాధ్యక్షుఁడు లేచి)

సీ. భారతులార ! మా సూరతుపుర మాది,
నుండి వర్తకమున దండి కెక్కి
నిటఁ బ్రెంచివారు పిమ్మటఁ బోర్చిగీసువా
రాంగ్లేయులును వర్తకాలయములు
గట్టి వ్యవహరించి రెట్టిమెర్డ సిరి,
తోఁ దులఁదూఁగుసీదొడ్డపీట
నిరువదిమూఁడవ వరసభ జరుప మీ
రెల్లరు నతిథులై రిచట మాకు
తే. సంతసించుచు మేము మా శక్తి కొలఁది
సత్కరింపఁగ నుంటిమి స్వాంతమందు

సిపుడు మీరు మాలోపము కెల్ల సైచి
మమ్ము మన్నింప వేఁడుదు మిమ్ము నెమ్మి.

(అని కూరుచుండి లేచి) నేఁ డీసభ పదునొకండుగంటలకుఁగూ దగినది కైనను సింధుదేశమునుండి వచ్చినప్రతినిధి యొకండు హ స్మరణంబు నొందె. దానంజేసి యింత కాలవిలంబన మైనది. ఇప్పు సభాధ్యక్షు నెన్నుకొన వలయుంగదా! అక్కార్యము బరోడాసం నోన్నతన్యాయస్థానాగ్రీయన్యాయమూర్తి యగుదివాన్ బహద్దరు చాలాల్ సేకరలాల్ దేశాయి గా రొనర్చుటకును సురేంద్రనాథబెన మోతేలాల్ నెహ్రూగారును దానిని బలపఱుచుటకును గోరుచున్నా (అని విశ్రమించుచున్నాఁడు)

అంబా—(లేచి) కలకత్తావిశ్వవిద్యాలయమందు ఘనత కెక్కి యాంగ్లేయవిద్యయందుమహాపాండిత్యమునుసంపాదించి న్యాయశాస్త్ర మందుఁ దనతో సమానుఁడు లేఁడనుకీర్తికిం బాత్రమై న్యాయవా లలో నగ్రేసరుఁడై (సభలోఁ గలకలము) ధర్మశాస్త్రోపన్యాసములు యుద్గ్రంథములు వ్రాసి, శాసననిర్మాణసభలో సభ్యుఁడై (సభ హుస్సు రని శబ్దము) ప్రజాపక్షమున ననేకోత్తమకార్యంబు లొన లక్షలకొలఁదివిత్తము రసాయనశాస్త్రాదివిద్యలకు దానంబు చేసి, ఖ్యాతిఁ గాంచిన రస—(సభలోఁ గోలాహలము) విహారఘోషుగా (సభలో వద్దు. వద్దు. అని కేకలు) ఈసభ కధ్యక్షులుగా నుండుటకు గోరుచుఁ దీర్మాన ముపపాదించుచున్నాను. (సభలో మహాశబ్దము

సురేంద్ర—(లేచి యుపన్యాసవేదికపై కెక్కుచున్నాఁ సభలో దారుపాషాణాదిశబ్దములు, హుస్సురని శబ్దములు, కేక ఈలలు, పెచ్చుపెరుగుచున్నవి.) మహాజనులారా! రసవిహారఘోష్ (మాటాడ వలదు. కూరుచుండుము. అని కేకలు) సర్వసమర్థుఁ విద్యాధికుఁడు— (సభలో—చాలు చాలు. కూరుచుండుము. నా

రు జ్ఞాపకము లేదా ? మిషనపూరు మఱచితివా ? అని కేకలు.
రి.)

త్రిభు—[ఘంటనాదము చేయుచు] శాంతింపుఁడు. శాంతిం
డు [అనియుచ్చస్వరంబునఁ బలుకుచున్నాఁడు.]

సురేం—[ఆయల్లరిలో లేచి యుచ్చస్వరంబున] దేశీయమహా
యిరువదిసంవత్సరములనుండి దేశమునకు మిక్కిలి పాటుపడుచు
. (చాలు. చాలు. శాంతింపుము. అని శబ్దము) దానివలన జను
దేశాభిమానము, నైకమత్యమును గలిగినది. (చాలాసంతోషము
కుండుము. అని శబ్దము) ప్రభుత్వమందుఁ బ్రజానుకూల మైనమా
లు కలిగినవి. (హా హా హా యని శబ్దము) అట్టియీసభకు ఘోషు
రగ్రాసనాధిపత్యము వహింతు రని కోరుచున్నాము. (హి హి హి
ని మహాశబ్దము)

మోతే—(లేచి వేదికపై కెక్కి) భారతీయులార ! శాంతించి
మాటలు వినుఁడు. రసవిహార— (చాలు చాలు అని శబ్దము)
షుగా రన్నిటియందును మితవాదియే. (సంతోషించినార మూర
డుము అని కేకలు) కాని దానములో నతివాదియే. అతఁ డీసభకు
పతిగా నుండఁ దగును (తగడు తగడు. అని శబ్దము.)

త్రిభు—సభ్యులారా ! ఇందు మీయంగీకారము కలదా ?

మితవాదులు—కలదు. కలదు. (అని పలికిరి.)

జాతీయవాదులు—లేదు లేదు. (అని పలికిరి.)

త్రిభు—ఈవిషయము తీర్మానింపఁ బడినది గావున రసవిహార
షు నధ్యక్షునిగఁ జేయుచున్నాను. (అని ఘోషును లేవదీసి యగ్రాస
మునఁ గూరుచుండఁ బెట్టుచున్నాఁడు) (కలకలము హెచ్చును)

రస—(అగ్రాసనం బధిష్ఠించి లేచి) సోదరప్రతినిధులారా !

సభాసదులారా! నా కీగొప్పగౌరవ మొసంగినందులకు వంద
లర్పించుచున్నాను.

కొందఱు—(సభలో) నీయుపన్యాసమున కిదియే మొద
క్యమును జివరవాక్యమును. (అని పెద్దశబ్దము) అంతలో:—

తిలకు—(మెఱుపు మెఱిసినచందాన నుపన్యాసవేదికపై క
అగ్రాసనాధిపతి కడ్డుగా నిలిచి) సభ్యులారా!

శా. అంగీకారము లేనివాఁడ నయి నేఁ డగ్రాసనాధీశు న
న్యాయం గూర్పం దలపోసి మాలవికి నెంతోఁ బ్రీతిమై వ్రాసి
ఖంగై సేయఁగఁ బుచ్చినం గొనియు నాకై చూపు రానీక
న్నుంగైకో కతఁడుండె న్యాయమునకున్ దూరంబుగాఁబోవుచు

ఆ. మార్పుఁ గోరి నేను మాటాడఁగా నెంచి
వచ్చినాఁడ నిటకు వార కిట్లు
లోఁగ నున్నదానిఁ నే గతి నేనియుఁ
జెప్పఁ జూతు నిపుడు చెలిమిఁ జేసి.

త్రిభు—(తిలకుం గోపదృష్టిం జూచుచు)

క. సభ నాగుపొంటె వ్రాసితి
నభయుఁడవై చెల్ల దట్టులని నే నంటిన్
విభవము వో నిట వచ్చి ప్రి
తిభమెయి నిటు మాటలాడఁ దివురుదె తిలకా.

నీకు నిటవచ్చుటకును మాటాడుటకును నధికారము లే
నేను నొక్కి వక్కాణించుచున్నాను.

తిల—అగ్రాసనాధిపతియెన్నికకు సవరణము నే నుపపాదిం
నని కోరఁగా నీ విట్లు సత్యదూరుండవై సభ నాగుటకుఁ గోరియు
నని ప్రల్లదంబు లాడి నా కిట వచ్చుటకు మాటాడుటకుఁ గూడ
కారము లేదంటివి!

అధ్యక్షుండవు గావు నీ విపుకు మాఁ టాడంగ రా దంచులో
నధ్యాహారము చేసికొంచుఁ గడిమిన్ ఁ వ్యాహారముం జేసి నన్
బోధ్యస్వాంతునిఁ జేయ నెంచితి విసీ! ఁ పొమ్మా వెవం డిట్లనన్
సాధ్యాసాధ్యవిచారమున్ సలిపి వి ఁ జ్ఞాతుండు ఖ్యాతుం డగున్.

రస—(సంభ్రమమున లేచి) అ ట్లయిన నేఁ జెప్పుచుంటి నీ మాటలాడుట కధికారము లేదు లేచి పొమ్ము.

క. న్యాయవిరుద్ధం బగుగతిఁ
బోమెడుఘనుఁ డైన శిక్ష ఁ బొందఁగ నర్హుం
డై యుండు నాజ్ఞ లే కిట
నీయుండుట తప్ప టంచు ఁ నే వచియింతున్. ౬

తిల—(రసవిహారఘోషుదిక్కు మొగంబై) ప్రతినిధులచే న సనాధిపతిగా నీ వెన్నుకోఁ బడలేదు. కావున నీ కిట్లు పలుకుట ధికారము లేదు. లే దని యీ ప్రతినిధులకడ విన్నవించుచున్నాను.-

ఆ. పోలు ననుచు లేనిఁపోనియుద్యోగంబు
మీఁద వేసికొంటి ఁ వాద మఱచి
తగనిపరుగు లెత్తఁ ఁ దలఁచి నీ వౌదలఁ
గొఱవిఁ బెట్టి గోకి ఁ కొనకు మయ్య. ౭

అందఱు—(సభలోఁ గోలాహలము చేయుచున్నారు.)

(అంత మితవాదియునకులు లాటీలు పుచ్చుకొని తిలకుం బరి వేష్టించి గావు కేకలు వేయుచు కొట్టు కొట్టు మని పడఁ ద్రోయుటకుఁ యత్నించుచున్నారు.)

లాలా భాగత్—(పంజాబీ—) మెఱసినట్లు వేదికపై కెక్కి త్యాలీఢపాదుం డై చేతులు బిగియఁ బట్టి) మూర్ఖులారా! మా తిలక హారాజుమీఁద దెబ్బ పడిన మీ రెట్లుందురో చూచుకొనుఁడు. ని సింహగర్జనము చేయుచున్నాఁడు.)

రస—(బల్లమీఁది కెక్కి గంట వాయించి గద్గదస్వరము నేమో పలుకుచున్నాఁడు. ఎవరికిని వినుపింప లేదు.)

గోకిలే—(మితవాదులకోపమును శాంతింపఁ జేయుటకుఁ యత్నించి తిలకునిఁ గాపాడువాడుంబోలె వాని కడ్డుగా రెండుచే లును జాచి నిలువఁ బడుచున్నాఁడు.)

తిల—ఆ. చేల ! నీదుసాయ ౯ ౯ మేల నా కిప్పుడు
సవతితల్లి ప్రాపు ౯ చందమునను
జూప వచ్చి తౌర ౯ నీపరిపాటికి
నవ్వు వచ్చుచుండె ౯ నడుపు మవల.

(వక్షస్థ్సలమునఁ జేతులు కట్టుకొని, నిర్లక్ష్యమును సూచించుచు,నించ వెనుక కొఱఁగి, యవుడు గఱచి; మోము బిగించి, మోఱ మె చూచుచు నిలువంబడి) నికృష్టులారా ! మీయిష్టము వచ్చినట్లు చేయు డు మీరు గా దిపుడీస్వర్గమర్త్యపాతాళములలోనివా రెల్లరు గు వచ్చినను నన్నిటనుండి కదుప సమర్థులు గారు వినుండు:—

శా. కన్నుం గానక కండకావరమునన్ ౯ గర్వించి మీ రెల్లరున్
నన్నుం గొట్టఁగ వచ్చియుంటి రనుచున్ ౯ వర్ణింపగా నయ్యె మి
కన్నాతల్ గని భీతి నొందుచును దు ౯ష్కార్యంబు గావించుమి
మాన్నత్యంబున నుండ నిత్తునె జగం ౯ బోహో యనం జేయనే

చ. తగ దిటు మీకు స్వార్థమును ౯ ద్యాగము సేయగ లేసియట్టి
వగ పిసుమంత లేక తన ౯ వా రని యెంచక దేశభక్తులన్
దెగడి పరప్రబోధమునఁ ౯ దిన్నని తోవలఁ బోక ద్రోహముం
దగిలి స్వదేశదూరు లయి ౯ తప్పి పరంబున కుంటి రక్కటా !

జాతీయవాదులు :—(సముద్రమువలె ఘూర్ణిల్లుచు సింహ దముల్లు గావించుచున్నారు.)

పాదరక్ష.—(పక్షివలె ఱివ్వు రని ధ్వనితో నెగిరివచ్చి మెహ ...ప్రక్కనుండి దూసికొనిపోయి సురేంద్రనాథ బెనర్జీ చెంపమీఁదఁ ...గులుచున్నది.)

జాతీయవాదులు—(అంతలో సముద్రతరంగములవలెఁ బెచ్చు ...రిగి యుపన్యాస వేదిపైకి లంఘించి హుంకారములు చేయుచున్నారు)

సభ—(చెల్లాచెదరై పోవుచున్నది.)

స్త్రీలు—(గడగడ వడంకుచుఁ బాఱిపోవుచున్నారు.)

సురేంద్ర—మాలవీప్రభృతులతో రసవిహారఘోషుం దో ...ని వగర్చుచు వెనుకదారిం బాఱిపోవుచున్నాఁడు.)

జాతీయవాదులు—తిలక్ మహారాజుకీ జై (అని జయజయశబ్ద ...లు పలుకుచుఁ దిలకుని దమభుజంబులపై నెక్కించుకొని నడచు ...న్నారు.)

(సభలో) నెల్లవారు నెవరిపక్షమువాఁ డెవ్వరో తెలియ నేరక ...మెదురఁ బడినవారి నెల్లఁ గుర్చీలతోఁ బల్లలతోఁ గఱ్ఱలతో, నితర ...ధనములతో నన్యోన్యముం గొట్టుకొనుచున్నారు. రక్తము ప్రవ ...చుచున్నది. కుర్చీలు విఱుగుచున్నవి. కఱ్ఱలు ముక్కలగుచున్నవి. ...ధ్వని మిన్ను ముట్టుచున్నది.)

రక్షకభటులు—(ముప్పదిమందివచ్చి) చలో! చలో! (అని కే ...లు వేయుచు నందఱను సభాభవనమునుండి వెళ్ళఁ గొట్టుచున్నారు. ...రపడుచున్నది.)

ఇది షష్ఠాంకము.

శ్రీరస్తు.

తిలకమహారాజనాటకము.

సప్తమాంకము.

స్థలము పూనాలో నొకవీథి.

[ఇద్దఱు పౌరులు ప్రవేశించుచున్నారు]

మొదటివాఁడు—మనతిలకమహారాజు పట్టినపట్టు నెఱవే
మానదు సుమీ ! మొన్న సూరతులో జరిగినది సామాన్యమా ?

రెండవవాఁడు—సామాన్య మెట్లగును ? తిలకుం డంగబల
నర్థబలము బుద్ధిబలము గలవాఁడుగావుననే తన్నుఁ గొట్టవచ్చినముష
రులబాఱిం బడక స్వరాజ్యాదిసమస్యలకుం గానిసభనుభిన్నభిన్నము
జేయఁ గలిగినాఁడు.

మొద—మితవాదు లాకార్పణ్యముచేతనే కాఁబోలు తిల
గూర్చి దొరతనమువారితో నెన్నో నేరములు కల్పించి చెప్పినా
వింటిని.

రెండ—అందుచేతనేగదా తిలకున కిట్టియిక్కట్టు వచ్చినది.

మొద—(సంభ్రమముతో) ఏమియిక్కట్టు వచ్చినది? చెప్పుమ

రెండ—అతనిపై నొకయభియోగమువచ్చినది. అదిబొంబా
హైకోర్టులో విచారింపఁ బడుచున్నది.

మొద—అభియోగస్వభావమేమి ? సాకల్యముగాఁ జెప్పుమ

రెండ—సీ. క్రోధంబునం జేసి కుదిరాముబోసు కిం
గ్స్వర్డు నెట్లయినఁ జంపఁ దలంచి
ముజఫరుపూరులోఁ బ్రొద్దుక్రుంకెడువేళ
హయశకటంబుపై నరుగుచున్న

దొరసానులం గాంచి దొర యని శంకించి
బాంబు ప్రయోగించి పఱచె నంతఁ
దక్షిణంబున హూణ తరుణు లిద్దఱు నేలఁ
బడిరి ప్రాణంబులన్ బాసి దాన
తే. హిందుదేశంబునం గల యెల్లవారు
బాంబు వేయుట తప్పని పలికి దూరి
రపుడు తిలకుండు తప్పని యాంధ్రు దెగుట
కుల్లమునయందు మిక్కిలి తల్లడిల్లె. ౧

అంతఁ గేసరి కెవ్వరో వ్యాసములు వ్రాసి పంపిరి. అందుఁ "గుదిరాము చేసినతప్పువంటితప్పు హిందుదేశమం దెవ్వఁడుం జేసి యుండలేదిట్లు రష్యామున్నగు దేశంబులం జేయుచుందురు. ఇట్టిదుష్టకార్యములు ప్రభుత్వముయొక్క మూర్ఖత్వముచేతనే హిందూయువకు లభ్యసించి యుందురు. దీని కెద్దియో పెద్దకారణ ముండితీరును. అట్టి కారణము గలుగకుండఁ జేయుభారము దొరతనమువారిమీఁదనే యున్నది. వారు తమనిరంకుశాధికారముం జూపుచుఁ బ్రజలను బాధింపక వారికి స్వాతంత్ర్య మిచ్చినచో నిట్టియరాజకపుకార్యములు పుట్టియుండవు." అని మొదలైన సంగతు లున్నవి.

మొద—అది రాజద్రోహ మని తిలకుపై నభియోగముం దెచ్చిరా? ఆవ్రాఁత లన్యులవి గదా ?

రెండ—ఆవ్రాసినవారిం జెప్పక తిలకు వానికర్తృత్వముఁ దా వహించెను. ప్రభుత్వమువారు— తిలకు బాంబుప్రయోగమును సమర్థించుచున్నాఁ డని యపార్థము చేసి జాతీయవాదుల కగ్రేసరుం డగునతని నడఁగఁ ద్రొక్కఁ దలంచి వానిపై మూఁడుగతుల నభియోగములం దెచ్చి పట్టుకొనిపోయినారు.

మొద—ఎక్కడ వానిం బట్టుకొనినారు.

రెండ—కాల్పత్రికాధిపతి రఘుపరంజిపాయిపై నేరము పంగా నాతనికిసాయము చేయుపొంటెం దిలకుండు బొంబాయికిం బొ సర్దారుగృహమందు నివసించియుండె. అప్పు డొకనాండు రాత్రి వా బట్టుకొని పోయిరి.

మొద—జామీనుపై విడువలేదా ?

రెండ—1897 వసంవత్సరమున నతనిపైం గేసు వచ్చినప్పు దేవారు న్యాయవాదిగ నుండి న్యాయమూర్తి యైనబదరుద్దీన్ టయ నడిగి జామీనుమీంద విడుదలం జేయించినాండు. ఇపుడు నవే ములు. ఆ దేవారే యిపుడు న్యాయమూర్తి. తానే జామీ నంగీక చినాండు కాండు.

మొద—కేసు విచారణప్రారంభ మైనదా ?

రెండ—నేంటి కెనిమిదిదినములనుండి విచారింపం బడుచున్న అం దేడ్వురు తెల్లవారును, ఇద్దఱు పారసీకులును బంచాయతీదార్లు నియమింపం బడిరి. వారికిని దేవారునకును మహారాష్ట్రభాష తెలియద

మొద—తిలకునకు న్యాయవాది యెవరు ?

రెండ—న్యాయవాది లేండు. తానే న్యాయవాదియుం దా ముద్దాయియును.

మొద—ముద్దాయియై వాదించుట సాధ్యమా ?

రెండ—తిలకున కసాధ్యములు లేవు. నూర్గురు న్యాయవా దులు మేలు మే లనుచుండ నిరువదిగంటలకాలము తనపై వచ్చిన భియోగముం గూర్చి వాదింపం జాలినాండు. దొరతనమువారిమహా రాష్ట్ర భాషాపరివర్తకుండు భాస్కరవిష్ణుజోషి సాక్షిగా వచ్చినప్పుడు వాని తాసి అంపానః బెట్టి తుదకు వానిచేసినవ్యాసపరివర్తనము ప్పని వాసినోటనే చెప్పించి నీకు మహారాష్ట్రము తెలియ దనియు నా

సములకు నీయింగ్లీషు సరి లే దనియుం జెప్పి యొప్పించినాఁడు. తనమువారిన్యాయవాది బ్రాన్సన్ కూడఁ దిలకుమేధాశక్తి కచ్చె పడినాఁడు.

మొద.—తీర్పెప్పుడు చెప్పుదురో ?

రెండ.—నేఁడు దొరతనమువారిన్యాయవాది సారాంశమును సమీక్షిదఁ గవా తీర్పు చెప్పుట.

మొద.—నేఁడు నే సటఁ బోవ నెంచితిని. నీకుఁ గూడ రా నభిమము గలదా ?

రెండ.—నేను బ్రతిదినమును బోయి వచ్చుచునే యున్నాను.

మొద.—అ ట్లయినఁ గాలాతిక్రమణము గాకుండ ధూమశకటమునకుం బోవుదము రమ్ము. హాహా ! కాలమహిమ !

సీ. చలిచీమనేనియుఁ జేకాఁ ద్రొక్క-నివ్రతంబు
పుట్టుతోడన నేర్చి నట్టివాఁడు
అన్నదమ్ములు వోలె నఖిలజనంబుల,
ననురాగమునఁ జూచు నట్టివాఁడు
దూషణభూషణా దులతగులంబున,
కందనిమది గల యట్టివాఁడు
తన కెంతలాపదల్ తారసించినఁ గాని,
పట్టును విడువని యట్టివాఁడు
ఆ. అనృత మన్న నెఱుఁగ నట్టిమహాత్ముఁడు
లోకమాన్యుఁ డఖిల లోకనుతుఁడు
మాతృదేశమునకు నీతీరుగాఁ బాటు
పడుచు నుండె నెట్లు పడును యింక.

ఇద్దఱు.—(నిష్క్రమించుచున్నారు.)

ఇది విష్కంభము.

స్థలము బొంబాయి హైకోర్టు.

(రక్షకభటాధ్యక్షుఁ డొక్కప్రక్కను, పంచాయతీదా ప్రక్కనుం గూరుచుండ, న్యాయవాదులు క్రిందుగా నిరుగడ నిప యుండ, భటు లం దందు నిలిచియుండఁ గొందఱు ప్రేక్షకులునుం యుండఁ దెర యెత్తఁబడును. అంత సంజ్ఞాపూర్వకముగా దేవారు శించి యున్నతస్థాన మధిష్ఠించుచున్నాఁడు. ఎల్లరు లేచి నమస్క విశ్రమించుచున్నారు. నిచ్చుకత్తులవా రుభయపార్శ్వంబుల నుండి కుం దెచ్చి యెదుర నున్నయినుపబోనులోఁ (నిలువం బెట్టుచున్నా

దేవారు—(తిలకుం దిలకించి) నీవు పంచాయతీదార్లతో చెప్పెదవో. చెప్పుము.

తిల—(పంచాయతీదార్ల దిక్కు మొగంబై)మహాశయులా నే నిదివఱకై దుదినంబులనుండి మాటలాడి మీకు మిక్కిలిశ్ర గించి యుందును. మీరు కడునోపికతో నేఁ జెప్పినదంతయు సావ ముగా వినినందులకు మీకు వందనము లర్పించుట నాప్రథమకృత్య నేను మీయమూల్యమైనకాల మిట్లు వృథ చేయక పోవుదును దేశాభివృద్ధికొఱకు దానియందలియభిమానముచేత నిట్లు చేయ వచ్చినది. ఇట్లు చేసినందులకు నన్ను మన్నింతురుగాక. అభ్యా లేనినేనే వాదించుటచేత నాచెప్పినవిషయములలోఁ బెక్కులో లుండ వచ్చును. నాకేసులో నింతయును దాపక యున్నది యు విస్పష్టముగా విన్నవించియుంటిని. నావ్యాసములు సనాతనాచార బోధించుచున్నవి. కాని నిరంకుశాధికారులకుఁ బ్రజలకును గల టములను జర్చించి వ్రాయఁ బడినవి. ఇదిగో నాచేతిలోగ్రంథము చూపి) ఇందుఁ గీర్తిశేషులైనరావుసాహేబు మాండలిక్ గారికాల సర్వజనైకసభయొక్కయు నీష్టిండియాసంఘముయొక్కయు తీ

గలవు. ఇదిచూచినయెడల నిట్టిచర్చ కలకాలమునుండి జరుగు యున్నదిగాని క్రొత్తదికా దని మీకుఁ దెలియ వచ్చును. రా గసంస్కర్తలయొక్క వాఙ్మయమునుండి కొన్ని విషయములు ముఖమునఁ జదివి యుంటిని. వానికిని నేను వ్రాసినవ్యాసముల నేమియు భేదము లేదు. వీనిలోఁ బ్రభుత్వముమీఁదనిరసనభావము ద్వేషముగానికలిగించుసంగతు లేమియును లేవు. నావ్యాసములందలి ద్దేశములను దేశీయు లెల్లరును జాలకాలమునుండి చెప్పుచునే న్నారు. నేను గోరునది మాదేశపరిపాలనము నిరంకుశాధికారమునఁ ప్రజానుకూలముగా నుండవలయు ననియే. బ్రిటిష్ప్రభుత్వముండ నా? లేదా? యనువిషయమునుగూర్చి నేను జర్చించియుండలేదు. ప్రభుత్వ మేతీరున నుండవలెనో దానింగూర్చి చర్చించియుంటిని. పత్రికలందువలెనే నాపత్రికయందును బాంబులఘోరకృత్యమును ముగా ఖండించియుంటిని. అట్టిఘోరకృత్యమును మేమామోదించి డ లేదు. కాని వానిని ఖండించునప్పుడు దొరతనమువారిఘోరశాస లంగూడఖండించియుంటిని. ఇట్టియరాజకములైనబాంబులు మొద వి దేశమునుండి పాఱఁ దోలవలెనన్నఁ బ్రభుత్వములోఁ బ్రజాను ము లైనరాజ్యాంగసంస్కరణము లావశ్యకము లని చెప్పితిని. ఇట్టి నింగ్లాండుదేశములోఁ బతిత్రిక లనుభవించుస్వాతంత్ర్యము నాకుఁ మీరు చూపవలెను. ఇది చాలముఖ్యమైనవిషయము. ఈపత్రికా ంత్ర్యముకొఱకు నింగ్లాండుదేశములో 1792 వసంవత్సరమునఁ పోరాటము జరిగి తన్మూలమున నాంగ్లేయప్రజ లీస్వాతంత్ర్యము టికి నిర్విఘ్నముగా నిర్భయముగా ననుభవించుచున్నారు. ఇదియు షయమే గావున మీరు సావధానచిత్తులరై జాగరూకతతో రించి తీర్పు చెప్పవలెను. మీకు మహారాష్ట్రభాష తెలియక టచేతఁ గొంతకష్ట మందుఁ గలుగ వచ్చినను గొంతలాభము గలదు!

ఇంగ్లాండుదేశస్థులగుమీరు ఘోరయుద్ధము చేసి ప్రతికాస్వాతంత్ర్య
సంపాదించి యుందుఁ గృతార్థులై యున్నవారు. అందుచేఁ బ్ర
స్వాతంత్ర్యముయొక్క విలువ మాదేశస్థులకన్న మీకెక్కువ
యుండును. అది మీరిప్పుడాచరణలోనికిఁ దేఁ గలరు. నే నిపుడుకోర
మాదేశపరిపాలనములో మాప్రజల కధికార ముండునట్లు మీరు మా
సాయము చేయవలె నని యే. మాకుఁ గష్టదశ వచ్చినది. మీసా
మిప్పుడు మాకు ముఖ్య మైయున్నది. మీ రట్టిసాయము చేయఁ గల
దీని కింతచింతించుచున్నాను గాని నావిషయమై నాకింతయును
లేదు. మాదేశస్థితినిబట్టి నేను వృద్ధుఁడను. నామాట కేమిగాని ము
రాఁ బోవుతరమువారు మీ రిపు డిచ్చినతీర్పు సరియైనదో కా
తెలిసికొనువారై యుందురు. హిందూదేశ ప్రతికాస్వాతంత్ర్యము
జరుగుచున్నయుద్ధచారిత్రములో మీ రిపుడిచ్చినతీర్పు ప్రాముఖ్య
గలిగి యుండును. కావున నిప్పుడెక్కువబాధ్యతమీమీఁద నేయున్న
మీలో నెక్కరైనను ముందునకు వచ్చి నేను చేసినది న్యాయ
చెప్పినచో నది నాకుఁ గొంతసంతృప్తి కలుగును. ఇంగ్లాండుదేశము
బంచాయతీదారు లేకగ్రీవము కానియెడల మరల విచారణము
గును. మాదేశములో నట్లు జరుగదు. జరుగకున్న నట్లుచెప్పుటవ
నా కుత్సాహము గలుగును. మీ రేకగ్రీవముగా నొక్కతీర్మాన
యిచ్చిన సరియే కాని నల్వురమును గలియుద మని మాత్ర మా
చింప వలదు. మీరు నాయుద్దేశములతో నేకీభవింపక పోయినను
రాజద్రోహము చేసినవాఁడను గా నని చెప్పుటకు మీ కధికార
కలదు. నేనును మీరును రాజకీయవిషయములలో భిన్నాభిప్రాయ
గలవారము కావచ్చును. ఇపుడుమీరువిచారించునదియావిషయముకా
వున భేదాభిప్రాయముల ననుసరించి మీరు తీర్పు చెప్పఁ గూడ
ఇంగ్లాండుదేశములో నున్నబ్రిటిష్ప్రజలును, మాదేశములో ను

దొరలును, అనుభవించుస్వాతంత్ర్యము రాజపరిపాలితులైనమా ప్రజలుకూడ ననుభవించుటకు హక్కు గలదో లేదో మీరు విచా రించవలెను. ఇదియే మీ రాలోచింపవలసినముఖ్యవిషయము. నేనన్నం తమంది కనిష్టము నసహ్యము నని నాకుం దెలియును. అట్టిదాని మీరు మీమనస్సులనుండి పాఱఁదోల వలెను. ఉన్నవిషయముల నను సరించి మీరు తీర్పు చెప్పవలెను. ఇందులో నేను స్వాయముగా వాదిం చుటకు ముఖ్యకారణము తిల కనఁగా నెట్టిస్వభావముగలవాఁడో మీకుఁ దెలియుటకేసుఁడీ! నాసంగతి మీ కిపుడువిపులముగా విస్పష్ట ముగాఁ జెప్పి యుంటిని. అం దేమైన దోషమున్న దని తోచిన నే నప రాధి నని మీరు చెప్పవచ్చును. కాని మీ రిందు నాకువ్యతిరేకముగాఁ జెప్పరని దృఢ మైననమ్మకము కలదు. అంతియుఁ గడుజాగ్రత్తతో నాలోచించినపిమ్మట నేను నిరపరాధి నని మీరు చెప్పఁ గలరు. నా కిందు సందేహ మేమియును లేదు. నాస్వవిషయమై మిమ్ముఁ బ్రార్థిం చున దేమియును లేదు. గాని దేశక్షేమాభివృద్ధిం గోరి ప్రజాపక్షమున నున్నవాఁడనై యింతదూరము చెప్పవలసివచ్చినది. దేశవిషయము భగ వద్విషయమువంటి దని మీ రెఱుంగుదురుగాక:—

క. ఎవ్వనిముందు నిల్చి మన కెల్లర మ్రొక్కఁ దినంబునందు మే
మివ్వి యొనర్చినార మని యేర్పడఁ జెప్పఁగ నొప్పి యుండుమో
యెవ్వఁడు సర్వసాక్షి యగు నీశ్వరుఁడో యతఁ డిప్డు ధైర్యముం
నివ్వటిలంగఁ జేసి మిము నిల్పును గావుత ధర్మసంగతిన్. 3

బ్రౌన్ సర్—(గవర్నమెంటు ప్లీడరు) మహానీయులారా! ఈ బాల గంగాధరతిలకునకు న్యాయశాస్త్ర మంతచక్కఁగాఁ దెలియదు. తెలియక చర్వితచర్వణముగాఁ జెప్పినదే పదిసార్లు చెప్పుచుఁ గాల క్షేపము చేసినాఁడు. అందు నిరవసరము లైనసంగతులు పెక్కు లున్నవి. అవి రాజకీయవిషయములం దసందర్భములు. తిలకు వ్రాసిన

వ్రాఁతలు రాజద్రోహశాసనముక్రింద వచ్చునా రావా య
విషయ మొక్కటియే యాలోచింపవలసియున్నది. రాజద్రోహ
యమై యింతకుమున్ను చెప్పినతీర్పులు విచారించినచోఁ దిలకు
తలు పరిపూర్తిగా రాజద్రోహకము లని విస్పష్ట మగుచున్నది. బా
ప్రయోగ మీతఁడు శ్లాఘించినాఁడు. తిలకునడవడిని గోర్టువా ర
రించినచో నరాజకము తప్పక ప్రబలు ననుటకు సందేహము లే
ఈవ్యాసము లన్నియుం జదివినవారికి హిందూదేశప్రభుత్వ మన్యా
ముగ నున్న దన్నమిష చేఁ బ్రభుత్వముపై నిరసనభావమును, ద్రో
మునుఁ గలుగఁ జేయునుద్దేశము కనబడుచున్నది. ఈతిల కిదివ
నొకసారి పదిసంవత్సరములక్రిందట రాజద్రోహపునేరముం జేసి ప
నెనిమిదిమాసములు శిక్షింపఁ బడి యున్నాఁడు. కాఁబట్టి మీ రీత
గూర్చి తగిన ట్లాలోచించి మీయభిప్రాయ మొసంగ వలయు
కోరుచున్నాను. (అని కూరుచుండును.)

దేవారు—(పంచాయతీదార్లంగని) మీ రుభయపక్షవాద
లును విని యున్నారు. ముద్దాయి చెప్పిన ప్రతివిషయమును మీ
జాగ్రత్తగా నాలోచించి యతనినేరముం గూర్చి మీకు సందేహ
గలిగినయెడల నట్లు చెప్పవచ్చును. ముద్దాయి నిర్దోషి యని తో
యెడల నట్టు చెప్పవచ్చును. ముద్దాయీ చట్టమునతిక్రమించి ప్ర
త్వముమీఁద నహంకారము నిరసనభావమును గలుగఁ జేయున
వ్రాసె నని వ్యాసములవలనఁ దోచినయెడల దోషి యని యట్లు చె
వచ్చును. కాని, మీ రందఱు నేకాభిప్రాయమునకు రానియెడల న
యభిప్రాయమును వారు చెప్పవచ్చును. మీ రీన్యాయస్థానమున
గినవిషయములు మాత్రమే మరక సరిగ నాలోచించియు, నతనివ్యా
ములు మీరు జాగ్రత్తగాఁ జదివియు నితరవిషయములను మనస్సున
దుంచుకొనక ప్రవర్తింపవలెను. ఏలుపడిన యెడల నేకగ్రీవము

మీతీర్మాన ముండుట శ్రేయము. మీరాయిచ్చినతీర్పు ననుసరించి నేను న్యాయము చేయవలసియుండును. కాని యీనేరము చాలఘోర మైన దనియు ముఖ్యమైనదనియుఁ జెప్పుచున్నాను. మీ రాలోచించు కొనుఁడు. (అని విశ్రమించును)

పంచాయతీదార్లు—(లోపలికిఁ బోయి మరల వచ్చి కూరు చుందురు)

దేవారు—మీ రందఱు నేకగ్రీవ మైనయభిప్రాయము గలిగి యున్నారా ?

మొదటిపంచా—లేదు. మాలో నేడ్వు రీమూఁడు కేసులలో ముద్దాయీ దోషి యనియుఁ దక్కినయిర్వురు నిర్దోషియనియు నభి ప్రాయపడి యున్నారు.

దేవారు—మీ రందఱు నేకాభిప్రాయమునకు రా నేమాత్ర మైన వీలు గలదా ?

మొదటిపం—ఎంతమాత్రమును వీలు లేదని చెప్పుటకు విచా రించుచున్నాను.

దేవారు—(తిలకుదిక్కు మొగంబై) నేను శిక్ష విధింపకమున్ను నీ వేమైన చెప్పుకొనియెదవా ?

తిల—(ధైర్యముతో)

ఉత్సాహ. చెప్ప దలఁచి యున్న దెల్లఁ జెప్పి యుంటి నిప్పుడీ
చొప్పునన్ మెలంగి వీరు చొప్పు దప్పి చెప్పినన్
జెప్పనిమ్ము దైవ మిట్లు చెప్ప దేను మాత్రి మే
తప్పు లేనివాఁడ ననుచుఁ దవిలి తవిలి చెప్పెదన్. ౮

మఱియు నీభూచక్రంబునం గలసమస్తవ్యక్తులను నడపింపఁ గలుగునట్టిమహాశక్తులు కొన్ని గలవు. అవి వేని నెట్లు త్రిప్పవలయు నన్న వాని నట్లు త్రిప్పఁ గలవు. ఈసర్వమును విచారింపఁగా ;—

శా. స్వేచ్ఛావృత్తిని సంచరించుచును నేనిట్లుంట కన్నన్ సమ
స్వేచ్ఛాసంగతులం ద్యజించి చెఱయందే బాధలన్ బొందు
స్వచ్ఛంబై తగునాదునుద్యమము పెంపొందంగనై యుండు
చిచ్ఛాశక్తి దలంచి యుండు నని లోనెప్పట్ల నూహించెదన్

తే. నేను జెఱసాల నుంటినయేని నాదు
ప్రజలు ప్రజ్ఞాధురీణులై పాటుపడుచు
మాతృదేశము నుద్ధరింపంగ నెంత్రు
కాన భగవంతుఁ డీరీతి గాఁ దలంచె.

ఇదియును నాలాభమునకే వచ్చినది. కాని నష్టమునకు ర్గా లే
ముమ్మాటికిం జెప్పుచున్నాను.

దేవారు—తిలకా! నీకు నే నిపుడు శిక్ష విధించుట నిశ్చయ
ఇట్టిస్థితిలో నిన్నుఁ జూచుటవలన నాకెంతవిచారము గలుగుచున్న
నేను జెప్పఁ జాలను. నీవు గొప్పమేధాశక్తియు, గొప్పసామర్థ్యంబు
గొప్పవశీకరణశక్తియును గలవాఁడవు. నీ తెలివితేటలు దేశక్షేమ
నకై నుపయోగించినయెడలఁ బ్రజలసౌఖ్యము నభివృద్ధి చేయుట
గారణమై యుండునుగదా! పదిసంవత్సరములక్రిందట నీవు నేరము
దోషివై న్యాయమూర్తికరుణాతిరేకంబున నైకముగా శిక్షం బొ
సార్వభౌమురాలియనుగ్రహంబునకుఁ బాత్రుండవై విముక్తుండవై
నీవిపుడు వ్రాసినవ్యాసములు రాజకీయాందోళనమునందు సరియైన
ర్గము లగు నని చెప్పువాఁడు పిచ్చివాఁడు గాని మూర్ఖుఁడు గాని
యుండవలయును. అవి రాజద్రోహముతో నిండినిబిడీకృతంబులై య
యవి. ఘోరకృత్యములను బోధించుచున్నయవి. నరహత్య నామో
చుచున్నయవి. నీచకార్యమైనబాంబుప్రయోగమునీకంగీకారమే కాక
బాంబులుహిందూదేశములోఁగాలుపెట్టుటకుసంతసించుచుంబిలుచు
వచ్చినవాఁడ వైతివి. నీమాతృదేశమున కది యేమో షేలు చే

నీవు తలంచుచున్నావు. నీవ్యాసములు సరియైన వని తలంచువాఁ
డునని తలంపను. ఇన్ని సంవత్సరములు వచ్చినను భ్రభువులందు నీకు
భక్తిబుద్ధి పోయినది కాదు. ఈవ్యాసములు నీవు ప్రతివారము నా
చించి నిర్దోషిణు లైనయిద్దఱాంగ్లేయస్త్రీలు చంపఁబడిన వెనుక పది
దుదినములకు బుద్ధిపూర్వకముగా వ్రాసినవి గాని వేడిమీఁద తొం
రపడి వ్రాసినవి కావు. నీవు దోషి వని నిర్ణయింపఁ బడినయెడల నీ
శిక్ష విధింపవలయునో యని నేను మహాందోళనముతో నాలో
చితిని. ఇప్పుడు నామనస్సులో స్థిరపడుచుకొన్న శిక్ష తేలికగా నున్న
నన్ను నలువురు నాలుగుమాట లనక మానరు. నీవు చేసిన నేరము
నావిధి ననుసరించి నీకు విధించుశిక్షకన్నఁ దక్కువశిక్ష వేయు
నాకు వీలు గలుగ లేదు. నీవంటిస్థితిగతులలో నుండుమనుష్య
నీశిక్ష న్యాయశాస్త్రము ననుసరించి యున్న దని నేఁ దలంచె
ను. ఈనేరమునకు యావజ్జీవద్వీపాంతరవాసశిక్షవిధింప వచ్చును.
నీకు ద్వీపాంతరవాసమా ? కారాగారమా ? యనియాలోచించి
నీవయస్సును బట్టియు నీయితరవిషయములం బట్టియు నాలో
చి దేశములో శాంతి నెలకొల్ప నెంచి నేను బ్రేమించుచుంటి నని
నటించునీదేశమునకు నవలగాఁ గొంత కాల ముండుట క్షేమకరమని
దలంచితిని. 124 యే. చట్టముప్రకారము యావజ్జీవముగాని
తక్కువ కాలముగాని నీకు ద్వీపాంతరవాసశిక్ష విధించుటకు
కధికార మున్నది. కావున నీ కాఱుసంవత్సరములు ద్వీపాంతర
శిక్షయు వేయిరూపాయలు జరిమానాయును విధించుచున్నాను
తత్క్షణమ లేచి పోవును)

రక్షకభటులు—(తిలకుహస్తద్వయంబునకు సంకెలలు వేయు
రు)

తిల—(చేతు లెత్తి మ్రొక్కుచు)

చ. నిరతము లోకసౌఖ్యమును నెమ్మది నెంచుచు నుండునేని నే
బరులకు హాని సేయుటకు భావము సేయనివాఁడ నేని నీ
చరణము నమ్మి నీభజన సల్పుచు నుంటినయేని యోపరా
త్పర! కరుణింపవే భరత వర్షము భవ్యగతిం దలిర్పఁగన్.

రక్షకభటులు—(అంతలోఁ దిలకుని లాగుకొని పోవుచున్నా

ప్రజలు—(వేలకొలఁది కలకలము హెచ్చఁ గోర్టులోఁ
శింతురు)

రక్షకభటులు—చలో చలో జావ్ జావ్ (అని కేకలు
చున్నారు)

సిపాయీలు—(ప్రవేశించి వెడలఁగొట్టు చున్నారు)

కొందఱు—(నేలఁ గూలుచున్నారు.)

జనులు—(చెల్లాచెదర గుచున్నారు. తెర పడుచున్నది.)

ఇతి సప్తమాంకము.

శ్రీరస్తు.

తిలకమహారాజనాటకము.

అష్టమాంకము.

స్థలము పూనాలోఁ దిలకభవనము.

(కపర్దియుఁ గేల్కారును బ్రవేశించుచున్నారు.)

కపర్ది—

అనుజునికన్న నన్నుఁ గడు నర్మిలిఁ జూచుచు నాకుటుంబమున్
దనేదుకుటుంబ మట్లరసి నా కెపుడున్ భుజ మట్టులై జగ
జ్జనుతుఁ డైనవాఁడు తన జన్మము నెవ్వఁడు జన్మభూమికై
తనరఁగఁ జేయునట్టిగుణ ధాముని కిట్లగచాట్లు చెల్లునే. ౧

ల్కార్—క. ఘనకార్య మొనరఁ జేయం
జనుజనునకు నిట్లు గాక సౌఖ్యం బగునే
మనతిలకార్యున కిది నూ
తనమే? యెద్దానికైన దైవము లేదే. ౨

కపర్ది—కేల్కార్! దేవారు పట్టుపట్టి శిక్షించినాఁడు సుమీ!

కేల్కార్—అవును. ఇట్లు చేయవలె నని చేసినదియే. నేఁడుగా
తన్యాయస్థాన మెప్పుడైన రాత్రి పదిగంటలవఱకుం బని చేసినదా?

కపర్ది—అధికారులు నోరుగలవారిని లేవనీరు గదా! కేల్కార్!
రిట్లు మాటిపోయినాఁ డేమి?

కేల్కార్—అది యుద్యోగలక్షణము. ఊడిగము సేయఁ గుది
రిబ్రితు కిట్లే యుండును:—

రుస్వలాభ మారయుచు బానిసవృత్తికిఁ జొచ్చి నిచ్చలున్
రవభంగ మైనఁ దమ గాదిలిదేశము దేశసోదరుల్

ఘోరవిపత్పరంపరలఁ గూలిన నెంచక కించులై యమ
క్రూరగదాహతిం బడఁగఁ గోరి మెలంగుచు నుండు రక్కట

కపర్ది—దేవారు శిక్షించినంతనే యంత గంద్రగోళ మైనదే

కేల్కార్—లోకమాన్యునిపై నభిమానంబుగలప్రజ లెల్ల విచ్చుకత్తులవారు మొత్తుచున్న నెత్తిగిలక చుట్టుముట్టి యుండి తిల బట్టి రనునంతలో నెక్క పెట్ట లోనికి వచ్చిపడిరి. అంతలో సిపాయి వచ్చి వారిపై నేకఘ్నులు ప్రయోగించిరి. కొందఱు మ్రందిరి. కొంద వికలాంగులైరి. కొందఱు చిందువందరైరి. క్రమముగా నవ్వార్త మంతయు నంటుకొనినది. లోకబాంధవుఁ డైనతిలకునిబంధించుట బొంబాయిపౌరు లెల్లరును డిల్లపడియును, దల్లడిల్లియును, నేలం యును, బెల్లుమూర్ఛిల్లియును గొల్లు మని రోదనంబు చేసియును, రులకుం దిగియును నల్లకల్లోలంబు గావించిరి. వర్తకు లంగడు మూసిరి. లక్షలకొలఁది పాటకపుజనులు తమతమపనులం బరిత్యజించి ఇట్లు పురం బంతయు నారుసంవత్సరములశిక్షకుఁ జాలున ట్లాఱుది బులు నమ్మె కట్టి బెట్టువగచియున్నారు.

కపర్ది—రక్షకభటులు తిలకు నెటకుఁ గొనిపోయిరో ?

కేల్కార్—ఆరాత్రి యెవరికంటంబడకుండ సముద్రమధ్య దోకనావలోఁ బెట్టి మరునాఁ డమహదాబాదుజైలునకుం గొనిపో యటనుండి మాండలీకోటలోనిచెఱసాలకుం బుచ్చిరని వినియున్నా

(తెరలో శబ్దము ఆకర్ణించి) పుత్రికాసమేతయై లోకమాతయ సత్యభామాబాయి యిల్లే వచ్చుచున్నది. వచ్చిన నెట్లు ప్రసంగి వచ్చునో ? (అంత సత్యభామాబాయి ప్రవేశించుచున్నది)

ఇద్దఱు—(లేచి నమస్కరించుచున్నారు.)

సత్య—(ఆశీర్వదించుచున్నది.)

అందఱు—(ఆసీను లగుచున్నారు.)

సత్య—అన్నలారా! మీరు ముమ్మాపురమ్మునుండి వచ్చి నారు. మనమహారాజుపై వచ్చినయభియోగ మే మైనది ?

క. న్యాయాన్యాయవిచారము
చేయఁగ మది నెంతు రేని ౹ సిద్ధము మనకుఁ
శ్రేయ మగు నట్టు లెన్నఁడు
జేయరు వా రడుగ నేల ? ౹ చెప్పఁగ నేలా. ౪

కేల్కార్—అమ్మా ! సర్వజ్ఞురాలికిం జెప్ప నేల ? అయినం జద నాకర్ణింపుము.

అభియోగం బిది యిట్టివాఁతవలనన్ ౹ బ్రాప్తించె నం చొక్కఁడున్ ప్రభుపక్షంబున సాక్ష్య మీఁడు పరివర్తం బొప్పి లే దంచుఁ ద ద్విభువుల్ సెప్పిరి పాణంబు లేద్వ రచటం ౹ బంచాయతీదార్లు త ద్విభృతుల్ నేరముమోపిరందుపయి దేవా రజ్ఞుఁ డయ్యెం జుమీ.

తే. అకట యే మందు నోతల్లి ౹ యాఱువత్స
రములు తిలకుండు మాతృదే ౹ శమును విడిచి
మాండలీకోటలోఁ జెఱ ౹ నుండు నట్లు
శిక్ష విధియించి పంచె నా ౹ చెనఁటి ప్రభువు. ౫

సత్య—(ఇంచుక మూర్ఛిల్లి తెలిసి)

అకటా! యే మని చెప్పుదాన జగదేకారాధ్యుఁ డై నట్టిమా మకనాథుం డొక చక్రవర్తి యయి స ౹ న్మానార్హుఁ డై యొప్పియుం డకు నేవాఁడు సుఖంబు నానెఱుఁగ కుం డెన్ మాండలీకోటలోఁ గ్రికచాగారమునందు నుండఁ గలఁడై ౹ గాసింబడం గల్గెనే. ౬

ము. అతఁడు పుట్టినదాదికష్టము ౹ లందె గాని సుఖంబునా
మతి నెఱుంగఁడు దేశసేవకు ౹ మానముఁ మఱి ప్రాణముఁ

ధృతిఁ దలంచుచు దార వోసిన ఁ ధీరుఁ డాభగవాను
వితగ బాధలఁ బెట్టుచుండిరి ఁ వీర లెప్పటి కప్పుడే.

కపర్ది—క. తల్లీ! చింతింపకు మే
నెల్లియ లండన్ పురమున ఁ కేగి ఋ దెల్లన్
దెల్లముగఁ జేసి దొరలకు
నెల్లవిధంబులను దెత్తు ఁ నిదె నీభర్తన్.

నీ విట్లు పరిదేవనంబు సేయకుము దేశసేవాపరు లెట్టి
ట్టుల నైనం బాలుపడ వలసి వచ్చును గదా!

సత్య—(ధైర్యముతో) నాప్రాణవల్లభున కెల్లపుడును సు
లేక పోయెం గదా యని యి ట్లనుకొంటిని గాని పరిదేవనంబు
చుంటినా?

క. ధైర్యహిమాద్రి యనం దగు
శౌర్యోజ్వలమూర్తి కేను ఁ సహధర్మిణి నై
ధైర్యము చెడఁ బరిదేవన
మార్యా! పొనరించుదాన ఁ నా? తలపోయన్.

కపర్ది—నాపడిన ప్రమాదంబునకు సైపఁ బ్రార్థించుచున్న
వినుము. :—

తే. లోకమాన్యునిమైగాలి ఁ సోఁకినట్టి
యెట్టివారికి ధైర్యంబు ఁ పుట్టు ననిన
నీవు సహధర్మచారిణి ఁ వెట్లు నీకు
మనమున్ బేలతన మబ్బు ఁ మాత! చెపుమ.

సత్య—ఆర్యా! వినుము

చ. మనమున దేశభక్తి గల ఁ మానిసిరైతు తనజీవితంబు
జనులకు నప్పనంబనుచు ఁ సంతతసేవ యొనర్చుధార్మి

డనిశము నట్టికార్యముల యందు మెలంగక యుండనిట్టువ
చ్చె నేయని చింత కాని పెరచింత యొకింతయు లేదునామదిఁ.

ర్—తే. ధరఁ బరోపకారార్థ మి దం శరీర
మనెడునార్యోక్తి మెఱిఁగిన ఘనుఁ డతండు
బందెఁ బడియున్న నెం దున్నఁ బ్రదికినంత
కాలమును నిల్చును బరోప కారమంద. ౧౩

సత్య—అన్నలారా!

ఆ. నామనోహరుండు నాజీవితేశుండు
బందె నున్నఁ గాసి డిందువడఁడు
వానిలోనియాత్మ వచ్చి నిచ్చలు దేశ
సేవఁ జేయుచుండుఁ జేవ మెఱసి. ౧౪

తే. తనదుజీవిత మంతయు ననుదినంబు
దేశసేవ కొసంగిన ధీవరేణ్యుఁ
డార్యజనగణ్యునకు నేను భార్య నగుట
పూర్వపుణ్యఫలం బని పొంగుచుంటి. ౧౫

మఱియు నాకర్ణింపుఁడు. ఎట్టిసంకటసమయంబులందును ధైర్యం
డ సీయక దేశసేవాపరుం డయినపతికి హితంబు గాఁ దోడ్పడం
సతియే సతి గాని కొంద మన్న నమ్మద మనునది సతి కాదు.
డీదేశంబునం గలసతిపతులెల్లరుం గూడి రాజకీయాందోళనంబు
ఁ గలిగి రేని దాస్యంబునుండి విముక్తులై స్వారాజ్యంబు వోని
జ్యంబు నొంది సంతతసుఖంబునం బొందఁ గలుగుదు రనుటకు సంశ
లేదు. కానిండు కాలం బెట్లుండునో చూచుచుండుఁడు. నే నిదె
నిపూజాసమయం బగుదెంచుచున్నయది. గావునం బోయి వచ్చెద
రొుసంగుఁడు. (నిష్క్రమించుచున్నది)

కపర్ది—మనకునుం జాలినంతపని యున్నది కావునఁబోపుదము రమ్ము. (లేచి నడచుచున్నారు.) అపటీక్షేపంబున బ్రిహ్మదేశంబునందలిమాండలీకోటలోని కారాగారమునకుంబోపుమార్గ మగపడుచున్నది.

కేల్కార్—(తిలకుం దలంచుకొని) హా! హా! మహారాజ!

సీ. కాలుసేతులు చాల క్రీలిపోఁ జేసెను,
సంకెలలా నీకు సదమలాత్మ!
బొమ్మ బద్దలుచేసి దిమ్మఁ దిఱుగఁ జేయు,
మెడబిళ్లలా? నీకు మృదులహృదయ!
కఱకుఱంపము లట్లు చుఱు కెక్కి తాపాను,
పుఱిగుడ్డలా? నీకుఁ బుణ్యమూర్తి!
వంగినఁ గూర్చున్న నంగముల్ చితికించు,
లాటీలయా? నీకు లలితచరిత!
తే. విధివిరామము లేక యొ వ్వేళ గొదల
సీనమూఁడిగమా? నీకు మానవేంద్ర!
చూడఁ గడునేవ గలిగించు చోడిపిండి
యంబలా? నీకుఁ బృథివీసు రాగ్రగణ్య! ౧౬

(అంతలోఁ జెఱసాలయు, నందు మలినవస్త్రధారి యగుతిలకుండును నినుపకట్ఱలలో నుండి కనుపించుచున్నాఁడు)

ఇద్దఱు—(చూచి దుఃఖించుచున్నారు)

కపర్ది—క. శూరుఁడవుర ధీరుఁడవుర
వీరుఁడవుర సర్వలోక విఖ్యాతమహో
దారుఁడవుర వారిధిగం
భీరుఁడవుర నీకు నిట్లు వెలసెనె తండ్రీ! ౧౭

తిల—(లోపలినుండి) మిత్రులారా! రండు. చింతింపకుఁడు

మ. చెరసాలల్ సురసాలమందిరములే చేగాళ్ల కౌసంకెలల్
వరనిష్ఠం గొనుయోగబంధములు సంపత్యాగముల్ సర్వసం
గరతి స్వీకృతు లిందు నాశిగము లే డ్కం జేయునారాధనం
బరుదారం గొనుచోఁడియుంబ లమృతం బౌఁజు వ్యోమాంబోట్లకున్.

విద్వాంసులైన మీరిట్లెఱింగి నన్నూఱార్పవలయును గాని మీరే యిట్లు చింతించుట మేర గాదు వినుండు :—

క. కలిమియు లేమియు సుఖముం
బలుదుఃఖము గలుగుచుండుఁ బ్రాక్తనకర్మం
బులకలిమి దాన నుబ్బరు
వలవంతం బొందఁ బోరు పండితవర్యుల్. ౧౯

ఇదినాకు సంతోషకాలము గాని దుఃఖకాలము కాదు. నాయీకారాగారాధివాసమువలన నామాతృదేశము మఱింత పట్టుదలఁ గలిగి పని చేయుచుండును గాని బెంకువోయి యుండదు. దానం జేసి నాయుద్యమంబు సఫలం బగు ననియే నానమ్మకము :—

తే. ధరణి నుత్సాహమును బట్టు దలయుఁ గలుగఁ
బ్రజకు నొకశక్తి యుదయించి వఱలుచుండు
దానఁ బరతంత్రుడైన స్వతంత్రుఁ డగుచు
జనుఁడు భాగ్యోదయంబునఁ దనరుచుండు. ౨౦

మఱియు నోమిత్రులారా! నా కీకారాగారము పరమోత్తమగ్రంథరచనకు సహకారియై పరమోపకార మొనర్చినది గాని కష్టములకుం గా లేదు. కావున నాకై మీరు చింతింపకుఁడు. మీక్షేమాదికం బెట్టులున్నదియో? మనదేశం బెట్టులున్నదియో? యేమి జరుగుచున్నదియో? తెలియఁ జెప్పుఁడు.

ఇద్దఱు—(దుఃఖించుచున్నారు)

తిలకు—(దీనవదనుండై) ఏమి యిట్లు దుఃఖించుచున్నారు? మనదేశంబున జాతీయవాద మంతరించి పోయెనా యేమి?

క. పట్టినపట్టుఁ విడువక
దిట్టతనంబునను బ్రజలు దేశమునందుఁ .
మట్టుపడి యున్నఁ గోర్కులు
నెట్టన నెఱవేఱు ననుచు నేఁ దలఁతు నయో. ౨౧

కపర్ది—(దుఃఖం బడంచుకొని) నీకు శిక్ష విధించిన వెనుక నేను సీమాంతరంబునకుం బోయి పార్లమెంటులో నీయభియోగం బెల్ల విమర్శింపించి వచ్చితిని.

తిల—అయ్యో! యెంతశ్రమపడితివి! అది యే మైనది? ఏ మైనదో నాకుఁ దెలియును గాని నీవే చెప్పుము.

కపర్ది—అట్లే జరిగినది. దాని కేమిగాని—(కంట నీరు పెట్టుకొనుచున్నాఁడు)

తిల—తెలిసియున్న విషయమున కింతచింత యేమిటికి?

కేల్కార్—(కన్ను లొత్తుకొనుచు)

ఉ. చెప్పఁగ నోరు రా దెటులు చెప్పెద నాగురువర్యుతోడ నేఁ
జెప్పక యూర కుందు నన జడ్డతనం బగుదెంచుఁ గావునన్
జెప్పెద గుండెతాళుగను జేసికొనం గలయట్టివాఁడ నై
యిప్పుడు లోకమాన్యుసతి యేగె దివంబున కంచు నక్కటా.

తిల—(ఇంచుక విచారించుచు)

ఆ. మేనినీడవోలె మెలఁగుచు నాతోడ
నెల్లపనులయందు నేక మగుచు
నాకుఁ గాఁగ నైన నలినాక్షి ననుఁ బాసి
స్వర్గధామమునకుఁ జనియె నకట. ౨౩

ఉ. పుట్టినవారిలోన మును మున్న వచింపఁగ నై మహోన్నతిం
బట్టపరీక్షఁ దేటినకు మారుఁడు వోయినఁ గూఁద కెప్డు నా
కెట్టిస్వదేశకార్యముల కేని సహాయము చేయుచుండునా
పట్టపుదేవి తా నొడలు వ్రాయుట కెంత విచార మయ్యెడిన్. ౨౮

(అంతలో ధైర్యముం దెచ్చుకొని) అక్కటకటా! గీతారహస్య గ్రంథకర్త నగునే నిట్లు మాదప్రిజ్ఞుండ నై కుఁదువానిచందంబున నైతి. ఇది నాజన్మంబున కపూర్వంబు సుఁడీ!

కపర్ది—అర్ధాంగివిషయ మిట్లుండుట సర్వసామాన్యముగదా! సర్వజ్ఞుండ వైననీవును నీయర్ధాంగియు నట్లు కారు. మీయిరువుర ధైర్యమును మిహికాహార్యముకన్న మిన్న. హాహా! సతీపతు లన్న మీరును పార్వతీపరమేశ్వరులును గదా! గీతారహస్యగ్రంథకర్త నంటివి. అట్లయిన నీవు శ్రీకృష్ణభగవానుఁడవును నీదేవి సత్యభామయునా?

తిలకు—(గ్రంథముం జూపి) ఇదిగో గీతారహస్యగ్రంథము! దీని నిం దుండి యే వ్రాసితిని.

కపర్ది—దీనివిశేష మేమి? గీత లన భగవద్గీతలే కదా?

తిల—అవును. వానిలోనిరహస్య మిట్టిదని వెల్లడించునీగ్రంథమునకు గీతారహస్య మని పేరు.

కపర్ది—ఆరహస్య మెట్టిది?

తిల—చెప్పెద వినుండు. నాకుఁ బదియాఱుసంవత్సరముల యీడు వచ్చినప్పుడు మాతండ్రిగా రంతిమావస్థయం దుండి భగవద్గీతలు చదివి తమకు వినిపింపు మని నా కాజ్ఞ యిచ్చిరి. అప్పుడు నేను వారు చెప్పినచొప్పునఁ జేసితిని. దానంజేసి నాకు గీతాశాస్త్రమందుఁ బరిచయము కలిగినది. కాని దాని భావార్థములు పరిపూర్ణముగాఁ దెలిసికొనుశక్తి లేక పోయినది. గీతలయందు మతసంబంధ మైనట్టియు వేదాంతసంబంధ మైనట్టియు మహావిషయ మున్న దనియు దానిఁ

దెలిసి కొనుటకుఁ బ్రపంచసంబాధము వదలుకోవలె ననియుఁ బెద్దలు చెప్పుచుండు మాటలు చిన్ననాఁటనే విని యున్నాఁడను. ప్రపంచసంబంధము వదలుకొన్నఁ గాని భగవద్గీతలు తెలియవా యని సందేహము మాత్రము నాకుఁ గలిగి యున్నది. పిదప సంస్కృతభాషయు నింగ్లీషుభాషయు నభ్యసించి గీతలపై నున్నసంస్కృతభాష్యములును ఇంగ్లీషునందును మహారాష్ట్రమునందును గలవివేచనములును జదివినాఁడను. త్రిమతస్థులును వారివారిమతానుసారముగా సిద్ధాంతీకరించి వ్యాఖ్యానములు చేసిరి. ఈసిద్ధాంతము లేవియు మనస్సునం బెట్టుకొనక గీత లేసందర్భమునఁ జెప్పఁబడినవో యనునంశము మాత్రము మఱవక చదివినయెడలఁ గర్మయోగమే యందుఁ బ్రబలమై యుండినట్లు తోఁపక మానదు. అర్జునుఁ డనిలో నాత్మీయులఁ జంపుటకు సంశయించునప్డు వానిజంకు వాపుటకు శ్రీకృష్ణుఁ డీభగవద్గీతల నుపదేశించి యున్నాఁడు. దీనిలో భగవంతునియుద్దేశ మిది యొక్కటియే కాని మఱియొకటి కాదు. ఇందు భక్తిజ్ఞానయోగములు కర్మయోగమునకంగములై యున్నయవి. భక్తిజ్ఞానములు కలవాఁడు సైతము ప్రపంచముతో సంబంధము గలిగి పని చేయవలెనని స్పష్టపడుచున్నది. కావున నెల్లవారును ఫలాపేక్ష లేక విధి ననుసరించి కర్మను చేయవలయునిదియే భగవద్గీతలలోనిముఖ్యార్థము. ఇదియే రహస్యము.

కపర్ది — హాహా! నీపాండిత్యప్రభావమఖిలలోకసంస్తవనీయము గదా! లోకమాన్యా! నీగీతారహస్యమువలన శ్రీకృష్ణభగవానుఁడు నీవై పుట్టి గీతార్థమును వెల్లడించె ననుట కింతైన సందియము కలదా?

తిల — మీరు వచ్చి కొన్నిదినంబు లైనది. మనవా రెల్లమీకై నెదురు సూచుచుందురు. కావున మీరు పోయి నే నిట సుఖంబుంటి

నియు నింతలోన వచ్చి దేశసేవయందు మీకుఁ దోడ్పడిమెద ననియు
ల్ల వారికిం దెలియఁ జెప్పుడు. మీరు మాత్రము స్వరాజ్యాది
సమస్యల నేమర కుండుఁ డిదియే నాప్రార్థనంబు.

కేల్కార్ — రామచంద్రశ్రీధరులతో నేమి చెప్పుమనియాజ్ఞ?

తిల — ఉ. తల్లిఋణంబుఁ దీర్చితిరి ॥ తండ్రిఋణం బిఁక దీర్చి లోకముం
దెల్లెడ మంచివా రనఁగ ॥ నెంతయుఁ బేర్మికి నెక్కి వంశముం
దల్లినిఁ దండ్రినిం దలఁచి ॥ తద్విధముం గొనిదేశభక్తులై
చల్లనిచిత్తముం గలిగి ॥ సంతతముం బొలుపొందుచుండుఁడీ.॥౨౫॥

అని చెప్పుము. మఱియు నాబంధుమిత్రవర్గంబుతో:—

మ. నిజదేశంబునయందు భక్తి గలరై ॥ నిచ్చల్ పరిజాక్షేమమున్
ఋజుమార్గంబునఁ గోరుచున్ మది లస ॥ ద్రీతిన్ స్వరాజ్యంబునొం
ద జపం బెప్పుడు మానకుండి ధరణి ॥ దాస్యంబు వారిఁ జేయుచున్
సుజనత్వంబునఁ గాలముం గడపుఁ డం ॥ చుం జెప్పి యొప్పింపుమా.

ఇద్దఱు — మహాత్మా!! మాకు నాజ్ఞ యొసంగుము. పోయి
వచ్చెదము.

తిల — సరే! పోయిరండు. దేశభక్తి నేమరకుండుఁడు.

ఇద్దఱు — చిత్తము. (నిష్క్రమించుచున్నారు.)

తెర పడుచున్నది.

ఇది యష్టమాంకము.

శ్రీరస్తు.

తిలకమహారాజనాటకము.

నవమాంకము.

స్థలము—పూనాలో నొక అచ్చుసావడి

(రాముఁడు కృష్ణుఁడు నను యిద్దఱు మహారాష్ట్రులు ప్రవేశింతురు.)

రా—షష్టిపూర్త్యుత్సవమంటే సామాన్య మనుకొంటి నబ్బా యెంత లం తున్నది! ఈనాఁడు తిలకు నింట వేదపారాయణము, సూర్యనమస్కారములు, నవగ్రహశాంతులు, రుద్రాభిషేకములు, హోమములు, దానములు, ధర్మములు, బ్రాహ్మణసమారాధనమును మహోన్నతముగా జరిగినవి సుమీ!

కృ—తిలకమహాశయుండు పూర్వాచారపరాయణుండు. అతనికిఁ బ్రజానురాగము నత్యధికమే.

రా—అపు నతం డీనడుమ మాండలీకోటనుండి వచ్చినప్పుడు మహారాష్ట్రు లెల్లరును బోయినతండ్రి మరల బ్రతికివచ్చినప్పు డతని బిడ్డ లెట్లు సంతోషింతురో యట్లు సంతోషించిరి.

కృ—అతండీ నడుమ జర్మనీదేశ వేదాంతులతోఁ బ్రసంగింప బోవు ననుకొంటిమి. పోలేదేమి?

రా—అయిరోపా మహాసంగ్రామ మంతరాయము గల్గించినది.

కృ—ఆసంగ్రామ మతనికి సంతోషదాయకమా?

రామ—కాదు కాదు. తిలకమహారా జెప్పుడును రాజద్రోహి కాఁడు. తానీసందర్భముం బురస్కరించుకొని మహాసభలు చేసి మనప్రభుత్వమువారికి వారనియిక్కట్టు వచ్చినది. వారికి మీ ల్లరును సాయముచేయ వలయు నని బోధించి ప్రజలం బుఱికొల్పి యున్నాఁడు. రాజద్రోహి యిట్లు చేయునా?

కృ—అతఁడు కార్యవాది గాని ఖడ్గవాది కాఁడు. సూర
తులోఁ జీలిపోయిన దేశీయమహాసభను మరల లక్ష్మణపురిలో సమా
వేశముచేసి మితవాదులను జాతీయవాదులను గలియఁ గూర్చినాఁడు.
లక్ష్మణపురియం దగుదేశీయసభ కాతఁడు పోయినప్పు డెల్లరు నాద
రం బెట్టుకొని పూజించిరి. ధూమశకటముం దిగినతోడనే. వేలకొలఁది
దేశీయనాయకులు వచ్చి యుత్సవముతోఁ దోడ్కొని పోయిరి.

తే. గీ. సూరతుమహాసభకు నధికారి యయిన
రసవిహారఘోషమ్మహారాజ తిలకుఁ
గ్రుచ్చి కౌఁగిటఁ గదియించి మెచ్చి గార
వించె నఁట ! లక్ష్మణపురిలో వింటె కృష్ణ ! ౧

కృష్ణ—వింటి నతం డీనడుమ స్వరాజ్యసమితి నొకదానిం
స్థాపించి. మహారాష్ట్రదేశ మంతయుం దిరిగి మహోపన్యాసములు
చేసినాఁడు. అతనియందుఁ బ్రజల కెంతవిశ్వాసమో చూడుము. నేఁడు
తమభక్తివిశ్వాసములను వెల్లడించుకొనుటకే యీషష్టిపూర్త్యుత్సవ
మును బ్రకటించినారు సుమీ.

రా—ప్రజల కంతవిశ్వాసమునకుఁ గారణ మేమి ?

కృ—అతఁడు దేశాభివృద్ధికై ముప్పదిసంవత్సరములనుండి తన
జీవితమును ధారవోసి యున్నాఁడు. అతనిప్రభావము వినుము—

సీ. వేదశాస్త్రంబులవిధ మెల్లఁ దెలియంగఁ,
జదివినవిద్యావిశారదుండు
జ్యోతిషరూపంబు ఖ్యాతిమై నేర్చి మ,
హాగణకుం డగునట్టి మేటి
పట్టపరీక్షలోఁ బ్రజ్ఞఁ గైకొని న్యాయ,
శాస్త్రవిద్వర్యుఁడై చనినసూరి

లోకవిఖ్యాతమై కేసరాకొనఁగ మరాటి,
యను గేసరియు నిల్పి కేతనరుఘనుఁడు
తే. గీ. సుగుణముల ప్రోవు విద్దెలకెసుద్దితావు
బుద్ధిని బృహస్పతికి సాటి కేపుణ్యచరితుఁ
డనృత మెఱుఁగఁడు సత్ప్రవర్తనము గలఁడు
దేశభక్తాగ్రిసరుఁ డల్లకేశవరుండు.

రా—నేఁడు తిలకభవన మెంతో సందడిగా నున్నది సుమీ!

కృ—భోజనార్థమువచ్చిన బ్రాహ్మణులుగాక ప్రేక్షకులైవచ్చిన వా రెనిమిదివేలు. అందు బెల్వీ, పటవర్ధన్, మాన్ మోహన్ దాస్ రాంజీ, డాజీయబాజీఖరే, దేశముఖు, దేశాయి, ప్రభృతు లగుప్రముఖు లనేకులు చేరి యుండిరి.

రామ—నేఁడు సభ యెన్నిగంటలకు సమావేశమగును?

కృ—సాయంతన మైదుగంటలకు సమావేశమగును.

రా—ఇది మహారాజపట్టాభిషేకముం బోలి యున్నది. మనము కూడ నమ్మహోత్సవముఁ జూడఁ బోవుదము రమ్ము.

ఇద్దఱు—(నిష్క్రమించుచున్నారు.) ఇది విష్కంభము.

(అపటీక్షేపంబున సభాస్థలంబునఁ గ్రిక్కిరిసి వేలకొలదిజనులు కనఁబడుచున్నారు.)

(బాలభటులు దండహస్తులై బారులు తీఱి నిలువఁ బడుచున్నారు.)

దేశాయి—మహాశయులార! నేఁ డీసభకు డాక్టరుపటవర్ధన్ గారగ్రాసనాధిపత్యము వహించుటకుఁ గోరుచున్నాను.

దేశపాండ్య—నేను దేశాయిగారికోరికను బలపఱచుచున్నాను.

పటవర్ధన్—(అగ్రాసనాసీనుఁడగుచున్నాఁడు కరతాళధ్వనులగును.)

(అంత బాలభటులు వరుసలుతీరి ముందు వాద్యములతో నడచుచుండఁ గేల్కారును, గపర్దియుఁ జేయూఁత యొసంగఁ జందనపుష్పమాల్యాద్యలంకారాలంకృతుఁడగుతిలకమహారాజు ప్రవేశపెట్టఁబడుచున్నాఁడు.)

అందఱు—(లేచి జయజయశబ్దములు కరతాళధ్వనులు చేయుచున్నారు.)

పటవర్ధన్—(లేచి చేయూఁత యిచ్చి తోడితెచ్చి తనచెంత నలంకరింపఁ బడిన యున్నతాసనంబునఁ దిలకుం గూరుచుండఁబెట్టుచున్నాఁడు)

అందఱు—(ఆసీను లగుచున్నారు.)

పటవర్ధన్—సభాసదులారా! నేఁడు లోకమాన్యుని షష్టిపూర్త్యుత్సవమునకై మన మిటఁ గలిసికొంటిమి. ఈదినము హిందూదేశమునకంతకును బర్వదినము. "ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అని చెప్పినట్లు ధర్మవిప్లవ మయినపుడు భగవానుఁ డీభారతమున నవతరించు నని మన మెఱుంగుదుముగదా! ఇప్పుడు మన దేశము మిక్కిలి దీనదశయందున్నది. తన్నివారణార్థము మనతిలకమహాశయుండు భగవదంశసంభూతుఁడై పుట్టియున్నాఁ డనుట నిర్వివాదాంశము. ఇది మనయదృష్టము. మనభాగ్యము. మనపుణ్యము. ఈవిషయమై మనహిందూదేశస్థులందఱును గర్వపడవలసినవారై యున్నారు. ఈలోకమాన్యుఁడు వేదవేదాంగవేత్త. వేదాంతవిజ్ఞుఁడు. ఇతనివాఙ్మయము ప్రజలమదుల నాటుకొనున ట్లుండును. ఈతనిభూతదయ చెప్పశక్యము కాదు. మహారాష్ట్రభాషలో నింతప్రామాణికుఁ డెవ్వఁడుం గానరాడు. ఇతఁడు భగవదంశము గలవాఁడుగనుకనే ప్రజల నాకర్షించుశక్తి గలవాఁడై యున్నాఁడు. ఇట్టిమహామహుఁడు పుట్టుటం జేసి రాజ్యాంగవిషయమున నవీనోద్యమము పుట్టి పెరుగుచున్నది. స్వార్థత్యాగి యగునీతని యందు దేశాభిమానము మూర్తీభవించి యున్నది. ఇట్టిమహాప్రభువు

నకు షష్టిపూర్త్యుత్సవము చేయుట మనకే కా దీలోకమున కెల్ల సంతోషకరము మన మీలోకమాన్యునియెడఁ గృతజ్ఞులమై యుండుట మనకృత్యములలో మొదటికృత్యము.

మ. భగవంతుం డితను లోకమాన్యుఁ డనన్ బ్రఖ్యాతినిం గాంచి యీ
జగతిన్ ధర్మపరాయణుం డయిన ప్రాజ్ఞావంతుఁ డీతండు మెం
డగుసౌఖ్యంబున మాతృదేశ మొసఁగన్ బ్రారంభముం జేయుచున్
దగి పెక్కేండ్లు మనంగఁ జేయుట కెదన్ బ్రార్థింతు సర్వేశ్వరున్.

కేల్కార్—(లేచి) ఓహో ధన్యులార! లోకమాన్యులకు షష్టిపూర్త్యుత్సవము గావించుట కీనడుమ కొన్నిదినములక్రిందటనే కొందఱు మిత్రు లాలోచించి యిట్లు నిశ్చయించిరి. ఈస్వల్పకాలములో నిప్పటి కొకలక్షరూప్యములు సమకూడినవి. వ్యవధి యున్నచో మఱికొన్నిలక్షలు సమకూడి యుండును. ఇవి గాక దివ్యభూషణంబులు, దివ్యాంబరంబులు, దివ్యరత్నాంగుళీయకంబులును గొన్ని చేకూరినవి. ఇదిప్రజానాయకుం డైనతిలకమహాశయునియందుఁ బ్రజలకుఁ గలభక్తివిశ్వాసముల వెల్లడించుచున్నది.(కొన్నియినుపపెట్టెలు తెప్పించి చూపి) ఇది గాదు. దీనిమించినద్రవ్య మైన మనలోకమాన్యుఁడు స్వార్థమునిమిత్తము గొన నిచ్చగింపఁడు. కాని యీసమర్పించుట మన ప్రపత్తినిఁ దెలియఁ జేయక మానదు.

తే. గీ. ఇలను గొండంతదేవర కెవఁడు గాని
మేటియంతపత్తిరిఁ బెట్టి మిడుకఁ గలఁడె
కలిగ నేనియు సర్వలోకమును జేయు
వానిదే గాక మఱియొక్కని వాని దగునె. ౪

బెల్వీ—(విజ్ఞాపనపత్రముం బుచ్చుకొని) లోకమాన్య! మహారాష్ట్రదేశమండలివిూమిత్రకోటిలో నల్పసంఖ్యాకులమైన మే మిచ్చట షష్టిపూర్త్యుత్సవసమయంబున నేడు మాసంతోషమును వెలిబుచ్చు

ట్టకై వచ్చి యున్నారము. ఈయుత్సాహసమయమున మిమ్ముఁ గని మీకు వందనములు చేయుటకు మా కపరిమితానంద మగుచున్నది. మహారాష్ట్రదేశచరిత్రయందుఁ గడచినముప్పదిసంవత్సరముల కాలము ముఖ్యమైనది. ఆ కాలమం దింతింత యన రానిదేశసేవ మీరు చేసి యున్నారు. న్యాయశాస్త్రాద్యున్నతపరీక్షలం దుత్తీర్ణులయ్యు నుద్యోగపదంబునం గాలువెట్ట నెంచక దేశసేవకై మీజీవితమును వినియోగించినారు. సకలజగదేకసంస్తవనీయమైనమీగుణసంపత్తియు సమస్తలోకమార్గదర్శకం బగుమీ న్యాయప్రవర్తనంబును, అనన్యసాధ్యమైనమీస్వార్థత్యాగంబును, మిహికాహార్యసదృశంబైన మీధైర్యంబును, మఱియు, ననంతంబులైనమీయుత్తమగుణంబులును ప్రకటింపంబడుటం జేసి మీ రెల్లప్రజలకును ప్రజానాయకులకును నాదర్శకులైతిరి. దేశసేవావ్రతదీక్షం బూనుట చాలకష్టతరమైనకార్యము. మీ కిందువలనఁ గలిగిన యిక్కట్టులు జ్ఞప్తికిఁ దెచ్చుకొన్నంతమాత్రముననే యెట్టివారిమనంబునకును గల్లోలము పుట్టకమానదు. మహావిద్వాంసు లగుమీ రెవ్వరికినిఁ గలుగఁ బోనిబాధలలోఁ గలిగియుండినవారు. అట్టిమీ యఱువదియొక్కటవజన్మదినోత్సవము చూచు భాగ్యమాభగవంతుఁడు మాకుఁ గలిగించి మహోపకారము చేసియున్నాఁడు. ఆషడ్గుణైశ్వర్యసంపన్నుండైనభగవంతుఁడు దేశీయుల కెల్లకాలము నిట్లు సేవ చేయుచుండునట్లు మీకు దేహదార్ఢ్యమును జిరజీవితంబును గలుగఁ జేయుఁ గాక యని ప్రార్థించుచున్నారము.

ఈసమయమునందు రిక్తహస్తములతో మాయుత్సాహమును వెలిబుచ్చుటకు మాచిత్తంబు లంగీకరింపవు. మీరు మీజీవితకాలమంతయు స్వార్థపరిత్యాగము చేసి దేశసేవ చేసినందులకుఁ దగినపారితోషిక మొసంగుటకు మాకుఁ గా దెవ్వరికిని శక్యంబు గాదు. అట్టి పారితోషికమును లేదు. కావునఁ జందుచిన కొంకనూలుపోగను

నట్లీయలంతిపారితోషికము, ఈవిజ్ఞాపనపత్రముతోఁ గూడ మీకు సమర్పించుచు దీనిం దయాపూర్వకముగా స్వీకరింపుఁ డని హృదయపూర్వకముగాఁ బ్రార్థించుచున్నారము. మీవంటిదేశసేవాపరాయణులు స్వలాభాపేక్ష లేనివా రగుటచే వారిఋణము తీర్చుకొనుట దేశీయులకుఁ గష్టతరము. కాని ప్రతిదేశమందును బ్రజలు విశ్వాసఘాతుకులు గాక యట్టిమీఋణముఁ దీర్చుటకుం బ్రయత్నింపవలయును. అట్లుచేయుట వారికి విధియై యున్నది. ఆచేయుట మీకొఱకుఁ గాకున్నను మహారాష్ట్ర మట్టినిందనుండి తొలంగుకొఱకుఁ గాను మీ రీచిన్నపారితోషికమును దయతో నంగీకరింతురుగాక యనిప్రార్థించుచున్నారము.

పటవ—(విజ్ఞాపనపత్రిముం గొని వెండిబరిణలోఁ బెట్టి తిలకునకు సమర్పించుచున్నాఁడు. కరతాళధ్వనులు చేయుచున్నారు. పిదప మొహరీలతో నున్నపట్టుసంచియును, క్రమముగాఁ బేటికలలోనిద్రవ్యమును, అంగుళీయకములును, దుస్తులును, సమర్పించి పుష్పహారము మెడలో వైచి సాలువు మీఁదఁగప్పి సొగసైనశిరోవేష్టనమును శిరముమీఁదఁ బెట్టుచున్నాఁడు. (కరతాళధ్వనులు. జయజయశబ్దములగుచున్నవి. పిమ్మట ననేకులు క్రమముగా వచ్చి సాష్టాంగనమస్కారము చేసి యంగుళీయాదిబహుమానములు చేయుచున్నారు.)

వైతాళికులు:—(ఇద్దఱు తిలకునెదుటికి వచ్చి)

స్వస్తి సమస్తసద్గుణగణాలంకారాలంకృత దివ్యమంగళవిగ్రహవిరాజితప్రభావ! చాపశాస్త్రోభయవిద్యాప్రవీణ భార్గవరామప్రశస్తయశస్స్థాల్య సమధిగతనిరర్గళకీర్తిప్రతాప! విశృంఖలప్రచార క్రూరజనహృదయపుటభేదన పటిష్ఠశతఘ్నికాయఃపిండాయమాన మాననీయపరమపవిత్రితరాక్షరత్రితయచిహ్నితనామధేయ! కర్మబాహ్యోన్వంశ సంజనితదురాచారభూయిష్ఠ తిష్ఠస్మ్యాతకులకలంకాంకురానాధ్రేత స్వర్లోకప్రాపకతిలకాయమాన తిలకపదధ్యానబధిరీకృతదశదిశా

వలయ! భారతమాతృకృతచిరంతన గరీయస్తరతపస్సర్వస్వభాగధేయ! నిజదేశసముద్ధరణకార్యార్థ తృణవత్పరిత్యక్త సమస్తాత్మీయా నిర్వార కార్యప్రచార! భగద్గీతార్థ సారసారస్వత సర్వంకషమనీషావిశేష బహూకృత శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యధురంధర జగద్గురు శంకరాపరావతార! పరాక్!

రెండవవైతాళికుఁడు—మహారాజ!

శా. శ్రీరమ్యం బగునున్నతాసన మిదే । సింహాసనం బీప్రజా
వారప్రాపితయోగ్యపత్రి మిది రా । పట్టంబు జాంబూనద
స్ఫారౌఘం బభిషేక మీవిమలవ । స్త్రస్యూత ముష్ణీష మే
సారం బైనకిరీట మింకఁ గవితా । సామ్రాజ్య మీవందుమా. ౫

తిలకు—పూజ్యులైననాప్రియమిత్రులారా! దేశీయులారా!

సీ. మీరు నా కిపు డింత । పారితోషికముతో,
యోగ్యతాపత్రము । నొసఁగుకతన
మీప్రేమకుం దగు । మేరగా నేను జో,
హారు లర్పించుట । కనువు పడదు
నెపులెల్ల నాదుమ । నోగత భావంబు,
సంపూర్ణముగఁ దెల్పఁ । జాల కుంపు
నానందసమయంబు । నందగుభాష సం,
కుచితస్థితిం బొంది । గొంటు పడును

తే. నేను నామనోభిప్రాయ । మిపుడు మీకుఁ
దేటతెల్లంబు గావింప । నోటుపడితి
నేని నన్ను మన్నింపుఁడీ । మానితాత్ము
లార! యని వేఁడుకొనుచుంటి । నయ్యమిమ్ము ౬

మఱియు నవధరింపుఁడు—

ఉ. కొంచెము కొంచెమై తుదకు గొప్పకు గొప్పగునట్లు మీర
ర్పించినపారితోషికము రీతినిఁ గైకొని యిప్డు కొంచెమై
యొంచఁగ నైననావచన మెల్ల భవద్విపులాంతరంగభూ
మ్యంచితమై మదీయహృద యార్థ మదంతయుఁ దెల్ప వర్ధిలుఁ

నాప్రియసహోదరులారా! మీ రందఱు నింతవఱకు నాయుద్యమము నకు ననేక విధముల సాహాయ్యము చేసి యున్నారు. మీఋణము నే నెట్లు తీర్చికొందునా యని యాలోచించుచుండ వృద్ధియగు నాఋ ణమును నేఁడు మఱింతవృద్ధి యగునట్లు చేసినారు. ఇది మీకు నెప్పటికిని ఋణస్థుఁడనై యుండవలయునని మీసంకల్పమా? మీకు నాయందు నిర్వ్యాజమై గాఢ మైనప్రేమ గలదనుటకు సందేహము లేదు. కాని ఇది నాప్రకృతకృత్యమును మఱింత కఠిన మైనదానిఁ గా జేయుచున్నది. మీయాశీర్వచనమువలన మీయధిక మైనవిశ్వా మను ఋణమును దీర్చుకొనుటకు భగవంతుఁడు నాకు శక్తి నిచ్చు న నమ్ముచున్నాను. యోగ్యతాపత్రము నంగీకరించుటయందు నాలో నాకుఁ గొంతకలవరము గలిగినను దానిని మర్యాద ననుసరించి యం కరింపక తప్పినది కాదు. కాని మీ రొసంగినద్రవ్య మట్లు కాదు ఈపేటికలలోనిద్రవ్యమును నేనేమి చేయవలయునో నాకుఁ దెలియద నాస్వలాభమున కిది యక్కఱ లేదు. దీనిని సక్రమమార్గమున దేశీయ కార్యముల కుపయోగించుట కేసుగడనై స్వీకరించుచున్నాను. నే నాశక్తి కొలఁది నాద్రవ్యమును గూడ దీనికిఁ జేర్చి యుపయో గించెదను. అఱువదిసంవత్సరములు కడచిన నేను నాభవిష్యత్తును వి రింపగా మంచిస్థితి గలుగు నని నాకుఁ దోఁచుట లేదు. నామనోదృ యెదుట సౌఖ్యపథము లేక సంక్షోభము గాన వచ్చుచున్నది. పరిస్థి బలుండ నగునేను వాని నెదుర్కొనుటకు ధైర్యము చాలని వా నగుదు నేమో యనుభీతి నాచేతంబునం బొడముచున్నది. కాని మీ

ఁదివఱకు వలెనే ముందుఁ గూడఁ జూపునట్టిసాహాయ్యముతో నే నిదివ ఱకుఁ జేసిన దేశోపకార మున్నచో దాని నింకను నభివృద్ధి చేయుటకు నాయుర్దాయమును బలమును భగవంతుఁడు నా కొసంగు నని దృఢ ముగా నమ్ముచున్నాను. మీావిజ్ఞాపనపత్రములో నన్ను విస్తారముగాఁ బొగడి యున్న మాటలు నాకిపుడు భర్తృహరిసుభాషితమును జ్ఞప్తికిఁ దెచ్చుచున్నవి. వినుఁడు:—

"పరగుణపరమాణూన్ పర్వతీకృత్య నిత్యం
నిజహృది వికసంత స్సంతి సంతః కియంతః"

ఈచెప్పుటవలన సత్పురుషు లెప్పుడును బరులగుణపరమాణువు లను బర్వతములుగాఁ జేసి సంతసించుచుందురఁట! అట్లే మీారును నని యెఱుంగుదురు గాక.

లోకబంధులారా! ఇది యంతయు నాయందలిసుగుణంబులం బట్టి కాక మీాయుదారభావమునుబట్టి యైన దని స్పష్టమగుచున్నది. మనదేశముకొఱకు నేను జేసినకొలఁదిసేవతో మీారు సంతృప్తిని జెంది యుండ వల దని నేను మిమ్ము వినయపూర్వకముగా వేఁడుచున్నాను. నేనిదివఱకుం జేయఁ గలిగినదానికంటె నధిక మైనధైర్యమును, నుత్సా హమును, గలిగి మీా రందఱుఁ బని చేయ వలసినంతదేశీయకార్యము త్వరలోఁ జేయఁ దగినది, అత్యవసర మైనది, మహోన్నత మైనది యున్నది. అది నిలువరింపవలసినది కాదు. మనదేశమాత మనల నంద ఱను నిద్రనుండి మేల్కొని పని చేయుఁ డని పిల్చుచున్నది. ఆ మెపు త్రులు మీా రెల్లరు నీపిలుపును నిరాకరించెద రని నేఁ దలంపను. వారు మీామీాభేదాభిప్రాయములను మనంబులనుండి పాఱఁద్రోలి జాతీయాదర్శములకు మీారు మూర్తీభవించినవా రగునట్లు ప్రయత్నింపుఁ డని నేను గోరుచున్నాను. మన ప్రయత్నము లెల్ల సఫల మగుటకు భగవంతుఁడే మనకు సాయము చేయఁగలఁడు. మనవలనఁ గానిమొదల

నీఫలము మనతరువాతివారివలన నైన ననుభవింపఁ గలుగు నని నాకు దృఢ మైననమ్మకము కలదు. కావున నితరవిషయము లెల్లఁ బాఱ ద్రోలి యీదేశీయకార్యములందు మన మందఱము నేకమై పని చేయ వలెను. భగవంతుఁ డీగొప్పయాదర్శమును మీమదులలోఁ బ్రతిఫలింప చేయునుగాక! మీప్రయత్నములు జయము నొందుట నాకన్నులతో నేను జూచునట్లుగా నాకు స్థితి గలిగింపు మని భగవంతునిఁ బ్రార్థించు చున్నాను. నేఁడు మీరు నాకుఁ జేసినగొప్పగౌరవమునకు నామనః పూర్తిగా మీకు మరల మరల వందనములు సమర్పించుచున్నాను.

పటవ—దేశీయసోదరులారా! ఇపుడు తిలకమహారాజు చెప్పిన వాక్యంబు లెల్ల వేదవాక్యంబులు. ఈచెప్పినచొప్పున మన మేకగ్రీవ ముగా నుండి పాటుపడి దేశమాతఋణంబు తీర్చుకొనుటకుం బ్రయ త్నింపవలె నని విన్నవించు చున్నాను.

కేల్కార్—నేఁ డీసభ నిర్విఘ్నముగా జరిగించినందులకుఁ బర మేశ్వరునకును, అగ్రాసనాధిపతికిని, ప్రేక్షకులకును వందనశతంబు లర్పించుచున్నాను.

తిలక—(లేచి) మిత్రులార! మన మెల్లరముం గలసి యొక్క సారి దేశమాతం గీర్తించి పోవుదము లెండు.

అందఱు—(లేచి కలసి పాడుచున్నారు.) తెర పడుచున్నది.

ఇది నవమాంకము.

శ్రీరస్తు.

తిలకమహారాజనాటకము.

దశమాంకము.

బొంబాయిరాజవీథి

[దేశభక్తుఁ డగునొకగాయకుఁడు గ్రామసంకీర్తనము చేయుచుఁ బ్ర||]

గాయకుఁడు—(తంబురా మీటుచు) రాగము-తాళము.

సీ. వినరయ్య తిలకుని ఽ వృత్తాంత మంతయు,
వినిపింతు జనులార! ఽ విశదముగను
షష్టిపూర్త్యుత్సవ ఽ సమయంబునం దిల,
కునకు సమను వచ్చెఁ ఽ గోర్టునుండి
నీ వీనడుమఁ గొన్ని ఽ తావులలో స్వరా,
జ్యమువిూఁద నిడునుప ఽ న్యాసములను
గలను రాజద్రోహ ఽ మలఁతి గా దందున,
నలువదివే లీయ ఽ వలయు మాకు
నని యున్నఁ గని యతం ఽ డారూప్యముల నిచ్చి,
హైకోర్టున కపీలు ఽ నంపుకొనియె
నట న్యాయమూర్తి దా ఽ నంతయుఁ బరికించి,
నేరము లే దని ఽ నిర్ణయించి
జామీనుఁ దొలఁగించి ఽ జరిమాన రూపికల్,
వెండియు నతనికి ఽ ప్పించి పంచె
నవల స్వరాజ్యము ఽ నందలిస్థితిగతుల్,
దెలుఁపఁగ నింగ్లాండు ఽ దేశమునకుఁ

జన నెంచి తిలకుండు ఽ తన వెంటఁ గేల్కారు,
పాలు, గపర్డి రాఁ ఽ బయన మగుచుఁ
బునహాపురమునుండి ఽ పోయి కొలంబోకు,
నవలఁ బో నాజ్ఞ లే ఽ కతఁడు మరలె
మార్గమధ్యమునందు ఽ మదరాసు బెంగులూర్,
మధుర మున్నగుచోట్ల ఽ మఱియు మఱియు
సలలితోపన్యాస ఽ ముల నిచ్చి గౌరవ,
పాత్రుఁడై పూనాకు ఽ వచ్చె నవల
సమరవిచారణ ఽ సభ చేసి బొంబాయి,
గౌర్నరు తిలకాది ఽ ఘనులఁ బిలిచి
తనయుపన్యాసంబు ఽ నను స్వరాజ్యము నిర,
సించి పల్కిన వాని ఽ నెంచ కపుడు
వ్యతిరేకముగఁ దిల ఽ కార్యుండు పలికిన,
వారించె గౌర్నరు ఽ వల దటంచుఁ
దిలకుఁ డాక్షణమంద ఽ వెలలి పోయెను వెన్కఁ,
గేల్కారు గంధియుఁ ఽ గెరలి చనిరి
జిన్నా గవర్నరు ఽ చెప్పినదానిని,
ఖండించి మాటాడె ఽ గండుమిగిలి
వెనుకఁ జిరాల్దొర ఽ తనమీఁద నిందించి,
వ్రాసినదానికి ఽ వ్యాజ్యె మాడ
నింగ్లాండునకు నేగి ఽ హిందూస్వరాజ్యము,
విషయమై రాజ్యాంగ ఽ వేత్తలకడ
భాసురగతి నుప ఽ న్యాసంబులం జేసి,
పాలనాపద్ధతు ఽ లోలిఁ దెలిపి
కొన్నిలాభంబులు ఽ గొని వచ్చె మఱియునుఁ,
దనచిరాల్కేసు ఽ పోయినను గాని

వచ్చి సంస్థాపించె హెచ్చి ప్రజానాయ,
కపరిపాలనసంఘ మపుడు జగతి
నరువదైదేడులు ధరణికిఁ దిలక మై,
తిలకుండు దేశభక్తినిఁ దలిర్చె
నకట ! యేమందుఁ దిలకునర్వదారైన,
జన్మదినమున నుత్సవము సేయ
నమరి కొలాబాపురమువారు కోరిన,
నటఁ బోయె నుత్సవం బైన నాఁడె
కొంచె మామయ మంకురించె నానాఁటనే,
ముమ్మాపురికి వచ్చి సమ్మతమున
సరదారుగృహమున సహపరివారుఁడై,
వసియించె వ్యాధియు మిసిమిఁ గాంచె
అది శ్వాసకోశామయము మాన్పఁగ స్వదేశ,
వైద్యు లెల్లరు వచ్చి వానిచెంత
నుండి వైద్యము చేసి రొండు రెండును నాళ్లు,
గడచినంతన రోగ మడరఁ జొచ్చె
మారువారీలును బారసీకులుదొట్టి,
ప్రజలెల్ల నాతని బ్రదుకుఁగోరి
దానధర్మంబులు దైవతారాధన,
ములు ప్రతిగృహమున సలిపి రపుడు
పాటకపుజనంబు పను లన్నియును మాని,
హరిభజనము చేసి రట్టివేళఁ
బ్రార్థించిరి* మసీదు లందు దేవాలయ,
ములయందుఁ దిలకుని బ్రోవు మనుచు

సరదారుగృహము ముంగిదర లక్షజన మెట్లు,
లుండునో యని మూఁగికొ యుండి రేపుకు
తిలకుదేహస్థితిఁ దెలుపుచుండును గడె,
కొకఁడుగా వెలి వచ్చికొ ప్రకటముగను
తిలకుఁ డవ్వేళ గీతలుపఠించుచు మత,
వేదాంతవిషయముల్ కొ వినుచునుండు
నె ట్లున్న దని తన్ను కొ నెవరే నడిగిరేని,
తన కేప్డు చావు లే దనుచు నుసువు,
కడసారిచూపున కొ కెడ నెంచిమూఁగిన,
పరిజలుకిక్కిఱిసి రా కొ వసుధయందుఁ
తే. బుణ్యపురినుండి పుత్రులు కొపుత్రికలును
బంధుబృందంబు మిత్రులు కొబలసి వచ్చి
తిలకుపల్యంకమును జుట్టికొనిలిచి యుండి
రటకు వరిగెద నేను మీ కెరుగుదెండు.
(అని నిష్క్రమించుచున్నాఁడు.)
ఇది ప్రవేశకము.

స్థలము బొంబాయిలో సర్దారుగృహము.

(గాంధి, నారాయణచందావార్కర్, కపర్ది, కేల్కారు, మా
లవ్య, సౌకతాలీ, మొదలగుదేశీయులును, దేశీయవైద్యులును, కొడు
కులును, కూఁతులును, చుట్టువారుకొని దుఃఖించుచు నిలిచియుండ,
పల్యంకమున శయనించి మందస్వరమున గీతాపారాయణము చేయు
లోకమాన్యుఁడు కనఁబడుచున్నాఁడు.)

తిలకు—(మందస్వరంబున)మీ రందఱు నిట్లు డిందుపడి వందు
చున్నా రేమి? నేను మరణింతు నని భయముచేతనా? నా కెన్నఁటి

ని మరణంబు లేదు. నారోగంబు నొందు రెండుదినములలో శాంతిం దు ననియే నానమ్మకము. మీ కిది చింతింప వలసినకాలము కాదు. చింతింపకుఁడు. పరమేశ్వరునిఁ గీర్తించుచు దేశసేవాపరాయణులు కండు. లెండు. ఆమయగ్రస్తుఁడ నైననన్ను నమ్మి యుండకుఁడు. దేశసేవ కిది తరుణము. దేశసేవాపరుం డైననరుం డిహంబున నించుక శమ్ముపడినను బరంబున నరంబు సుఖింపఁ గలండు. యజ్ఞములు, దానములు, ధర్మములు, వ్రతంబులు, తపంబులు, జపంబులు, లోనగునవి దేశసేవకుం జాలవు. పాతకంబు లాభక్త్రాగేసరుని గని పటాపంచలగును. కావున మీరెల్లరు నెల్లవిచారంబులం దొలంగి మానప్రాణధనంబుల కాశింపక దేశసేవకై నడుము గట్టుఁడు. భల్లూకపుపట్టు పట్టుఁడు; దేశీయుల సౌఖ్యంబునఁ బెట్టుఁడు. పుణ్యంబు మూటగట్టుఁడు. ఇదియ నాయంత్యోపదేశము. దీని నేమరకుఁడు. నాయుద్యమంబులెల్లం గొనసాఁగ దీక్ష వహింపుఁడు. నా కిది పరమోపకారంబు. నారోగంబునను మందు. నాయాత్మకు శాంతి. (కపర్దిని బిలిచి) కపర్దీ! నీవును నేను నేకాలంబు నేభేదంబునే లేక యేకగ్రీవముగాఁ గలసి మెలసి మెలంగుచున్నవారము. ఇపుడు దేశీయుల కాశాభంగముగా నీ విట్లు చింతించుచుండుట వివేకంబు గాదు. లెమ్ము. అనంతరకార్యభారవహుండవు కమ్ము. ఏడుగడవై దేశంబు నుద్ధరింపుము. నీ కింతకన్నఁ జెప్ప నక్కర యుండదు. కాని లజపతిరాయనితో మాత్రి మేమట కుండు మని చెప్పుము (గాంధిం బిలిచి) గాంధీ! నీవు మహాత్ముండవు. నీ వొక్క-మాఱు నన్నుం గౌఁగిలించుకొని హృదయంబున నీశిరంబుఁ జేర్చియుంచుము.

గాంధి—(చెప్పినట్లు చేసి కొంతలో) లోకమాన్య! నాకిప్పుడేదియో మహాజ్యోతి యొక్కటి కనంబడి న న్నలుముకొనినది.

తే. దాన నవశక్తి యుదయించె మానసమున
లేదు నేఁ జేయ లేనట్టి దేది యైన
ననుచుఁ దోఁపించు నద్భుతం బావహిల్ల
నీదుమాహాత్మ్య మెంతన నేతు నిపుడు.

తిల—(గాంధిపీపుపైఁ జరచుచు) నీకు విజయంబగుఁ గా
పోయి రమ్ము. (కేల్కారుం బిలిచి చేయి పట్టుకొని) వత్సా! నీవ
నాకు శిష్యుండ వయ్యును మితు్రిండవై కష్టసుఖంబులకైతివి. నాలో
యాత్రిం దీర్చితివి. నీకుఁ బరమేశ్వరుండు దేశసేవాపరత్వంబును జి
జీవిత్వంబు నొసంగుఁ గాక. (పుత్రులం బిలిచి) పుత్రులారా! మీరు
నాపుత్రులని లోకం బెఱుంగునట్లు సంచరింపుఁడు. వంశమర్యాదల
నతిక్రమింపకుఁడు. (అని మందస్వరంబున)

శ్లో. కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు కదాచన
మాకర్మఫలహేతు ర్భూః మా తే సఙ్గోఽ స్త్వకర్మణి॥

(అని గీతాస్మరణముం జేయుచున్నాఁడు.)

వైద్యుఁడు—(ఔషధముం జేతఁ బుచ్చుకొని) మహాశయా
మీకుత్తుకలోని శ్లేష్మంబు హరించి మీకు సౌఖ్యంబు గలిగించు నీమం
దు పుచ్చుకొందురా?

తిల—(అక్కఱ లేదని సంజ్ఞ చేయుచున్నాఁడు.)

జ్యోతిష్కుఁడు—లోకమాన్యున కరువదియైదుసంవత్సరములు
తొమ్మిదిదినంబు లాయుఃప్రమాణము. వీని కిపూర్వ రాత్రముతో న
తారాంత మగును. కావున నిపుడు హరిభజనం బవశ్యకర్తవ్యము.

అందఱు—(ప్రార్థనలు, హరిభజనలు, ధ్యానములు చేయు
చున్నారు.)

వైద్యుఁడు—తిలకుని నాడిఁ బరీక్షించి కంట నీరు పెట్టుకొ
నుచు భూశయనంబు చేయింప వలయు నని సంజ్ఞ చేయుచున్నాఁడు.)

అందఱు—(దుఃఖించుచున్నారు. కొందఱు తిలకునికి భూశయనంబు కల్పించుచున్నారు. కొందఱు తిలకునిఁ బల్యంకమునుండి దింపి భూశయ్యం బెట్టుచున్నారు.)

(గాంధి వెనుకపార్శ్వంబునందుమ, కపర్ది కేల్కారులు పాదంబుల కడను, కుమారు లిద్దఱు శిరంబు చెంతను గూరుచుందురు)

తిల—(యోగముద్రం దాల్చి కనులు మూసికొని మందస్వరంబున)

శ్లో. యదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత
అభ్యుత్థాన మధర్మస్య త దాత్మానం సృజా మ్యహం॥
(అని ప్రాణములు విడుచుచున్నాఁడు)

అందఱు—(దుఃఖించుచున్నారు.) కొందఱు—(తిలకునిక ళేబరము నొకకుర్చీమీఁదఁ గూర్చుండఁ బెట్టి సర్దారుగృహము ననుసరించిన డా: బామీఁద నిలుపుచున్నారు.) ప్రజలు లక్షోపలక్షలుగా స్త్రీపురుషులు వచ్చి సంమర్దముగా వీథిలో నిలచి చూచుచున్నారు.)కొందఱు తిలకశవము నొకపుష్పమాల్యాలంకృత మైనపల్లకిలోఁ గూర్చుండఁ బెట్టుచున్నారు. దానిని గాంధి, కపర్ది, కేల్కారు, సౌకతాలీ, ప్రభృతులు వాహకులై యెత్తుచున్నారు. శవమువెనుక పరంజిపాయి, జమునదాస్, ద్వారకదాస్, బ్యాంకర్, చంద్రవార్కర్, నబరాజన్, వైద్య, కరంధికర్, ముంజీ, మాలవ్యా, శ్రద్ధానంద ప్రభృతులు భగవంతుని ధ్యానించుచు నడచిరి. బ్రాహ్మణులు వేదఘోషము, మహమ్మదీయులు ఖురాన్ ఘోషమునుం జేయుచు నడచిరి. మృదంగములు, తాళములు, మొదలగువానితోఁ గొన్నిహరిభజనసంఘములు వెంట వచ్చినవి. శవమునకు ముందు వెనుక నాలుగైదులక్షలజనము నడచెను. బొంబాయి పురవీథులలో మహోత్సవముగా న్యూరేగించుచు అం దందు నిలుపుచు నడచిరి. మేడలమీఁద నుండి స్త్రీలు, పురుషులు తిలకునిపైఁ బుష్ప

వర్షముం గురిసిరి. అత్తరు, పన్నీరు, గంధము, గులాలునుం జల్లిరి. దారిలో నెల్లబజారులందును హారతు లిచ్చుచు మహారాజగౌరవముం జరిగించిరి. కోటీశ్వరులు సైతము కవచోష్ణీషంబులు ధరింపక శవము వెనుక నడచుచు, కాసులు, కెంపులు, వరహాలు, రూప్యములును వెదజల్లిరి. ఇట్లేగు బొండ్లిం జేయుచుంబోయిపోయి తిలక మహారాజుకళేబ ముసు సముద్రతీరమందలి చౌవతి యను ప్రదేశంబున నైనుగంటలకుం జేర్చిరి. అట మంచిగంధపుచెక్కలతోం జితి పేర్పంబడును. దాని చుట్టును నీసుమిడ తాలనట్లు జనులు మూగి యుండిరి. శవము చితిపైం బెట్టంబడును. కరతాళధ్వనులు హెచ్చును. బ్రాహ్మణులు మంత్రములు చదువుచుండ రామచంద్ర తిలకుం డగ్నిసంస్కారము చేయును.)

అందఱు—(నారాయణపారాయణము చేయుచున్నారు)

లజపతిరాయఁడు—(అంతలోఁ బండిబండ్లు దిగి కాలినడకతో వడివడిం బరుచి వచ్చుచున్నాఁడు)

. అందఱు—హా! మహారాజ! హాహాహా! (అని దుఃఖించుచున్నారు)

లజపతి—(దుఃఖించుచుం జితికిం బ్రదక్షిణనమస్కారములు చేసి యొక్కప్రక్క నిలిచి చేతులు జోడించుకొని) హాహాహా!! లోక మాన్య బాలగంగాధరతిలకుండు నేటితోం గీర్తిశేషుం డయ్యె నయ్యో మహానుభావుం డయినయితనికిని లోకములోని ప్రజలకును భేదము లేదు. తానే ప్రజగాను బ్రజయే దానుగాను బ్రవర్తించినవాఁడు. ఈ కాలములో దేశీయులు కీతనియందుం గలభక్తి వర్ణనాతీతము. ఈత డవతారపురుషుఁడు గాని సామాన్యుఁడుగాఁడు. అవతారపురుషుఁడు గనుకనే యితనియం దిట్టియాకర్షణశక్తి గలిగి యున్నది. ఇతనిమాట లోకమునకు వేదము. ఇతనికి దేశభక్తియే నిత్యవ్యసనము. నిత్యవ్రతము. ఇతనిమతి మెప్పుడును మాతృభూమినిం బ్రేమించుటయే. ఇతఁడు

జన్మముతోడనే ప్రజానురాగము గలవాఁడు. ఇతనిపట్టుదల యుక్కువంటిది. దృఢమైనది. దాని నితఁడు దేశసేవకై యుపయోగించి యున్నాఁడు. ఇతనిజీవితము తెఱచి యుంచినపుస్తకమువంటిది. అందు రహస్య మింతయును లేదు. ఇతనికి స్వరాజ్యోదయము తక్క తక్కిన కోరిక లేవియును లేవు. ఇతని ప్రవర్తనమందు మాలిన్యమనుమాట లేదు. ఇతని తెలివితేటలు, ఇతనిధైర్యసాహసములు, ఇతనిదేహబలార్థబలాదులును దేశమునకై ధారవోసి యున్నాఁడు. స్వరాజ్యోపదేశ మితని యంత నేర్పుగాఁ జెప్పువాఁ డీప్పు డెవ్వఁడును లేడని యే చెప్పవచ్చును. ఇందుచేతనే దేశీయుల కితనియం దిట్టినమ్మకము పుట్టినది. ధైర్యసాహసాదు లెప్పుడును నితని విడి పోయినట్లు లోక మెఱుఁగదు. ఇతఁడు కష్టమువచ్చినను సుఖమువచ్చినను మనుష్యునిమేలున కేయనునమ్మకముఁ కలవాఁడు. ఇతనిజీవితకాలములోనే స్వరాజ్యము స్థాపింపఁబడు నని తలంచుచుండువాఁడు. కాని యది యట్లు కాకపోయె. ఆలోప మితనిది కాఁజాలదు. దాని నితఁడు మనకు మిక్కిలిసమీపములోనికిఁ దెచ్చియే యున్నాఁడు. మనముమాత్రము త్వరలో దాని నందఁ గలుగుటకుఁ బ్రయత్నింపవలెను. ఇదియే మనవిధి. ఇతఁడు నిరంకుశాధికారప్రభుత్వమునకు ద్వేషియే కాని యాంగ్లేయులకుఁ గాని, యాంగ్లేయప్రభుత్వమునకుఁ గాని ద్వేషి కాఁడు. ఇట్టివాని నాంగ్లేయులు మఱియొక విధముగాఁ దలంచుట చాలవిచారకరము. సామ్రాజ్యములలో హిందూదేశము తక్కువస్థితిలో నుండుట యితని కెంతయుం గిట్టదు. తక్కినదేశములతోఁ బాటిదియును దనకుఁగల హక్కులనెల్లం బొంది యుండవలయు నని కోరుచుండువాఁడు. దేశస్వాతంత్ర్యమునకుఁ జేసినయుద్ధములో నితనిం బ్రభుత్వమువారు లక్ష్యపెట్టరైరి. ముప్పదిమూఁడుకోట్లహైందవులచేతఁ బూజింపఁబడిన యితని విలువ నాంగ్లేయులు కనిపెట్టలేక పోయిరి. తిలకమహారాజు హిందుదేశమున

నూతనశక్తిని స్థాపించినవాఁ డని ముందుముందుఁ బుట్టఁ బోవుతరములవారు తలంచి పూజించెదరు. సర్వకాలమును స్వదేశమున కై కృషి చేసి మరణించినయీమహామహుని లోక మెన్నఁటికిని మరువ రాదని వారు వేనోళ్లఁ బొగడి సాటించెదరు. ఇట్టిమహామహుఁడు కీర్తిశేషుఁ డయ్యె నని చెప్పుట భగవంతుని నింధించుటయే యని భయంబగుచున్నయది. ఈతనియాత్మ యీకళేబరమును వీడినను మనలను మాత్రము వీడదు. ఈలోకమాన్యునిజ్ఞాపకార్థ మితరచిహ్నము లేమియుం జేయ నక్కరలేదు గాని, మనజీవితములో నీపరమపురుషుని ధైర్యము, సాహసము, పట్టుదల, దేశభక్తి, నెలకొల్పుటయే ముఖ్యమైనజ్ఞాపకచిహ్నము. ఇదియే మనము చేయఁ దగినది. ఇదియే మనవిధి. పరమాత్ముఁ డీలోకమాన్యునియాత్మకు శాంతిని గలిగించుఁగాక. ఓం తత్సత్.

కపర్ది—లోకమాన్యతిలకుండు మాతృదేశపుత్రులలో నగ్రగణ్యుఁడు. ఈమహామహునిమేధాశక్తి యసామాన్యము. ప్రతిశాస్త్రముందును మహాగ్రంథములు వ్రాసినవిద్యారణ్యులవారితో నీతనిఁ బోల్ప నొప్పు. మాతృదేశమున కీతఁడు మిక్కిలి కష్టించి యున్నవాఁడు. తనకు వచ్చినకష్టము లెల్ల నతిధైర్యముతో ననుభవించినవాఁడు. ఇతనిసత్ప్రవర్తనముం గూర్చి విరోధు లగువారును మెచ్చుచుందురు. ప్రజల కీతనియందు మహానురాగము గలదు. ఈపరోపకారపరాయణుఁడు తన్నెవ రేదికోరిన నది చేతఁ గా దనక చేయుచుండువాఁడు. ప్రజలకు రాజకీయవ్యవహారములయం దీతనిమాట వేదము. స్నేహవిషయమం దీతనితో సమానుఁడు మఱియొక్కండు లేఁడు. ఇతఁడు నాకుం గూర్చుపరమాప్తులలోఁ బరమాప్తుఁడు. ఈతఁడు మనకును రాఁ బోవుమనవారికి నాదర్శకమై యున్నాఁడు. ఇతనియాత్మకుఁ బరమాత్ముఁడు శాంతి నిచ్చుగాక. ఓమ్.

గాంధి—(చితికిఁ బ్రదక్షిణము చేసి) ఈలోకమాన్యుఁడు వేద వేదాంగవేత్త యగు బ్రాహ్మణోత్తముఁడు. ప్రఖ్యాతిఁ గాంచినగీర్వాణభాషాపండితుఁడు. రాజకీయపరిశ్రమములందును నీతిశాస్త్రములందును నసమానమేధాశక్తియుక్తులు గలవాఁడు. ఇతనిజీవచారిత్రము నిష్కళంకము. నిరుపమానము. ఇతనిమరణమువలన మనదేశమున కనివార్యమైనమహానష్టము కలిగినది. దేశమం దితనికిఁ గలభక్తి యితని ననేకకష్టములపాలు చేసినది. ఇప్పు డితనియాత్మ మనయాత్మలలోఁ జేరి మనకు నిరంతరసాహాయ్యము చేయుచుండును గాక! ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

కేల్కార్—లోకమాన్యునితో నే నిరువదినాలుగుసంవత్సరములు కలసిమెలసి మెలఁగుచుంటిని. నిష్కళంకజీవితము గలయితని యం దెట్టిలోపమును లే దని చెప్పుట సత్యమునకు దూరము గాదు. ఇంగ్లండుదేశములో బేకను వలె హిందూదేశమం దీమహామహుఁడు సమస్తశాస్త్రములయందును సమస్తకళలందును విపులమైనపాండిత్యమును విజ్ఞానమును గలవాఁడై యుండెను. ఎట్టిమహాపండితుఁడు వచ్చి యేవిషయమునందుఁ జర్చింప నెంచినను వానితో నించుకంతవ్యవధిలోనే వాదించి విజయంబు నొందుచుండు. ఈతఁ డొకప్పుడు నాకొకజాబు వ్రాయుచు నందు "నామిత్రులైన ఆగరు, చిపళూణ్కరు, ఆప్టే, నామజోషి, మొదలగువారు గతించిరి. శిష్యుఁడవైనను నీ విప్పుడు నాకు మిత్రుండవై యామరణాంతము తోడుపడవలెను." అని వ్రాసియుండె. అది మొదలీ యిరువదియేకసంవత్సరములు నితని నేను దండ్రివలె భక్తితో సేవించియుంటిని. ఇతని యాత్మకుఁ బరమేశ్వరుఁడు శాంతిగలిగించుఁగాక. ఓం శాంతి శ్శాంతిః.

జమునాదాస్—హిందూదేశమునందుఁ గల నాయకులలో నెవ్వనికి నివ్వదాన్యునకుం గలగౌరవంబును, ప్రజావశీకరణశక్తియు,

లేనిమాట నిక్కంబు. ఈతఁడు జీవించి యున్నప్పటికన్న నిప్పుడు నూరు మడుంగు లెక్కువగా హిందువులు తమభక్తివిశ్వాసములను బ్రదర్శించుచున్నారు. ఇతనియీమహోన్నతమైనచితాసమాధి దేవతలకుం గూడఁ బరమాశ్చర్యమును గలిగింపక మానదు. ఏమహారాజునకు నేచక్రవర్తికిని నిట్టిగౌరవము గలిగి యుండదు. ఈమహనీయుని మృతివలన మహారాష్ట్రదేశము వైధవ్యమును బొందిన ట్లున్న దని నాయభిప్రాయము. ఇట్టిమహాత్మునియాత్మ మనయాత్మలలోఁ జేరి మనకు నిరంతరసాహాయ్యమును జేయుచుండును గాక ఓంశాంతిః

స్వామిశ్రద్ధానంద—మాతృదేశచరిత్రయందలి కష్టావస్థయం దిట్టిదేశసేవాధురంధరుఁడు, మరణించుటచే మాతృదేశమాతయు నెంతో కన్నీరు గార్చుచున్నయది. ఈతనిమరణవార్త విని నాతన నాకు దిగ్భ్రమ గలిగి పరవశమైన ట్లయినది. ఈలోకమాన్యునిస్థాన మలంకరించుటకు భగవంతుఁడు మఱియొక దేశబాంధవుని నిర్ణయించును గాక. మఱియు నాలోకేశ్వరుం డీలోకమాన్యుని మరణమువలన వాని ప్రజలైన దేశీయులకుఁ గలిగినదుఃఖము వారించి శాంతిని గలిగించుఁ గాక. ఓంశాంతి శ్శాంతి శ్శాంతిః.

(మండుచున్నచితినుండి యొకయపరూపమైన తేజస్సు లేచి మింటికేగుచున్నది. కొంతలో నొకవిమానమునందు దివ్యమంగళమూర్తి యగుతిలకుండును దోచి యంతర్ధాన మగును)

అందఱు—(లేచి విమానముదిక్కు మొగంబైనమస్కరించుచు, జాతీయగీతముం బాడి పరమేశ్వరునిఁ బ్రార్థించుచున్నారు.

తెర పడుచున్నది.

ఇది దశమాంకము.

సంపూర్ణము.